శ్రీ

పాంచాలీస్వయంవరము.

—:o:—

ర-73

ఇది

బళ్ళారిలోనున్న డిస్ట్రిక్టుకోర్టు వకీలు

"ఆంధ్రనాటక పితామహ" యను బిరుదువహించిన

ధర్మవరము - రామకృష్ణమాచార్యులచేత

రచియింపఁబడి

డి. కె. కృష్ణమాచార్లు, వారిసహోదరులవల్ల ప్రకటింపబడినది.

మొదటి కూర్పు.

బళ్ళారి

రమావిలాస ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

1918

(*All Rights Reserved for Publishing, Translating and Staging.*)

[క్రయము రూ. 1-0-0.]

All Rights Reserved.

Copyright by D. K. Krishnama Charlu & his brothers. This Book is fully protected by an Indian and foreign Copyright. No one will be premitted to reproduce this book in whole or in part or translate it into any other language or stage it without permission or offer it for sale. A substantial copy of words, ideas contained herein constitutes an infringement of a copyright and notice is hereby given that a suit will be filed in every case of infringement.

కాపీరైటు బళ్లారి ధ. కె. కృష్ణమాచార్యులవారితమ్ములు కాపీరైటుదార్లు. ఈపుస్తకము ఇండియాకాపీరైటు చేతను పరకీయమైన కాపీరైటుచేతను సురక్షితమైనది. ఎవరుగాని యీ పుస్తకము సంపూర్ణముగాఁగాని యిందొకభాగముగాని తాము వేఱుప్రకటించుటకును మఱియు యొకభాషయందు భాషాంతరీకరించి క్రయమున కిచ్చుటకును, తాము వుత్తరవులేకనే ప్రదర్శించుటకును, హక్కు యియ్యఁబడదు. ఇందుగల పదములుగాని, భావములుగాని, ఏమాత్రమైన కాపీచేసినయెడల అది కాపీరైటు నుల్లంఘించినట్లు అట్టివారు దావాకు పాత్రులగుదురు.

పీఠిక

ఈనాటకమునందలి యితివృత్తము మహాభారతమునుండి గ్రహింపఁబడియున్నదని దీనిపేరే నుడువుచున్నది. సర్వజనసుప్రసిద్ధంబగు పాంచాలీస్వయంవరము నెందఱు వ్రాసినను పాత్రపోషణయందును సంవిధాన విధానమునందును భేదము లుండినను గాని విషయభేద మెట్లుండఁ గలదు? కావున నిందలివిషయమునుగుఱించి హెచ్చుగఁ దెలుప నవసరముండదు.

ఈనాటకమున నొకవిశేషముగలదు. ఇందు దశరూపుఁడను నవీనపాత్ర మొకటి కల్పింపఁబడి యున్నది. లాక్షాగృహదహనానంతరము కుంతీసమేతులైన పాండవు లేవురును మృతినొందిరని ధార్తరాష్ట్రులాదిగ సమస్తరాజలోకమును నమ్మి యుండెను. బహుకాలమునుండి పాండవులలో నొకనిఁ జేపట్టఁ దలంపుగొన్న ద్రౌపదిహృదయమును నాపాండవుల మరణవార్త యత్యంతము దహించెను. ఆమె నర్జునున కొసంగ నెంచిన ద్రుపదునకును నాతనియర్ధాంగికిని నుత్సాహ భంగమయ్యెను.

ఇట్టిసమయమున నా లక్కయింట దొరకినశవములలో నొక్కటి పాండవులది కా దనువృత్తాంతము బయలుపడియె. దీని వెలిపఱచిన వాఁడే దశరూపుఁడు. వాఁ డాశవములలో నొకటి తనపితృవ్యపుత్రుని దని నిదర్శనపూర్వకంబుగ నిరూపించెను. కావునఁ బాండవులలో నొక్కఁడు తప్పించుకొని యుండవలయుననుట యేర్పడియె. దీనిచే ధృతరాష్ట్రునకుఁ దనకొడుకులపై ననుమానమును దుర్మార్గులగు సుయోధనాదులకు మనఃక్లేశమును విదురాదిసజ్జనుల కించుక సంతసము గలుగుటకుఁ గారణము గలిగె.

అంతయే కాక, ద్రౌపది ధీరపతివ్రత. అట్టిపతివ్రతలకుఁ దాము మనసునవరించినవానిని వివాహ మాడుటయో, యది సాధ్యము కాదేని

యాజన్మము బ్రహ్మచారిణులుగ నుండుటయో రెండే మార్గములు. కావునఁ బాండవులలో నొకఁడు జీవించి యున్నవార్త తెలియుటచే నిరాశయైయున్న ద్రౌపదికి మఱియొకసారి యాశాంకురము మొలచెను. ఈవార్త ద్రుపదునకును సంతోషజనకమయ్యెను. ఆబ్రతికిన పాండవుఁడును మృతినొందె ననుట యందాతని కేటికో పూర్ణవిశ్వాస మున్నటు తోఁపదు. కావునఁ దన కుమారిక నెవ్వరికి నీయక స్వయంవరము చాటించినయెడల నా తప్పించుకొన్న పాండవుఁడు తప్పక తత్స్వయంవరమునకు వచ్చిన రావచ్చుననియు, నాధీరుఁడే తనపుత్రికచే వరింపఁబడినఁ బడవచ్చుననియు నిశ్చయించి స్వయంవరము చాటించెను. కావున ద్రౌపదీ 'స్వయంవరమునకుఁ' గారకుఁడు దశరూపుఁ డనియే నుడువవలసి యున్నది.

ఈనాటకమున నింకొకవిశేషముగలదు. ఏకచక్రపురినున్న జరాయు వనుబ్రాహ్మణుని యింటికి బకాసురునివంతు వచ్చురంగమున యువతీవివాహ మవశ్యాచరణీయ మనునంశము చర్చింపఁబడి యున్నది. ఇది బాల్యవివాహదూషకులకు సహకారి కావచ్చును.

ఇఁక బాత్రసంపోషణమును, సంవిధాన విధానమును, సందర్భశుద్ధియు రసోచితశైలియుఁ బాఠకులకుఁ జదువఁ జదువ గోచరింపఁగలవు. ఆంధ్రలోకమునకుఁ జిరపరిచితుఁడైన యాంధ్రనాటక పితామహుని నాటకరచనాచాతుర్యమును మరల వ్రాయఁ బూనుట చర్వితచర్వణ మగునని యింతటితో విరమించితి.

బళ్ళారి,
5-9-18.

ఇట్లు, విన్నవించు
నొక బుధవిధేయుఁడు.

పద్యముల శుద్ధపత్రిక.

—:0:—

పుట.	పఙ్క్తి.	తప్పు	ఒప్పు.
5	చంపకమాల.		
	2వ చరణం.	వారగ.	వారఁగ.
	3వ చరణం.	మహీశా.	మహీశ.
	4వ చరణం.	లతులగు.	ల్హాతులగు.
	,,	వారలె.	వారలే.
7	సీసము.		
	1వ చరణం.	గలిగ.	గలిగఁ.
	2వ చరణం.	భాదించు.	బాధించు.
	తే॥ గీ॥		
	2వ చరణం.	ఘటింప.	ఘటియింప.
10	ఉత్పలమాల.		
	2వ చరణం.	చేరగఁ.	చేరఁగ.
	3వ చరణం.	కారవు.	కౌరవు.
	4వ చరణం.	యట్లే.	యట్లై.
	,,	స్పృశింప.	స్పృశియింపఁగ.
14	సీసము.		
	1వ చరణం.	జెంది.	ఁజెంది.
	2వ చరణం.	వృత్తాంతబు.	వృత్తాంతంబు.
	3వ చరణం.	సోదెతకత్తెనె.	సోదెకత్తెనే.
15	తే॥ గీ॥		
	2వ చరణం.	మేటుగ	మెటుఁగ.
,,	శార్దూలము.		
	1వ చరణం.	భ్రాంత.	భ్రాంతా.
	,,	జెల్లునె.	జెల్లునే.
	4వ చరణం.	చెంతె.	చెంతే.
	,,	మాటలనమ్మితె.	మాటలన్ నమ్మితే.
16	ఆ॥ వె॥		
	2వ చరణం.	వ్రాత.	వ్రాఁత.
,,	తే॥ గీ॥		
	2వ చరణం.	నీకెల.	నీకేల.

పుట.	పజ్త్తి.	తప్పు.	ఒప్పు.
17	ఉత్పలమాల.		
	2వ చరణం.	కూతురిని.	కూఁతురి.
	,,	నెట్టివానికైన.	నెట్టినికైన.
	3వ చరణం.	దలపంగలనె.	దలఁపఁగలనే.
	,,	యిఁక నెన్నఁడైనఁ.	యిఁక నెన్నఁడైన.
	,,	కూరగ.	కూరఁగ.
18	సీసము.		
	1వ చరణం.	విధింపబడ.	విధింపఁబడి.
	2వ చరణం.	గలగి.	గలిగి.
	4వ చరణం.	వివాము.	వివాహము.
19		తే॥ గీ॥	ఆ॥ వె॥
	ఆ॥ వే॥	యెందో.	యెందొ.
	,,	సంకటములో.	సంకటములొ.
	,,	బఁరగి.	బగిగి.
23	సీ॥ పద్యము		
	3వ చరణం.	సుతుఁలతోఁనే.	సుతులతోనే.
	,,	బొసగు	బొసఁగు.
24	తే॥ గీ॥	నిందే.	నిందె.
29	తే॥ గీ॥	పెక్కండ్రగాంచి.	ఁబెక్కండ్రఁగాంచి.
	3వ చరణం.	ఁనాడ.	నాఁడ.
30	సీసము.		
	2వ చరణం.	బోరుటె.	బోరుటే.
31	తే॥ గీ॥		
	1వ చరణం.	ద్యజంతు.	ద్యజింతు.
36	సీసము.		
	1వ చరణం.	దెంచు.	దెంతు.
	3వ చరణం.	వారి.	వాఁరి.
	సీసము.		
,,	2వ చరణం.	వాడు.	వాఁడు.
41	ఆ॥ వే॥		
	4వ చరణం.	తెలయక.	తెలియక.
48	శా॥		
	1వ చరణం.	క్షిత.	క్షితి.

శ్రీ

పాంచాలీస్వయంవరము.

ప్రథమాఙ్కము - ప్రథమరంగము.

(హస్తినావతీముందరి బయలు).

[ప్ర: దశరూపుఁడు]

దశ — ఆహా! సర్వప్రయత్నముల నీవృత్తాంతము వెలిబెట్టుటకుద్దేశించి యీహస్తిపురి వఱకు వచ్చి యిప్పుడేల యింక వెనుకఁదీయవలయును? దుర్మార్గుఁడగు పురోచనుఁడును వానికి సహకారులై యుండిన వానిపతివ్రతభగినియు దానిసలుగురు బోయకొడుకులును దైవయోగమునఁ దామేమార్గమునఁ బాండవులఁ గాల్ప నెంచిరో యదేమార్గమునఁ గాల్పఁబడిరి. ఇది దైవచిత్రము గాక, యింకేమనవలయును? దురాత్ముల దౌరాత్మ్యము కడవఱకు నొకశ్రే విధముగ జరుగ నేరదు. కొన్నాళ్లు జరిగినట్లే జరిగి "మాకింకేమి" యనిపించి యెన్నఁడో యొక్కనాఁడు మూలమట్టుగ నాశన మొనరింపకపోదు. ఈపురోచనుఁడు విషప్రయోగమున మాతండ్రిని సంహరించెఁగదా? తనదుష్కృతమున నెందఱికొంపలకో కుఠార మెత్తె. తానేమి శాశ్వతముగ బ్రదికెనా? ఆయన్యాయ మూలముగవచ్చిన ద్రవ్యమునైన నిలిచెనా? ద్రవ్యమునకై యెన్ని నీచకార్యము లొనర్ప మచ్చె. మిత్రుని తండ్రిని దమ్ముని నైనను ద్రవ్యమునకై వంచింపసమకట్టె. ఆద్రవ్యమే స్థిరమని నమ్మె. అందుకై యాడిన యనృతముల లెక్కింపనలవి కాదు, చేసినదుష్కృత్యముల నింతయని యుగ్గడింప వశము గాదు. తుదకు మహాధర్మపరులగు పాండుతనూజులఁ దహింప నెంచిన లక్కయింటఁ దానే దహింపఁబడియె. ధర్మాత్ముల దైవము కాపాడవలయుఁ గాక యీ తుచ్ఛులగు మానవులు వారికిఁ గీడొనర్చుట కుశక్యమా? లోకమున నెవరుగాని పురోచనుని వంటి దురాత్ములున్న - ద్రవ్యలోభమున ననృతములాడి ధర్మాత్ముల హింసచేయ నుద్యమించు దురాత్ములున్న - వారికీ పురోచనుని యంతమే మాతృకయగుంగాక. అదిగో! రాజసభలో నల్లోలకల్లోలముగా సార్తధ్వానము వినిపించుచున్నది. పురజనులందఱుం బోవుచున్నారు. నేనుం బోయెద. సమయ నిరీక్షణ మొనర్చెద. (నిష్క్రా.)

(వెనుక యవనిక నెత్తగా)

ధృతరాష్ట్రుఁడు, విదురుఁడు, భీష్ముఁడు, ద్రోణుఁడు, కృపుఁడు,
అశ్వత్థామ, దుర్యోధనుఁడు, దుశ్శాసనుఁడు, శకుని,
కర్ణుఁడు, పౌరజనులు వారణావతము బ్రాహ్మ
ణులు నుందురు (ప్రకటన) దశరూపుఁడు.

(అనుబంధము 1.)

ధృత—అక్కటా! పాండుకుమారులారా! నేనెంతహతభాగ్యుఁడ! అయ్యో! కుమారులు వారణావతమునుండి వచ్చుచుఁబోవుచుందురుగదా? కీర్తిమంతులై బ్రతుకుదురుగదా యని నమ్మియుంటిఁగాని, యిట్లనలముపాలౌదురని యెన్నఁడు నెంచియుండలేదుగా? అయ్యో! ఆయనలమునఁ జిక్కినకాలమున బాలకులెంత తపించిరో, నన్నెంత తలంచిరో, కట్టా! వారిదుర్దైవము వారినేగతికిఁదెచ్చె? అయ్యో! పౌరులారా! ఒక్కఁడైనఁ బాండవుఁడు బ్రదుకఁడుగా?

వా॥బ్రా—(ఏడ్చుచు) రాజేంద్రా! దహింపఁబడిన పాండవులయొక్కయుఁ, గుంతియొక్కయు శవములఁ గాంచితిమే యింకేటియాశ?

ధృత—ఆశవములగుఱుతు మీకెట్లుచిక్కె?

వా॥బ్రా—ఆయాఱ్గురను చతుర్దశిరాత్రి మహోత్సవముగఁ బూజచేసినప్పుడచ్చటనే యుంటిమి. రాత్రియమునిండ్లకుఁబంపి శయనింపనియ్యకస్తులైరి.

ధృత—అయ్యో! ధర్మతనయా! నీవెంతధర్మాత్ముఁడవని యీ భూమునకే ఖ్యాతిఁగాంటివి. భీమసేనా! నీయట్టి మహాబలుఁడెందైననుండడే. అర్జునా! అయ్యో! నీయట్టి విలుకాఁడెందుఁగలుగవలయు? కవలారా! మీయట్టిధీరులును రూపవంతులును, మాకెట్లుదక్కుదురు. అయ్యో! కుంతీ! నీపుత్రపంచకముతో నీవుంజేరికొంటివా హా! హా! (మూర్ఛిల్లును).

ద్రోణ—అర్జునా! హా అర్జునా! నీయట్టిశిష్యుఁడు నాకెప్పుడులభింపఁగలయు? ఇట్టిచిఱుతవయసునకే, మహోన్నతప్రఖ్యాతిఁజెందినది యూరుపేరుగకుండ నగ్నిలోదహింపఁబడుటకా! శ్రీహరీ! నేఁడెట్టిదుర్దినము! ఆయర్జునుఁడు నాకశ్వత్థామకంటె నెక్కుడనియుంటినే, నేనెంతటియభాగ్యుఁడ.

శకు—(దుర్యోధనునితో) ఇంకేమియుసందేహమువలదు. (ప్ర) అయ్యో! ఆపాండవులుండి నప్పుడు తారతమ్యముల జనులెంచుచువచ్చినస్పర్ధచే నొక్కొక్కవేళ్ల నసూయజనించెఁగాని యయ్యయ్యో! వారికీదుష్ప్రాప్తి ఘటిల్లెనన్న నేనెట్లోర్వఁగలను?

దశ—(స్వ) ఆహా! ఎంతదుర్మార్గుఁడీశకుని! అందఱివలెఁదానును నేడ్చుచున్నాఁడే.

దుర్యో—అయ్యో! అయ్యో! నేభరింపఁజాల. భరింపఁజాల. అయ్యో! అపాదూరికి మేమునినఁబోవమయితిమే. గుణభూషణులగు పాండవులఁ గోలుపోవునట్లాయెను. (ఎక్కువగానేడ్చును).

దశ—(స్వ) ఔరా! ఈనాటకము ఇంకఁదడయరాదు. ఈదురాత్ముల దుశ్చరితము వెలిబెట్టనేవలయును (బిగ్గరగానేడ్చుచు ముందుఱకివచ్చి) హా! రాజేంద్రా! రక్షింపుము. రక్షింపుము.

అందరు—ఏమి? ఏమి?

దశ—అయ్యా! నేనుగాంధారపురిలోనున్న శిల్పకారుఁడ దశరూపుఁడనువాఁడ. లోకాంతీతయుక్తిశాలియు, ధీరశాలియునని పేరొందిన మీవారణావతపురిలో సౌధములెల్లనిర్మించి ప్రసిద్ధిగాంచిన పురోచనుని పితృవ్యపుత్త్రుఁడ. అయ్యో! మాపురోచనుఁడాపురిలో నీకుమారునిపంపు నాలక్కయిల్లునిర్మించి దానితోఁగూడదహింపఁబడియె. కాపాడుము కాపాడుము.

భీష్మ—దశరూపా! ఈగోలగమున నీవుమొఱయిడుట కేమికారణము? మహోన్నతులగు పాండవుల చావునకే కర్తవ్యము లేక వగచుచున్నాము. ఇంకమీ పురోచనునకేమి చేయఁగలవారము?

శకు—(దుర్యోధనునితో) ఇదేమి పురోచనుఁడు చచ్చెననుచున్నాఁడు.

సుయో—(శకునితో) ఉండవచ్చును. కాబట్టియే వాఁడుపొడగానఁబడఁడయ్యె.

దశ—మహాత్ములారా! మీసేవవలనఁగదా నాప్రియమిత్త్రుఁడును జ్ఞాతియునీల్గుటకుఁగారణమయ్యె?

శకు—వానినీల్గుట కెవరేమిచేయఁగలరు? సేవయందుండె. వేతనమువడయుచుండె. మేమొ వరమైన వానిఁజావుమంటిమా?

దశ—మీకృత్యముతే వానిచావునకుఁగారణమయ్యెనయ్యా, లేకున్న వాఁడు చల్లఁగనుండియుండును. వాఁడు దుర్మార్గుఁడునిజమే నేనొప్పుకొందును. అయినఁ దండ్రికొక్కఁడే కొడుకే. అట్టివాని నిట్టికార్యమునకు నియమించిచంపితిరే.

శకు—నీకుఁదెలివిచాలదూరకపొమ్ము.

దశ—అయ్యా! నాకుఁదెలివిచాలదు నిజమే నాకంటె మాపురోచనునకింకను దెలివిచాలదు, కానున్న మీరుచెప్పినంతమాత్రముననే ఇట్టిదుష్కార్యమునకుదిగి యీగతితెచ్చుకొనునా?

శకు—(స్వ) వీఁడేమిసమీపమునకేవచ్చెను. ఏమోతెలియకయున్నది. (ప్ర) ఓరీ! ఇదియేమిట్లుమాటలాడెదవు?

దశ—ధృతరాష్ట్రరాజేంద్రా! ఇంతవఱకువచ్చి యింకదాఁచవలయునేల? మారాజపుత్రుఁడగు శకునియు, నీకుమారులును, నితరులును దురాలోచనమొనరించి వారణావతమున లక్కయిల్లుగట్టించి పాండవులనందు దహించియున్నారు. ఆదుష్కృత్యమొనర్చుటలో బురోచనునిసయితము గాల్చియున్నారు.

శకు, సుయో—ఛీ! దురాత్మా! నీవిట్లుప్రేలిన నీప్రాణములిప్పుడే తీసెదము. బాంధవులకొఱకు నీకెంతదుఃఖముండినను, ఇట్టిప్రల్లదము లూరకపోవనోర్తుమా? మీపురోచనుఁడు దహింపఁబడెనని యెట్లెఱింగితివి.

దశ—అయ్యా! కాలినయిల్లు ఐదు దినములపిదపఁ బరీక్షించుకాలమున, వానిశవముంగుర్తించితి. ఇంకెంతకావలయును?

శకు—ఎక్కడనుండెవానిశవము?

దశ—అక్కడనే యాపాండవులును కుంతియుఁగాలిపడియుండిన చోటనే.

ధా॥బ్రా—అక్కడనాఱుపడియుండిన శవములు, వారేపాండవులని మేమునిర్ధరించితిమి. ఇంకఁబురోచనుఁడెక్కడ? నీవునప్పుడుంటివే, పురోచనుఁడని చెప్పవైతివే.

దశ—ఎవరితోఁజెప్పి యేమిప్రయోజనము? పోనీ! ఒకశవముమెడయొద్ద నీబంగరుహనుమంతబిల్లపడియుండెనా, లేదా? (బిల్లనిచ్చును).

ధా॥బ్రా—అవును, అదియెవరిది?

దశ—రాజేంద్రా! పాండవులెవ్వరైన మెడలో యిట్టిహనుమంతబిల్ల వేసుకొనియుండిరా?

శకు—(పరీక్షించి సుయోధనునితో) ఇదిపురోచనునిదె, నేఁబలుమారు చూచియున్నాను.

సుయో—(శకునితో) అయినఁ బురోచనుఁడు హతుఁడయ్యె. ఒకవిషయమునకిది మంచిదేకదా?

శకు—(స్వ) అవును నాదుఃఖము మఱివేఱే. దానివిషయమై పిదపయోచింతము. (ప్ర) ఇదిపురోచనుఁడు వేసుకొనుచుండినబిల్లయె?

దశ—అయ్యా! వారణావతములో లక్కయిల్లుకట్టించినది యీదుర్యోధనరాజుగదా? లక్కయిల్లేల? పాండవులదహింపనేకదా? పురోచనునితో నీకార్యముచేయించినది శకునిరాజుగారుగదా? నామాటలనృతములా?

శకు—ఛీ! శుంఠా! ఏలయీప్రల్లదములు?

సుయో—దురాత్మా!

కర్ణ—దుష్కర్మా!

దశ—అయ్యో! నేనేదురాత్ముఁడనుగా? ధృతరాష్ట్రరాజేంద్రా! ఇదిగో యీజాబు పురోచనుఁడు భాద్రపదకృష్ణద్వాదశినాఁడు శకునిరాజుగారికివ్రాసినది. అదియేటికో పంపక తనయింటనే పెట్టుకొనియున్నాఁడు. దీనిఁజదివిన నన్నియు విశదపడును.

సుయో—(స్వ) ఇదియేకాఁబోలు నావామాంగచలనమునకు ఫలము.

ధృత—విదురా! చదువుయింకేమున్నది.

విదు—(జాబుతీసుకొని)

"మీరత్యాదరమునఁ బంపినజాబుముట్టినది. అందుకువెంటనే పూర్ణిమనాఁడే ప్రత్యుత్తరమంపితిఁగదా ఇఁక రెండుదినములలో మీయొక్కయు, మీమేనల్లుండ్లయొక్కయు, వారిమిత్రులయొక్కయు, మనస్సంతోషముకాఁగలను. దైవము మనకు సర్వానుకూలములు కలిగించుచున్నాఁడు. మనశత్రువులు మనవలలోఁదామే పడనుద్యుక్తులైనట్లున్నది. చతుర్దశి ఇక్కడ కార్యములు నెఱవేర్చి తమసన్నిధానమునకు బహుళ విదియ తదియలువచ్చిచేరుదు. నాసంవిధానమును, నాకుసహాయ్య మొనర్చు వారి యధికశ్రద్ధయును, సమక్షమున విన్నవించి శ్రీదుర్యోధన రాజేంద్రుతోఁదగిన బహుమతివడయుదును"

అందరు—హా! హా!

ధృత—సౌబాలా! దుర్యోధనా! ఇందునకు మీరేమిచెప్పఁగలరు?

శకు—పురోచనుఁడు మారాజధానిలోనుండిన శిల్పికారుఁడు మిక్కిలి వివేకశాలి ఇంతెఱుగుదు. మాసుయోధనుఁడు తనకోఱకు వారణావతమునఁ గొన్నిచంద్రశాలలు నిర్మింపవలయునన్న వానిఁబిలపించి నియమించితి. ఇంతతప్ప నీవిధానమే, నేనెఱుఁగను. ఒక్కతోనుత్తమశిల్పులిండ్లుకట్టుట యెఱుఁగుదును.

సుయో—జనకా! ఆపాండువులందుబోవుటకుముందు మేమేయక్కడికిఁబోవ నిన్ననుజ్ఞ వేడితినే?

చం॥ అతిశయరీతిఁ బాండవుల నచ్చటికన్పినవేళవారణా।
వతిపురిలోనమేమెనలువారగనుండననుజ్ఞనిన్నుగో।
రితిమిగదామహీశ! దురదృష్టముమించుటెకాకపాండవు।
లతులగువారలన్నన హహా యెవరైననునమ్మువారలె॥

శకు—బావా! ఈపురోచనునిజాబు వృత్తాంతమిప్పుడె తెలిసె. ఇదివాఁడువ్రాసినదికాదని చెప్పవచ్చును. వ్రాసినవాడు దానిబంపక తనయొద్దనేయుంచుకొంటరేట్లు? వారణావతమువారందఱు సంక్షోభవించి యీదశరూపుని లోఁజేసుకొని పాండవాభిమానమున యీకృత్రిమలేఖ కల్పించినట్లున్నది.

దశ — రాజచంద్రా ? అక్షరములఁ జూచిన తెలియదా ? తీయింపుము రాజా ? ఈశకుని రాజుగారి యొద్దనుండవలయుగా మా పురోచను జాబులు.

సుయో — ఏల యీతనితో వాగ్వాదము ? అపరాధస్థాపకునకుఁ బ్రత్యుత్తరమిచ్చి మాటలాడెదవె ?

విదుర — రాజేంద్రా ! ఈభీష్మాదులు పడుచున్న సంతాపము నీవుఁ గన్నులుండి చూచుచున్న నెఱుఁగుచుంటివి. యౌవ్వరాజ్యాభిషేకమునకు మున్నటినాఁడు జరిగినకలహమును నీవు కోపగించిన వెంటనె పుట్టినయతివినయమును మఱవలేదుగదా ? యువరాజ్యమునకాశించి యప్పటికిఁ గార్యవాదులై యిచ్చకమొనర్చి వారణావతమున దుష్ప్రయత్నములెల్లనొనర్చి వారి యంతమునకు సిద్ధముఁ జేసిరి. నీవెటులను [illegible] దూరముగాఁ బంపవని యెఱిగి వెలమాటకు మేమే యక్కడికిఁ బోయెదమని యనిరి. పాండవులు నిన్నును నీకొడుకుల నెడబాపుటకోర్తురా ? కావున వారే మేముపోయెదమని పోయిరి. ఇట్లైరి. అధికధర్మాత్ములై, మహోపకారపరులై, శరణాగతరక్షకులై యున్న పాండవుల కిట్టిపాటు కలుగఁగలదని నేనమ్మను. ప్రత్యక్షుని దర్శనములిన్నియున్నందున విధిలేకున్నది. ఇదియంతయు యువరాజ్యమునకై యొనరించిన దుష్కృత్యము. ఇంతయయ్యు నాయువరాజ్యము మాత్రము దైవము లభింపనీయడు. వింటిమిగదా యేవురు పురుషులు నొకస్త్రీయు దగ్ధులౌట ? ఆపురుషులలో నొకఁడు పురోచనుఁడయ్యెఁగదా ? పాండుకుమారుఁడెవ్వఁడో యొక్కఁడు చావుదప్పియుండవలయుఁగదా.

అందరు — (సంతోషమునభినయింతురు).

శకుని — (స్వ) ఇదియే నాదుఃఖము.

సుయో — (శకుని వైపునఁ జూచును)

ధృత — ఆహా ! ఇది యొక్కరును యోచింపమైతిమి విదురా ! ఈక్షణమున నాశ్వికుల నాయితపఱుపుము. దేశదేశములకుఁ బంపుము. పాండవుఁడొకఁడైననున్నఁ జాలు సాబలా ! నీనడవడియందు మిక్కిలి సంశయాస్పదమై యున్నదనుటకు సందేహములేదు. ఇంతనక్కెల్ల నీవును, సుయోధనుఁడునుత్తరవాదులై యుండగలవారు. కానిండు ఇందుకు సరియగు ప్రత్యుత్తరము మీరివ్వఁజాలరేని, ఈపాండవులసంతతము గావించుపాపము మీతలనే యుండుగాక. ఆచిక్కగల పాండవేయుఁడెట్లు జరిగినదియుఁ జెప్పఁగలవాఁడుగదా ? చూతము.

(యవనికపడును).

పాంచాలీస్వయంవరము.

ప్రథమాంకము-ద్వితీయరంగము.

శకుని-ఇల్లు

శకు—(ఆలోచించుచు) ఈదశరూపరూపకము నేనెంచినట్లేయుండునా? ఇంకేమయిన నుండునా? అట్లుగాకున్న బాండవులెల్ల బ్రతికియేయుండి యేదోయగమ్యమయిన సంవిధానమునకై ఈదశరూపుని నిట్లాడించియుండవలయు. ఈమాటింతవచించిన నీసుయోధనునికింక నిద్రపట్టదు పరితాపముమానదు. పాండవులుబ్రతికియుండుట యెన్నటికైననుండునా? కాలినశవము లెక్కడరావలయు? బ్రతికియుండినవారేల ఇక్కడికిరాకుందురు? రెండేండ్లనుండి వారిపొలకువ తెలియఁబడకుండునా? నా యూహయేనిశ్చయము.

(ప్ర: సుయోధనుడు)

సుయో—మాతులా! నీప్రాపునాకుండఁగా నాకేమికొఱత? నీప్రయాసమున నే లగ్నమేర్పఱచినట్లువింటిని, యౌవరాజ్యమునకు.

సీ॥ ఆజన్మశాత్రవులైయున్న వారలపేరడంచుటకింతదారిగలిగె।
బకబరాతిరినన్నుఖాదించు పాండవహృదయశల్యంబుహరింపఁగలిగె।
ధరణీపతులలోనసరిలేరునాకన్న యనుపమవిఖ్యాతితనరఁగలిగె।
మోదంబుతలఁగాఁగఁ జేఁదప్పియుండినయౌవరాజ్యవిభూతియడరఁగలిగె।

తే॥గీ॥ మాతులాయిదియెల్లనీమహిమగాదె।
మేలుఘటింపఁజాలుపాంచాలపుత్రి।
యింకమనసారననువరియించునేని।
చాలునాభాగ్యమునకెందుసాటిగలదె॥

కోపుదమరప్పు. (నిష్క్రమించుదురు)

(ద్రుపదపురియుద్యానము.)

[ప్ర: కోకిల, మేనక, కృష్ణభార్గవి వనవిహార మొనర్చుచు.]

(అనుబంధము 2.)

కృష్ణ—అమ్మా! ఆకమలాకరము మనోహరముగానున్నది. దానిగట్టునఁ గూరుచుండు దమురమ్మ.

అందఱు—(పోయికూర్చుందురు.)

కృష్ణ—ఆహా! ఎంతస్వచ్ఛముగనున్నదీ నీరు (అని నీటియొద్దకుబోవ.)

మేనక—అమ్మా! ద్రౌపతీదేవీ! ఆనీటికంతసమీపముగాఁబోయెదవేల?

కృష్ణ—మేనకా! నాకేమీతరాదనియెంచితివా?

మేనక—ఎంతవచ్చియున్న నేమి జారిపడినప్పుడు కాళ్లకుచీరచుట్టుకొన్న నదేపోతగా? కోకిలాదేవి! చూడుము మీకూతురు నీటికెంతసమీపమునకుపోవుచున్నది. సాహస కార్యమొనరింపవలయునన్న ముంగాలుపెట్టినడుచుచున్నది.

కోకిల—కృష్ణా! పోకుమిక్కడరమ్ము.

కృష్ణ—అమ్మా! యీమేనక మిక్కిలిభీరురాలు. ఎదిచూచినను దానికిఁగొండగాఁదోచును. నీవును నదిచెప్పినట్టేయాడెదవేల?

మేనక—అమ్మా! ఎంతధీరత్వము నీకూతురికి ఒకనిమిషమూరకుండదు. ఒకచోటగాలిడి యుండదు. ఎంతపెద్దవారినైనను హాశ్యములాడుటకు కాస్పదమయ్యెనా మానకహాశ్య మాడును.

కృష్ణ—చాలునులేవే మేనకా వర్ణించి వర్ణించి యుగ్గడింపసాగితివి. అమ్మా! యీమేనక యిష్టప్రకారము ప్రవర్తింపవలయునన్న మనముమాటలుమరచి మూగలుకావలయు.

(అనుబంధము 3)

కన్నులెప్పుడుమూసుకొనియుండవలయు చెవులతో నొకమాటవినరాదు.

మేనక—ఈపదునాల్గేండ్లయీడునకే యీవెలది ఎంత నేర్చినదమ్మా! యీమె కెట్టిమగడు రానున్నాడో!

కృష్ణ—అవునులే. అంతేమియోచింపకుము నీమగనికంటె నెవరిమగండయినను మేలుగనే యుండును.

మేనక—చూచితివమ్మా? ఈయన దుడుకుతనము. ఉదయమునుండి సాయంతనము వరకునిట్లే.

కోకిల—కృష్ణా! ఊరకుండుము. ఇట్టిమాటలాడరాదు. మేనకా! సాయంకాలమయ్యె. ఇంకను నాయెఱుకసాని రాదెయ్యె.

మేనక—ఈయుద్యానవనమునకే పిలిచికొనిరమ్మని పంపియుండలేదా? ఇంతలోననే రాఁగలదు. అమ్మా! ఆయెఱుకత చెప్పుసోదె నేనెందును వినియుండలేదు. అంతటి నైపుణ్యమును నంతటి భూతభవిష్యత్ జ్ఞానమును నావనిత కెట్లుగలిగెనో?

కోకిల—మేనకా! అదియయిన సదుత్తరము చెప్పిన నానందింతును. తనయకుఁబదునాఱు నిండె. యౌవనమునిండ నారంభించె. ఎందెందు వెదికినను ననుకూలవరుఁడే తోపకున్నాడే. అయ్యో! అర్జునునకివ్వవలయునని నాకెంతభిలాషముండెను. అంతయు వితయయ్యె.

(అనుబంధము 4.)

మేనక—అమ్మా ఎన్నిమాఱులో యోచించితిమే చేఁదప్పిపోయినపదార్థ మెట్లు మగల లభింపఁగలదు? అర్జునుఁడు కాకున్న మఱియొకఁడాయె. మొన్ననే ధృతరాష్ట్రునొద్దనుండి బ్రాహ్మణుఁడు వచ్చియుండెఁగదా దుర్యోధనునకీకన్నియ నడుగుటకు? నాకేమో యది యనుకూలమైనచోటనియే తోఁచు. ద్రౌపదీదేవీ! దుర్యోధనుని బెండ్లిచేసికొనుము.

కృష్ణ—చాలునింకూరకుండుము.

మేనక—ఏమమ్మా యతఁడేమి సామాన్యుఁడా? గొప్పరాజకుమారుఁడు వాఁడేయిప్పుడు రాజ్యమంతయు నేలుట. ముందు యువరాజు కానున్నాఁడు. కొన్నాళ్లలోనే రాజ్యమును రాఁగలదు. సుందరవిగ్రహుఁడు. ఏమిటఁదక్కువ?

కృష్ణ—ఏమిటందక్కువ కాకున్న నీవే చేసికొనుము.

మేనక—చూచితివమ్మా?

కోకిల—కృష్ణా! ఊరకుండుమిదిసరి కాదు.

కృష్ణ—చూడు మఱియెవరినెవరినో పెండ్లియాడుమనుచున్నది.

మేనక—నేనన్నదితప్పా ఆధృతరాష్ట్రు వీఁటనున్న యందఱి రాకొమరులపటములు మొన్నఁజూడలేదా? వారేమైనారు.

కృష్ణ—ఇంకనీమాటలాడకుము ఆపటములఁజూచితిమిగదా? అందులో నెవ్వఁడో సూతసుతుఁడంటివే వానినైన నేనంగీకరింతుఁగాని యాధార్తరాష్ట్రులఁగాలితోనైనస్పృశింపను.

కోకిల—ఛీ! ఆమాటనకుము మేనకా! వారు రాజపుత్రులేయగుదురుఁగాక నిరపరాధులైన పాండవుల దుర్యోధన, కర్ణ, శకునుల లక్కయింట దహింపఁజేసిరని మనము వినలేదా?

వారెంతకైనఁదగినవారుకదా అట్టివారి సంబంధము చేయుమంటివా ? కృష్ణ యన్నమాట నిక్కము. వారుకాలిచేనైన స్పృశింప నర్హులుగారు.

ఉ॥ వంచనయుక్తదురాకృతము వైరమునిండఁగఁ బాండుపుత్రులన్ ।
మించినమారకకృత్యమునమృత్యువు చేరఁగఁలక యింటఁగా ।
ల్పించిరికారవుజ్జగముభీతిలవారలుకృష్ణయన్నయ ।
క్లెంచఁగఁగాలనైనస్పృశింపఁనర్హులుగారుభామినీ ॥

మేనక—అయిన మీయిష్టము.

కోకిల—ఆతప్పిపోయిన పాండవుఁడెవ్వఁడో, యెందున్నాఁడో, అదియిన్నాళ్లయ్యెఁదెలి యకున్నదిగదా ? అతఁడర్జునుఁడైయుండరాదా ?

మేనక—అతఁడర్జునుఁడైయుండిన నిన్నినాళ్లు తనబాణానలమున ధార్తరాష్ట్రకుపక్కవనము దహింపక దాగియుండనా ?

కోకిల—అర్జునుఁడు కాకున్న నింకొరుఁడైనను బాగుగనేయుండెఁగదా ? ఏమియు వారి పొలకువ తెలియకయున్నదే ?

(లోపలధ్వని "గద్దెవినరే" యని)

మేనక—అదిగో యెఱుకతవచ్చినట్టున్నది. ఆచోటఁగూర్చుందము.

కృష్ణ—భార్గవీ ! వీంద్రుమగలచింతలోఁబడి గద్దెయడిగెదరు మనకదివలదు. అందుబోయి వన వినోదములఁజూతమురమ్మ.

భార్గవి—ఏలమ్మా ! వీరేమిమాటలాడెదరో విందము. ఇందేయుందము. ఈయెరుకసాని మిక్కిలి సమర్థురాలని యూరందఱును చెప్పుచున్నారు.

[ప్ర: ఎఱుకసానిఁపాడుచు]

(అనుబంధము 5)

కోకిల—రమ్మా ఎఱుకసానీ కూర్చుండుము.

ఎఱుకసాని—సోదెడుగుతావవ్వ.

కోకిల—అవును.

ఎఱుక—బియ్యం శేట్లు పండ్లుదచ్చిన వక్కాకు తెచ్చిపెట్టూ. యీవుల్లమట్టూ.

కోకిల—(అన్నియునిచ్చి పుడుకజేపట్టును).

ఎఱుక—కొల్హాపురమ్మ, కొల్హాపురమ్మ, అలంపూరమ్మ, జోగులమ్మ, హాసూరమ్మ, రావమ్మ, రావమ్మ, నామచ్చులోనిండవమ్మ, ఓళవ్వా, నీవెగద్దైదుతవా! నన్నే శెప్పమంటవా ?

కోకిల—నీవే చెప్పుము.

ఎఱుక—అమ్మో-యమ్మా. కొల్హాపురమ్మా తోడునీకు పెద్దచింతమ్మా. పెద్ద-చింతమ్మా. యేమిచింతని అడుగుతవా, శప్పమంతవా, మొగోణిచింతమ్మా. మొగోణిచింతమ్మా.

మేనక—అట్లన్న నేమి ?

ఎఱుక—తన మొగోణిచింత కాదమ్మా. (యోచించి యోచించి) ఓహో ఓహో కొల్హాపురమ్మ తోడు శప్తగ చిన్నబిడ్డ ముద్దుబిడ్డమ్మా. అవునంటే అవునను. కాందంటే కాదను.

మేనక—అవును లే.

ఎఱుక—అవునమ్మా ముద్దుబిడ్డకు మొగోణిచింత. ఓళమ్మ. ఆ రేండ్లనించి యీ-చింత పుట్టిందమ్మా అవునంటవా ? అలంపూరమ్మ అలంపూరమ్మ వకఅయిదుమందిలో అనుకుంట్వికదమ్మ. వాండ్లువద్దన్నారమ్మ. కాదు. ఆహా హా వద్దన్లేదమ్మ కానాౖకుండా పోయినారమ్మ. కాదు. కాదు. కొల్హాపురమ్మ. వాండ్లుసచ్చిపోయుండారమ్మా.

కోకిల—అందుఱూనా ?

ఎఱుక—కొల్హాపురమ్మ. కొల్హాపురమ్మ. అంధరుపోయిండారమ్మ. అవుతే వగరు ముగిలిండా రనుకొంతారమ్మ. కల్లమ్మ. కల్ల. కొల్హాపురమ్మ శెప్తాది. అందఱు పోయుండారమ్మ.

కోకిల—హా దైవమా.

ఎఱుక—బయపడాకొల్లమ్మ. నీబిడ్డ మంచిబాగ్యవంతురాలమ్మ. అంతకంటె మంచిమొగోణ్ణి పొందుతాదెమ్మ. మీరుయెవరినో శేసుకోమంటిరమ్మ. మీరెవర్ని వద్దంటిరో వాడే మొగుడౌతాడమ్మ. దొడ్డవాడమ్మ. బవుదొడ్డవాడమ్మ. దొడ్డరాజ్యం వస్తాదమ్మ. యెంత సంపతమ్మ. యెంతసంపతమ్మ ?

మేనక—వాఁడెవఁడు ఎక్కడనుండువాడు ?

ఎఱుక—నాకే మెరికెమ్మ. మీకేదెల్సునమ్మ. ఓళ్లమ్మ. ఆతూర్పులోవుంటుడమ్మ. బలే బలే బలగమమ్మ. పేరు శెపమంటవా ? కొల్హాపురమ్మ. పేరెట్ల శెప్పదమ్మ. మొదటి అచ్చరం శెప్తందమ్మ. కొల్హాపురమ్మ. స"—ద" రెండుచ్చనామ్మ. రెండు పేగ్గమ్మ కడచ్చరం "న"

మేనక—తెలిసె నిజమే అయిన వాఁడు మిగులదుర్మార్గుఁడనియు దనయన్న దమ్ముల ద్రోహము చేఁజంపినాఁడనియు నందురే ?

ఎఱుక—కొల్హాపురమ్మ. కలమ్మ—కల్ల. కడుపుగాకపుట్టించిండారమ్మ. మానుబావుడమ్మ. మానుబావుడు.

కృష్ణ—ఏమివెఱ్ఱిపట్టినదేమీకు? ఎఱుకసానీ! వారడిగినదియట్లుండనీ. నేనొక్కటియడిగెద చెప్పుము. (పుడుకపట్టును.)

ఎఱుక—తాల్దూ. ఆ అక్కడే పోనీ.

కృష్ణ—అయన్నది అయిపోయినది. చెప్పుము నేనిప్పుడేమనుకొన్నానో మనసున?

ఎఱుక—కొల్హాపురమ్మ. నీకు మొగోణిచింత.

కృష్ణ—ఎవరిమగనిచింత.

ఎఱుక—అదేమిట్ల శిగాదవు. నీమొగోణిచింతేగా?

కృష్ణ—కాదే యిట్టియబద్ధములుచెప్పకుండ నీమగడు నీనోటిపైఁ జెప్పిన నెప్పుడుకొట్టు వాడని నాప్రశ్న

ఎఱుక—బాగాయమ్మ. నీకువక మొగోడుచాలడమ్మ.

కృష్ణ—తుంవా యిట్టిమాటలాడెదవా?

(లోపలఁగొమ్మున్వని).

మేనక—అదిగోరాజుగారిసావరీ. యీసరోవరమునకు వచ్చునట్లున్నది.

కోకిల—అయినఁబోవలయు. యెఱుకసానీ రేపుమరలమాటలాడుదము.

(అందరు నిష్క్రమింతురు.)

—:ప్రథమాఙ్కము సమాప్తము:—

శ్రీ

పాంచాలీస్వయంవరము.

—:o:—

ద్వితీయాఙ్కము-ప్రథమరంగము.

ద్రౌపది యంతిపురి.

[ప్ర: ద్రౌపది-మేనక]

ద్రౌప—మేనకా! ఈతాపమెట్లింకసహింతును?

మేన—తనయా! ఒకకలకై యింతపరితపించువారి నెందైనఁగంటిమే? మొన్న నాయెఱి కతవచ్చి యూరకగద్దెచెప్పినందున నాకలవరమునకే యిట్టికలవచ్చెను.

ద్రౌప—కాదేమేనకా! ఆకలలోఁచూచిన మనోహరాకారుని నెందెందుఁజూచియుండలేదే. అహ్యో! అట్టివాఁడు నాకెట్లులభింపవలయు?

మేన—ఇదేమమ్మా! కృష్ణా! నీవెందరికోబుద్ధిచెప్పుదానవె? నీకాయిట్టియవివేకము. కలలలో నెన్నియోపదార్థములబ్బినట్లుండును అవియెల్ల నిక్కవములౌనా? చూచిన వారందరు భయపడునట్లు నటించెదవు. నీచిత్రమోహముచూచి, నేనప్పుడే మీతల్లిదండ్రులయొద్దకు దాసింబంపితి. నింతలోననే వత్తురూరడుము.

ద్రౌప—హా! మేనకా! ఎంతతాపమయ్యెనే! ఏన్నఁడు నెఱుఁగఁగదె? హా! మనోహరా! (మూర్ఛిల్లును).

మేన—హా! కృష్ణా! కృష్ణా! (అనిమూర్ఛిల్లియున్న ద్రౌపదికి శిశిరోపచారములు చేయును).

(ప్ర: ద్రుపదుఁడు కోకిల.)

ద్రుప } కృష్ణా! కృష్ణా!
కోకి }

(అనుబంధము 6.)

ద్రుప—ఈయర్ధరాత్రమున నిట్టియుత్పాతమెట్లుపుట్టెను?

మేన—రాజేంద్రా! నేనునిందే శయనించియుంటిఁగదా? "హా"యని యీకృష్ణయెట్టలేచి పలవరింపసాగె. కలలోనొక్కసుందర విగ్రహునిగాంచెనఁట. అట్టివానినేనెన్నఁడు చూతునని దుఃఖించె, వికారవిధమున వర్తింప మీకుఁజెప్పనంపితి. ఇపుడుమూర్ఛిల్లియున్నది.

కోకి—ఏమివైపరీత్యము! నాథా! శీఘ్రకాలముననే యీతనయకుఁ బరిణయముకావింపవలయు. కృష్ణా! కృష్ణా!

ద్రౌప—(కన్నులువిచ్చి) ఏమమ్మా!

(అనుబంధము 7.)

కోకి—మాయమ్మా! ఇట్లేలఁజేసెదవె? కృష్ణా! నీవుమూర్ఛిల్లితివేల? నేనెట్లదిసహింతును.

ద్రౌప—అమ్మా! నాకుఁగొంచెము నిదురవచ్చుచున్నది ఊరకుండుము (కన్నుమూయును).

ద్రుప—కోకిలా! బాధపెట్టకుము నిద్రపోవనిమ్ము.

మేన—అమ్మా! నేనుమన్మథపూజయొనర్పఁ బదార్థములు సేకరించెద.

(నిష్క్ర).

కోకి—నాథా! ఇంకెట్లుచేయవలయు?

ద్రుప—ప్రాణేశ్వరీ! తెలిసె పాండవులలో నొక్కరివరింపవలయునని నాకును, నీకును, నీకృష్ణకును బూర్ణాభిలాషముండె. లక్షాగృహదహనముపిదప నొకడెవ్వడో పాండవేయుఁడు మనియున్నట్టు తెలిసి యంతయూరడిలియుంటిమి. అటుచావుదప్పిపోయిన

-వాఁడు ధర్మసుతుఁడనియు, నతఁడును మృతిజెందెననియు నిన్ననేకదా మనకుఁదెలిసె. అది యాకృష్ణునిన్నకలతమున నీయవస్థజనించె.

కోకి.—నాథా! లోకమునలేనిపాండవు లెక్కడనుండిరాఁగలరు? వున్నవారిలోననే చూడవలయుఁగదా! సుయోధనునకొసెంగెదమని ధృతరాష్ట్రునకే చెప్పిపుత్త్రుఁ.

(అనుబంధము 8.)

ద్రుప.—ఏమీ! మహోగ్రచిత్తులనియు, ద్రోహవర్తులనియు, నీవేమొఁతోదూషించుచుంటివే?

కోకి.—మనమువిన్న వృత్తాంతములఁబట్టి వాఁడు ఘోరకృత్యమొనర్చినవాఁడని యాభంగి మాటలాడుచుంటి.

ద్రుప.—ఇపుడేమైన నందుకుభంగముకలిగెనా? పాండవులు తామే లక్కయిల్లుకట్టించుకొని కాల్పించుకొనిరా?

కోకి.—ఆమాటకుఁగాదు నీతోఁజెప్పఁగూడదనియేయుంటిని. చెప్పిననేమియుదోషములేదు. యిప్పటికొక రెండునెలలముందీయూరికొక సోదకత్తెవచ్చియుండె. దానిప్రభావఁమూరంతయునగ్గింప నేనుంబిలిపించితి. మనసుననున్న యభిప్రాయములన్నియు నా యెఱుకతవల్లించె. ఆసుయోధనుఁడు నిరపరాధియనియు, నాబిడరూఢిగాజెప్పె. నమ్మత కున్న విధిలేఁకున్నది.

సీ॥ పురివారలెల్లనమృతముజెందెడురీతి
నెఱుకచెప్పెడునొక్కయెఱుకసాని।
మహిమతోనటుమొన్నమనవీఁటికరు
దెంచియున్నవృత్తాంతమువిన్నయంత।
నాసోదెతకత్తెనె నారామసీమకుఁగడఁగి
రప్పించితిగద్దెయడుగ।
వచ్చియయ్యెఱుకతయచ్చెరువొంద
నామెంచినవిషయంబులెల్లఁజెప్పె।

తే॥గీ॥ ఎవ్వరును బాండవులుగతజీవులనుచు।
నీక సుయోధనుఁడపరాధమేఱుఁగఁడనుచు।
నెంతయు త్రికాలవేదినీయింతిచెప్పె।
దానినమ్మితిమదిని నేఁబ్రాణనాథ॥

ద్రుప— భ్రాంతా! ఇట్టిసోదెలకుఁబ్రాలుమాలితివా? ఎంతటియవివేకము ఇట్టిసోదెలు నిజములగునా? ఎన్నటికినివమ్మకుము. ఎఱుకతయఁట? సుయోధనుఁడు నిరపరాధియని చెప్పెనఁట? ఆసుయోధనుఁడె యావేషమున నేలవచ్చియుండరాదు.

శా॥ భ్రాంతసోదెఁగనంగనెట్టివెఱికల్పాటింపఁగాఁజెల్లునే।
యింతీనీకువివేకశూన్యతగదాయీగద్దెలంబట్టియా।
కుంతీపుత్రులకాసుయోధనుఁడుచేకూర్పండుమహాకార్యమం।
చెంతెయాతఁడుఁదోషమున్దలపఁడంచీమాటలనమ్మితే॥

కోకి— చాలులెమ్ము నాథా! నీచందము సుయోధనుఁడెఱుకతయైవచ్చినా అంతగ్రుడ్డిదాననా?

ద్రుప— అదియెట్లయిననుండనిమ్ము! కర్తవ్యము నారయుదము. సుయోధనుఁడునువలదు ఏయోధుడునువలదు. రాగలమాసమునఁ గృష్ణాస్వయంవరము చాటింపఁబంపెద. రాజులందరుంజేరఁగలరుగదా? ఈకృష్ణయే, కనులారఁదిలకించి యభీష్టవరునిఁబడయుఁగాక.

ద్రౌప— హా! మనోహరా! హా! (అనికలువరించు)

ద్రుప— ఈబిడకు మంచివిదురమందు నొసంగవలయు నేవైద్యునిరప్పించితెచ్చెద. నీవుపచారము చేయుచుండుము. (నిష్క్ర.)

(అనుబంధము 9.)

(యవనికపడును).

ద్వితీయాంకము—ద్వితీయరంగము.

(ఏకచక్రపురిలో బ్రాహ్మణునియిల్లు.)

[ప్ర: జరాయువు, హేమ, (కుశల, దీపకులు తొట్లలోఁదూగాడుచు) ప్రక్కన భావాని (కుంతి)]

హేమ—పంచాంగముచెప్పుకొను బ్రాహ్మణులకు మనకుశరీరదార్ఢ్యమేటికి? యుద్ధమాడవలయునా?

జరా—యుద్ధమాడవలసివచ్చినప్పుడాడ నేవలయు. శరీరదార్ఢ్యము చాలనికారణమునఁగదా యందఱును మమ్ముబెదరించుచున్నారు. సామర్థ్యమే యొకటియున్న, మనకెంత గౌరవము? ఎంతజ్ఞానమహాత్మ్యమును, విద్యాపటిమ యునుండినను, నల్పసత్త్వులవుట వలన బలిష్ఠులగువారికంతయు మనము భయపడవలసివచ్చినది. ఆసామర్థ్యమేయున్న, నెట్టిస్థితిలోనుండియుందుమో?

హేమ—ఇదినీవొప్పినపని. ఇట్లున్నప్పుడు నేనెంతచెప్పినను వీఁడువినునా? పోనీ నీవు సింహపురమునకుఁబోయెదనంటివే, ఎప్పుడుపోయెదవు?

జరా—నాలుగైదు దినములలో నేఁబోవలయు.

హేమ—నాథా! నీకేమియు మనకుశలయొక్క చింతయేయున్నట్టులేదు? చూడుమీ తన్వికి పదుమూడేఁడులు నిండుటకుఁజొచ్చె. ఎవరైనఁజూచిన బిడ్డతల్లియనునట్లున్నది. ఇన్నాళ్లకును వివాహముకాకున్న నెట్లు?

(అనుబంధము 11.)

జరా—ఏమిచేయవలయు? వెదకుచునేయున్నామే, వరుఁడెక్కడను లభింపలేదు.

హేమ—ఎక్కడనైన, నెట్టివానినైన నొక్కవరునిదెచ్చి వానికిఁగట్టి మనభారము వాపుకొనకున్న నెట్లు?

జరా—భారమువాపుకొనుటకని పనికిరానివానికి ముద్దుకుమారిం గట్టుమంటివా? ఎన్నటికిని నాచేతగాదు.

ఉ॥ ఆరయఁబుత్రుకంబెను బ్రియంబుగముద్దొనరించియెంతయున్।
గూరిమిఁబెంచిరాజిలిన కూతురిని నెట్టివానికైనఁగట్టినా।
భారముదీఱెనంచుఁదలపంగలనె యిఁక నెన్నడైనఁజే।
కూరగనిమ్ము మంచివరుఁగూర్చెదఁద్రిమ్మరిదేశమంతయున్॥

మొన్న నెంత ప్రమాదమగుచుండెఁజూడుము. ధారాపురముననున్నవానికిమాట యిచ్చుటకుంటిమే. కొంచము కాలవిళంబము చేసినందునఁగదా వానికిఁజూపు తక్కువగుట తెలియవచ్చె. గ్రుడ్డివానికింగట్టుచుంటిమే.

హేమ—ఔనుసరె: మతియేదోయొక విధానమున శీఘ్రముగా నొనర్పకున్న నింతలోనే యీకన్య సమర్తాడినదెట్లు?

జరా—మరియుమేలయ్యె. మగనికి మిక్కిలి యనుకూలమయ్యె.

హేమ—అయ్యోనాథా! ఏమి మాటయందువు? మనబ్రాహ్మణ్యమేటఁగలయదా? తరువాత నెవఁడైన మగడువచ్చునా? వాడు వృషలీపతి యనిపించుకొనఁడా?

క॥ సుతయీడుమీఱెనేనా।
గతికిఁక బ్రాహ్మణ్యమేఁటఁగలయు దెపిధవ౯ ।
బలియబ్బ నతఁడు వృషలీ।
పతియనఁగా నెందుఁ దెగడఁబడఁడే నాథా॥

జరా—వృషలీపతి యయినవెంటనే కులమునకు బాహిరమగునా? ఏమోశాస్త్రములని యంగలార్చెదముకాని వానియర్థమే తెలియలేక తప్పుదారిం బోవుచున్నారము. బ్రాహ్మణులకు మాత్రమే కన్యావివాహమే దేవుడు వగదెంచి యున్నాఁడు మిగిలిన యన్నిజాతులవారును యువతీవివాహముల నొనర్చెదరుగదా? వారేమిచెడినారు? పెండ్లిలోఁ బానుపని యొకయంగము నాల్గవ దినమునఁ బెట్టి గర్భాదాన ఖండ చదివెదరే, ఏమిదానియర్థము? మొదటినుండియున్న యువతీవివాహము నెవరోనిష్కారణముగా నిషేధించి యవాచ్య కష్టములకుఁ బ్రాపైనబాలా వివాహము నాదరించినారుగాని దానియందు దోషమింతైనఁగలదా?

సీ॥ బ్రాహ్మణజాతికే బాలావివాహ
మే దేవుని వలనవిధింపబడయెఁ।
గన్నియయువతిగాఁగలగినంతనె
దోషగరిమఁజెందుటకేమికారణంబు।
పెండ్లినాలవనాఁడు వెలయింపఁబడు
పానుపనునాగమంబునకర్థమేమి।
యెన్నిదేశములనోయెనఁగుఁగా
యువతీవివాముల్చెడిరొకో వారలెల్ల।

తే॥గీ॥ నేమిమాటయెందో యెట్టికాలముననో ।
యెట్టిసంకటములో పుట్టుకతనఁ ।
బఱఁగియుండెఁబోలు బాలావివాహంబు ।
దుఃఖదంబుశాస్త్రదూషితంబు ॥

హేమ—మనయొక్కరమే లోకమున కరుదుగాఁ బుట్టియున్నారమా? అందఱునేల బాలావివాహములనే చేసెదరు ?

జరా—"గతానుగతికో లోకో నలోకః పారమార్థికః" అనుమాటవినమా ?

హేమ—ఇట్లందఱునాచరించు పథమును మనమతిక్రమింప వలయునా ?

జరా—గుణమున్నయెడలఁ గావలసినభంగి సేతుచ్ఛేదమొనర్పనే వలయు. నేఁజెప్పెద వినుము. నాల్గు దినములలో సింహపురికేమా పోయెదను. అందున్నట్టు విన్నవరుఁడు సురూపుఁడుగాను ననుకూలుఁడుగాను నుండి యెక్కువ వరదక్షిణకాశపడకయుండెనా యంగీకరించెద. లేకున్న నేనిట్లె యీకన్యంబెంచెద. పౌఢ యయిన పిదపఁ దగినవాఁడ వళ్యమేతెంచి వివాహ మాడఁగలఁడు. దురాచారసేతుచ్ఛేదనమున కెవఁడైన నొకఁడేర్ప డవలయుఁగదా ? నేనేయిందుకుఁ బూనెద. అప్పుడు వరదక్షిణలకు హారదక్షిణలకు శివదక్షిణలకు శవదక్షిణలకన్నిటికిఁ గుతారమెత్తినట్లగును. కాలక్రమమున గుణాగుణ ములఁబరిశీలించి యందఱునాదరింతురు.

[ప్ర: పతాకుడను తలవరి.]

పతా—అయ్యో ! జరాయువయ్యా ! ఏంటికయ్యా నీవీపొద్దు శీటీవేశె సోటికిరాలేదు ?

జరా—పతాకా ! వృత్తాంతమేమి ?

పతా—పెద్దోళ్లంతా గలిశింద్రి, శీటీలు దీశినూసిరి. రేపుమీయింటిశీటివళ్ళింది, మీదీ వంతు శెప్పిరమ్మనుకొని పెద్దోళ్లు పంపిండారు.

అందరు—హా ! దైవమా ? (అనిమూర్ఛిల్లుదురు).

పతా—అయ్యో ! మిడికేదేల. దైవమా అన్నాలె, భూతమా అన్నాలె, నేనేమోశెప్పిం డాను. మామిందమాల్లె పొయ్యోస్తానయ్యా రేపుమీదివంతు. మీదీవంతు. మీదే వంతు. తప్పాకండి. (నిష్క్రమి).

భవాని—(ముందటికివచ్చి) హా మాంబమ్మ ! ఏమీ వృత్తాంతము? ఎంతెసంతోషముగా మాటలాడుకొనుచున్నవారు, మీవంతన్నమాటకే యిటుశోకింతురేల. వంతేమి ?

హేమ—భవానిదేవీ! మేమేమిచెప్పఁగలము? ఇక్కడికామడ దూరములో బకుఁడను ఘోరరాక్షసుఁడున్నాఁడు. వాఁడుకొన్ని దినములక్రిందట నీయేకచక్రపురి నంతయు జనహీంచేసి భక్షించి పాడుచేయుచుండెను. జనులందరేక మయి వానికిజెప్పుకొని దిన దినమును బండినిండ భక్ష్యాదులును బండికి కట్టిన జీవములను ఇంటికొకమనుష్యుఁడును సమర్పించునట్లు సమయమొనర్చినారు. ఈదినము మాయింటి వంతువచ్చినదఁట. నాథా! మనమేల దుఃఖింపవలయు. ఇదితీఱరానిపని. పతివ్రతలెల్లఁ దమకు సుమంగలీమరణము వచ్చునాయని కోరుచుందురు. నాకింక నీలోకమున నుండు కార్యమే లేదు. ననుజేపట్టినం దుకు వంశమునిలుచుటకొక కొడుకును కన్యాదానపుణ్యము వడయుటకొక బిడ్డను గంటివి. అవశ్యము నేను దానవున కాహారమయ్యెద.

(అనుబంధము 12.)

జరా—అయ్యో! తన్వీ! ఇట్టిచందమునీకుఁదగునా? నీవులేకున్న నేనీచిన్నవాండ్రఁ బాలింపఁజాలువాఁడనా? మాతా పితృలిరువురిలో నొకరు మృతిజెందనే వలయునన్న గొన్నిచోట్లఁదల్లిపోవుటయే మేలగుట నిశ్చయమే, అదిచిన్నతనమున బిడ్డపాపలుకలుగ కుండినప్పటిమాట. బిడ్డలుపుట్టి పెద్దవారైనపిదప వారిపోషణకుఁ దండ్రియేమియు శక్తుఁడుగాఁడు అప్పుడు తండ్రి పోవుటయే మేలు. నీవుయోచింపకుము. నేనే యాయసు రకు నెఱయయ్యెద, కొడుకుబిడ్డలఁబోషించుకొనుచు సుఖముండుము.

(అనుబంధము 13.)

హేమ—నాథా! నీకునమస్కరింతు నీమాటనకుము. వేళకు బిడ్డలకింత కూడుపెట్టఁగలను గాని యాకూడు తెచ్చుశక్తి నాకుగలదా? కూటికిసంపాదనవలదా ననుక్షమింపుము. ఇదినాచేతగానిపని. నేనేపోయెద.

జరా—ప్రాణకాంతా! ఇదిమొఱకుదనమని నేనెంతు. నీకొడుకప్పుడే చదువరియైయు న్నాఁడు, కావలయునన్న నిప్పటినుండి యే సంపాదన కర్తుడుగానుండఁగలఁడు. సంపా దనకెట్లు కొదవగలుగు? నేఁబోవుటయే యుక్తము. కుమారా! నీకీయాడునకే సంసృతి క్లేశము కలిగినందుకు మాత్రము వగచెదను.

(అనుబంధము 14.)

నీవింతశాస్త్రపరిచము వడసితివి కదా? ఇంకఁదర్కశాస్త్రము మానుకొనుము. అదిగో నామిత్రుడు ఆనకాచార్యుఁడు గొప్పశిల్పకారుఁడు. వానియొద్ద నీతెలివికారుమాసము లలో నాశాస్త్రపాండిత్యము వడయఁగలవు. ఎక్కడెక్కడి రాజులును బ్రకృతము

సౌధములఁ, జంద్రశాలల, దేవాలయముల, నధికముగా నిర్మించుచున్నారు. ఆమూలమున నీకుఁబుష్కలధనార్జన మగును. బ్రాహ్మణుఁడనే, అట్టిపని నేఁజేయవలయునాయని సంశయింపకుము. అందువలనఁ బాపమేమియు లేదు. జనులగౌరవనాశనమునకాస్పదమయిన యీమేర్గర్వమువిడువవలయు. నాయాజ్ఞను నియోంచి యావిద్య నేలువుము.

హేమ—నాథా! మఱియు నీమాటమాననే. నీవాయసురునొద్దకుఁబోవు టయుక్తము. చెప్ప నేవలసివచ్చినఁజెప్పెదను. నీకాపదగలిగిన, నేను సహగమనమొనరించుదానఁగాక మనియుందునా? అప్పుడీబుడుతలు మాతాపితృల నిరువురంబోవఁగొట్టుకొన్నవారగుదురే. ఊరక మాతనుమాత్రము పోవఁగొట్టుకొననిమ్ము.

జరా—హా! దేవీ! నీవునాకెంత సంతాపముదెచ్చుట కుంకించితివి.

దీప—జనకా! మాతయాడిన విధానమున నీతిగలదు. నామాటయింతవినుండు నేఁబోయెద నాయసురనొద్దకు.

జరా, హేమ—రామరామ! ఇట్టిదియుంగలదా?

దీప—నామాటసాంతముగావినుఁడు. నేఁబోయెద. నాకుబాహుబలము మెండగుటఁజేసి ఎట్లయిన నాయసురతో యుద్ధమొనరించి, వాని నేలకుం దేఁగలనని ధైర్యముకలదు.

జరా—కుమారా! దీపకా! సామొనరించి సేకరించిన బాహుబలసంపదవలన నిట్టియాహో పురుషిక జనించెఁగాని, యయ్యయో! యీయసురయెక్కడ నీవెక్కడ? అజగజాంతరమే? చూచితివా? తన్వీ! వ్యాయామబలమెట్లనిపించుచున్నది?

దీప—మీరుపూర్తిగా నామాటవినరే. ఒకవేళ నేవానిజయింపలేకపోయి మృతిఁజెందినను, మీకుదక్కవగాదు. మీరిరువురు సుఖమున్న నాయట్టికొడుకుల నెందఱినోపడయవచ్చును. ఒకవేళపుట్టకున్నను, కూతురుగలదుగదా? దౌహిత్రసంతతియే వంశవృద్ధి కావచ్చును. నాకింకడ్డమాడకుఁడు. నేనేపోయెద.

(అనుబంధము 15.)

కుశల—పితరులారా! సోదరా! మీమాటలేవియు యుక్తములుకావు తల్లిమృతిఁజెందిన జనకుఁడన్నట్టు సంసారమే భంగగతిఁజెందు. జనకుఁడుగతించిన నిరువురను బోవఁగొట్టుకొన్నవారమగుదుము. ఇకనీవన్ననో, ఈయీడునకే విద్యాధికుఁడవనిపించుకొని, విత్తార్జనమునకు సిద్ధముగానున్నాఁడవు. నిన్నుఁబోవఁగొట్టుకొని మనపితరులు దౌహిత్రులకు వేకరుచుండవలయునా? వార్ధక్యమున సంరక్షణము లేకుండవలయునా? ఇకనావిషయము యోచింపుఁడు. నేనెట్లును బరులస్వత్వమును. మీయింటనుండఁగలదాననుఁగాను. మఱియొకరింటికేగుటకు మాఱుగా బకునింటికేపోయెద. సంశయింపకనన్నంపుఁడు.

(అనుబంధము 16)

జగా—హా! దైవమా! ఎట్టిగతి తెచ్చితివి? కుమారీ కుమారులారా! అంటినంబాలుగాఱు ముద్దుపాపలమిమ్ము గోలుపోయి మేముమనియుందుమా? పోవలసివచ్చిన మేమాలు మగల మిరువురుముంబోయెదముగాక, మిమ్మంపుదుమా? ఈమాటలాడకుఁడు.

(అనుబంధము 17.)

భవా—బ్రాహ్మణోత్తమా! మీయింటవసించియున్న నాలుగుదినములలోనే మీగుణగణములు గుర్తెఱిఁగి మిక్కిలి కృతపరిచయులమైయున్నారము. మీసంతాపము నేజూడజాల నాకేవురుకొడుకులున్నారు. వారిలోనొకరి నేనంపెద.

జరా—అయ్యో! అయ్యో! అమ్మా! అగునాయీమాట? పూర్వజన్మమున నెట్టిపాపములు చేసియుంటిమో యిప్పుడిట్లనుభవింపుచున్నాము. మాయేకచక్రపురికిని మాకును బకునకును దప్పదు. ఏపాపము నెఱుఁగనిబీదల మిమ్ముంగోలుపుచ్చి రాఁగలజన్మమున నింకెంతనుభవింపవలయునా?

భవా—అయ్యా! సంశయింపకుము. నామాటవాటింపుము.

హేమ—అమ్మా! వారునీకన్నకొడుకులేయగుదురా?

భవా—హేమాంబా! నీవడిగినమాట యర్థముంగ్రహించితి. నూర్గురుకొడుకులున్నను, దల్లికిభారముకాదు. కావున నాకొడుకుచావునకు నేనోడంబడుదునన్న, నేఁగన్నవాఁడాయని నీవుసంశయింపవచ్చును. అమ్మా! నిక్కమువచించెదను. నాకొడుకొక్కఁడు మహాబలిష్ఠుఁడు. బకులు, గరుడులు, క్రౌంచులు వానికొకలెక్కలోనివారుకారు. వాఁడా బకుని నిరభ్యంతరముగ నిర్జించునని నిమ్మికదా పంపెదనంటిని.

జరా—అమ్మా! నీపుణ్యమగు నూరకుండుము. ఆమహాసురుని మానవుఁడు నిర్జించువాఁడా! అదిగాక యీపురివారెల్ల బకునికి దినమొకరముగా మనఃపూర్తిగా సమర్పించుకొనుటకు సమయమొనర్చినారము. పోయినవాఁడెవఁడుగాని యుద్ధమునకుపక్రమించెనా వాఁడు చచ్చుటయట్లుండనిమ్ము ఊరంతయుఁదర్వాత నాయసురనాశమొనరించును. ఆపాపము నాయపకీర్తియు మాకుఁగలుగు.

భవా—అయ్యా! నాకుమారు బాహుసత్త్వము నేనెఱుఁగనా? నీవించుకయు సంశయింపకుము.

జరా—అమ్మా! ఆమాటెత్తకుము. నీవింకొకసారియట్లంటివా నీకునీపుత్రులయానగలదు.

భవా—(స్వ) అయ్యో! ఈబ్రాహ్మణుఁడనర్థకరముగ నానవెట్టెనే.

దీప—(స్వ) ఈపితరుల సమ్మతింపఁజేయుటయే యసాధ్యముగనున్నదే. ఇప్పటికింకొక యుక్తి వెదకెద. (ప్ర) జనకా! నాకొకటితోఁచుచున్నది. మనలోనొక్కరెవరైనఁ

బోవవలయునన్న నింతకష్టముగానున్నది. కాఁపుబండిపై మనము నలువురముంబోవుదము, నలువురును బలిగా నాయసురకు సమర్పించుకొని నాల్గుదినములవఱకు నింకొకరిని బాధింపవలదని చెప్పికొందము. "నదుఃఖం పంచభిస్సహ" యనియున్నదికదా?

జరా—భళిరేకుమారా! ఎంతయుక్తి చెప్పితివి? నీవిద్యయూరకపోవునా?

హేమ—తనయా! మాకెల్లనెంత సంతోషమునించితివి. సుఖముగ మనమెల్లరము మృతులమగుదము.

కుశ—అన్నా! నీయట్టియన్నయుండవలయుఁగదా. ఇదినాకును బరమప్రీతికరము.

(అనుబంధము 18.)

భవా—(స్వ) ఆహా! ఏమీదుఃఖము! వీరునలువురు జావనుద్యుక్తులై యిట్లు వెండ్లిసుతోషమునననుభవింపుచున్నారు.

జరా—అమ్మా! భవానీదేవీ! మాయాపదకై నీకుమారునైనఁ గోల్పోవనిశ్చయించిన నీధీరగుణమునకు మేముకృతజ్ఞులమయితిమి. మాకెవ్వరుబంధువులులేరు. కాఁపు వివిధభక్ష్యాదుల నాయసురకై చేసి మేముకంఠపూర్తిగ భుజింపవలసియున్నది. నీవును నీకుమారులును మాకుఁబఙ్క్తిభోజనమీవలయు. నేనేమి విశేషమైన యాస్తి నార్జించినవాఁడగాను. ఏదోయీయిల్లును మాకుటుంబమునకుఁ జాలినంతవృత్తియును నున్నది. మీరును బీదబ్రాహ్మణులరు. మనఃపూర్తిగ నీధనమాన్యముల మీకొసంగెద. ఈయింటనేయుండి కారుణ్యమున మాయందఱపార లౌకికక్రియలనెఱవేర్చి సుఖముండుఁడు. కాఁపు బరునకు మీవంతువచ్చినప్పుడు నీయిచ్చవచ్చిన కుమారునిబంపెదవఁటలెమ్ము.

సీ॥ పరులకై తెగువనీపట్టినీనెంచినయుపకార
గుణమెంతయొప్పునమ్మ!
యరయనద్భుతమునీకరుణామహత్త్వంబు
సన్నుతింపఁగమాకుశక్యమమ్మ॥
కాఁపునీసుతులతోఁనేపారమాయింటనోగిపఙ్క్తి
భోజనంబొసగుమమ్మ!
నాస్వత్వమెల్లనీనందనులంగీ
కరింపవారలకుబోధింపవమ్మ॥

తే॥గీ॥ ఈగృహంబునీయిల్లుగానెంచవమ్మ।
యొనరఁబుత్రులతోనిం దేయుండుమమ్మ।
నెమ్మిఁగడమాటయింతమన్నింపుమమ్మ।
మాకుసద్గతిఁగలిగించిమనుపుమమ్మ॥

భవా—(స్వ) హా! దుఃఖము. (ప్ర) బ్రాహ్మణా! మీద్రవ్యము నాకొడుకులాశింపరు నీయిచ్చవచ్చిన ధర్మకార్యముల కొసంగుము.

జరా—ఇదియేనాయిచ్చవచ్చిన ధర్మకార్యము. నీకొడుకులురానిమ్ము.

వెలుపల ప్ర: పాండవులు బ్రాహ్మణవేషమున.

“రామచంద్రాయనమః” యనుచు

భవా—(వెలుపలకువచ్చి కుమారుల నూరకుండమని సైగచేసి) కుమారులారా! ఆవైపునకుఁ బోవుదముకండు. చిత్రచరిత్రనంతయువచించెద.

(యవనికపడును).

—:0:—

ద్వితీయాఙ్కము_తృతీయరంగము.

(బకునివిడిదికిఁబోవుమార్గము.)

[ప్ర: (భక్ష్యములఁబండితో) దీపఁకుడు]

దీప—(బండిపైఁబోవుచు) ఇక్కడికిసంతోషమయ్యె. మావారుభక్ష్యభోజ్యములన్నియుఁ జేసిరి. అందఱమును భుజించితిమి. అపరాహ్ణము మీఱకుండ నసురఁజేరవలయునని సమయమఁట. మధ్యాహ్నమువఱకు దైవధ్యానమునకై తలిదండ్రులు దేవునింట సమాధిలోఁగూర్చుండిరి. ఇంతేచాలునని నాచెలియలిని మఱఁగించి యాబండిఁదోలుకొని వచ్చితి. మధ్యాహ్నమగుటకుముందె యసురయొద్దకుఁబోయెద. వానింజంపగఁలిగెనా సంతోషమయ్యె.

(అనుబంధము 19.)

నేజచ్చితినా యదియు మేలయ్యె. ఎంతచెప్పినను మావారు వినకుండిరి. నేనువచ్చుట కొప్పకుండిరి. కావున నిట్లొనర్పవలసివచ్చె. నాభాగ్యమెట్లున్నదో చూతము. అయిన మాయయ్య యనుటలో, నేమృతుఁడనైతినేని యాయసుర సమయభంగముగా యుద్ధ మాడినందు కూరంతయుఁ బాడుచేయఁగలఁడని నుడివె. ముందుమాటకు దైవమున్నాఁడు. అయసురతోడ తొలుత నే, నాయుద్ధమితరప్రేరితము కాదనియు అందుకు నేమాత్ర ముత్తరవాదిననియు గట్టిగావచించెద. పిదప వానియిష్టము. (బండితోలుకొనిపోవును).

[ప్ర: శ్రీకంఠుడు (భీముడు).]

శ్రీక—ఆహా! నే నెంచినట్లేయయినది. మాతల్లి యాబ్రాహ్మణకుమారుని ధీరవాక్యముల నాశ్చర్యకరముగనుడివె. పదునైదేఁడులవాఁడుతానఁట, మహాసురుని సంహరించువాఁడఁట. ఇట్టిధీరులొక నూర్గురున్న నెంతదేశమునైన సాధింపవచ్చు. పైమాట కందు ఋంబోవుదమని తల్లిదండ్రులనూరార్చి వారు దైవధ్యాన మొనరించుచుండ వారిని కన్నొఱఁగి తా నసహాయుఁడై భక్ష్యముల శకటముందోలితెచ్చెఁగా! ఇదేక్రొత్తబండి జాడయగుపడియె.

(లోపల దీపకుఁడదలించును).

శ్రీక—అదిగో పశువుల నదలించుధ్వని వినఁబడియె. (పోయి ముందుపోవుచున్నబండిని కలిసికొని) అయ్యా! దీపకావధానీ! మీతలిదండ్రులతో నేమియుజెప్పకయే యిక్కడికి వచ్చితివే.

దీప—శ్రీకంఠశాస్త్రులు చూచితిరా, నాయుక్తి బాగుగానున్నదా? నేఁజెప్పియుండిన మావారు నన్నువిడుచుచుండలేదు.

శ్రీక—పోని! ఇప్పుడేమాయె. నీవువెనుకకుబొమ్ము, నేనీబండిపైఁబోయెద.

దీప—సరె మంచిపనియాయె. మీయమ్మచెప్పియుండవలయునే, ఆపాపము మాకెందుకు.

శ్రీక—మీకేమియుఁ బాపమురాకుండ నేఁగాపాడఁగలను. అయసురను జించి చెండాడి వత్తు లెమ్ము.

దీప—నేనును వానినట్లొనర్పనే పోవుచున్నాను.

శ్రీక—అయ్యా! నీధైర్యమునకు మెచ్చితి. అయినను నిది సాహసకార్యమొక్కటియే కాక ప్రయోజనకారికాదు. పోనీ! అయసుర నాకంటె బలిష్ఠుడుగా నుండవచ్చునని యెంచెదవా?

దీప—నీకంటె బలిష్ఠుఁడుగానే యుండవచ్చును.

శ్రీక—నాకంటె నీవు బలిష్ఠుఁడవనియెంచితివా?

దీప—ఏమో తెలియదు.

శ్రీక—నీచేతులనిట్లిమ్మా (రెండు చేతులఁబట్టి) ఇదివిడిపించుకొనుము.

దీప—(చేతగాదు).

శ్రీక—పోనీ! యిప్పుడైనవిడిపించుకొనుము. (పండఁబెట్టి కాలు సేతుల నొక్కచేతఁబట్టును)

దీప—(విడిపించుకొనలేకపోయి) అయ్యో! నీశక్తి నాశక్తికంటే మిక్కిలి యెక్కువ.

శ్రీక—అయిన నీవురాక్షసునితో నెట్లుకొట్టులాడెదవు.

దీప—ఏమో నాగతికొలఁదిబోయెదను.

శ్రీక—నీకుదెలియదు, లెమ్మా రక యింటికిఁపొమ్ము. నేఁబోయెద.

దీప—అదియెన్నటికిని గాఁజాలదు. నేఁబోవ నేవలయు.

శ్రీక—అట్లయిన నీతో సాంత్వనవాక్యములు పనికిరావు. (అని త్రాటదీపకునిఁగట్టి యొక చెట్టుఁనొద్దకుఁగొనిపోవ).

దీప—అయ్యో! నీపుణ్యము విడువుము. నీవునురమ్ము నేనునువచ్చెదను. అయ్యో! అయ్యో! (అని అఱచుచుండ మరుగున చెట్టునకుకట్టి బండితో ముందరికివచ్చును.)

(వెనుక యవనికనెత్త బర్వతారణ్యమున బకుని విడిదికనుపించును).

శ్రీక—(బండిదిగి) అబ్బ! అదియేకాఁబోలు నాకష్టాసురు నికేతనము. ఏమిశవ దుర్గంధము కలిగియున్నది. అయ్యోడేకు నేఁ బోవలేను. కావలసి యున్న వాఁడేయిక్కడికిరానీ. ఈభక్ష్యములు నాకు వారియింటఁదినినవి తనివితీఱలేదు (అని భుజింపసాగును). (లోపల గొప్పధ్వని) అదియా! దురాత్ముని ధ్వని. అఱవనీ (తినుచుండును). (లోపల "ఏలరా యింకనురాలేదు" అని గొప్పధ్వని) వచ్చియున్నాను, వచ్చియున్నాను (అని మిక్కిలి గట్టిగానఱచును).

[ప్రః బకుఁడు.]

బక—ఓరీ! దుర్మార్గా! నాయాహారము దినునంతదొమ్మ నీకుగలిగెనా?

శ్రీక—కొంచము తట్టుకొనుము శేషమింతయున్నది.

బక—రారా యీవలికి (గుద్దును).

శ్రీక—నిలుము, నిలుము. (అని తినును).

బకు—(తాడనమొనర్చును) నే నెవఁడ నెఱుఁగుదువా?

శ్రీక—(భుక్తిముగించి యీవలకువచ్చి) ఇంకఁగావలసినంత మాటలాడుము).

(అనుబంధము 20.)

బకు—ఏవఁడవురా నీవు!

శ్రీక—శ్రీకంఠశాస్త్రిగారు.

బక—(కాలదన్ని) శ్రీకంఠశాస్త్రిగాడో, నేనెవడ నెఱుగుదువా.

శ్రీక—కాలమాసన్నమైన బకరాక్షసుడవు.

బక—నాకాలమాసన్నమా? ఎవరురా నిన్నంపినది?

శ్రీక—నీయమ్మ మిండలలో గొందఱు.

బక—అహా! ఏకచక్రపురివారికింత పొగరుగలిగెనా. ఇంకవారిగతి యేమౌనో ఎఱుఁగఁ గలరు.

శ్రీక—ఎఱిగియే యున్నారు.

బక—ఏమెఱిఁగియున్నారు.

శ్రీక—ఈనాటినుండి తమపురము నిష్కంటకమాయెననియుఁ, జల్లగనిద్రవోవచ్చుననియు.

బక—ఆహా! దురాత్మ! ఇట్లుమాటలాడెదవా (అని పట్టును).

శ్రీక, బక } (పిడిగుద్దులతో యుద్ధమాడి కలబడి బకుని శ్రీకంఠుఁడీడ్చుకొనిపోవును).

[ప్ర: జరాయువు, కుశల, దీపకుడు, హేమాంబ.]

అందరు—బకనిగ్రహారి! ఆబ్రాహ్మణునివలదు, వలదు, మమ్మెల్ల భుజియింపుము.

శ్రీక, బక } (మరల రంగమునకువచ్చి గుంజులాడి బకుని శ్రీకంఠుడు క్రిందఁబడవైచి పైనగూర్చుండి సంహరించి ముద్దచేయును).

అందరు—శ్రీకంఠశాస్త్రీ నీకుమంగళమగుగాక. రక్షింకంబోవుదము. మాఁయూరు నిష్కంటకము గావించి పుణ్యముఁగట్టుగొంటివి. నీయుపకారభారమెయ్యె. బ్రాహ్మణా! ఇంతబలము నీకెక్కడఁగలిగె. నీవేమో మహాఁయంశపురుషుఁడవు. దీపకా! నీవు వూరికి శీఘ్రముఁగఁబోయి మంగళవాద్య పురస్సరముగఁ నూరివారినిరప్పుము.

దీప—పోయి మంగళవాద్యములతో నందరిని పిలుచుకొనివచ్చి యదుర్రైఁ యందఱు శ్రీకంఠు కంఠమునఁ బుష్పమాలికవేయుదురు. కరతాళధ్వనులుచేయుదురు.

(అనుబంధము 21.)

—: ద్వితీయాఙ్కముసమాప్తము. :—

శ్రీ

పాంచాలీస్వయంవరము.

తృతీయాంకము—ప్రథమరంగము.

గంగానదీతీర అరణ్యము.

[ప్ర: బహుస్త్రీలతో వినోదములాడుచు అంగారపర్ణుఁడు.]

(అనుబంధము 22, 23.)

(తరువాత ప్ర: పాండవులు, దశరూపుఁడు, అంగారపర్ణుని భటుఁడు వారినడ్డగించును.)

అర్జు—భటాగ్రణీ! ఇదేల మమ్మునడ్డగించెదవు.

భట—గంధర్వరాజుగారగు నంగారపర్ణులు స్త్రీసంఘముతోఁ గ్రీడయొనర్చుచున్నారు. రాఁగూడదిక్కడికి.

అర్జు—ఈక్రీడ యెంతసేపుండును?

భట—ఇంతప్రసంగము మీకెందుకు? తెల్లవాఱువఱకు నుండినను నుండినదే.

అర్జు—ఈనదిదాటిపోవుటకు మార్గాంతరములేదే. ఉదయమువఱకు మేమిందేయుండవలయునా?

భట—కావలసియున్నఁ బడియుండవలయు. లేకున్న వెనుకకుఁబోవవలయు. ఎవరికొఱకు?

అర్జు—భటసత్తమా! ఈనది యంగారపర్ణుని స్వత్వమా.

భట—అదిగో ఇదియధికప్రసంగము. ఊరకావలఁబొమ్ము. మాటాడకుము.

శ్రీక—అదియే యధికప్రసంగమయిన, దీనికేమందువు? (అని మెడఁబట్టిత్రోయును).

భట—(మూడుమాఱు పొరలి క్రిందబడిలేచి) హా! రాజేంద్రా! కాపాడుము. కాపాడుము.

అంగా—(ముందటికివచ్చి) ఎవఁడురాయిక్కడని మాక్రీడకభ్యంతర మొనర్పవచ్చినవాఁడు.

భట—అయ్యా! మీవిధేయసేవకుఁడు.

అంగా—ఓరీ! సంజయా! నీవా ఇట్లేటికిఁబడియున్నావు?

భట—దేవా! కొందఱుబ్రాహ్మణులును నొకవిధవయు వనమునఁబ్రవేశమొనరింప నుద్యమింపఁగా మీయాజ్ఞ వారికిఁజెప్పితిని. వారుమిక్కిలి యాగ్రహించి యీవనము నదియు మీయంగారపర్ణుని యబ్బగంటా—తాతగంటా యని మాటలాడి, విజృంభించి వారిలోనొక డున్నపోతువంటివాఁడువచ్చి నన్న న్యాయముగఁజంపెను. అయ్యో! అయ్యో!

అంగా—ఎవఁడురా యాబ్రాహ్మణుఁడు. తనబ్రాహ్మణ్యము తన్నుఁగాపాడఁగలదని నమ్మియున్నవాఁడు కాఁబోలు. వానికి బుద్ధిగఱపెద. ఇదెవచ్చెద (లోనికిఁబోయి యుడుపులుధరించివచ్చి) ఓరీ! బ్రాహ్మణహతకులారా! మీకింతకావరమా! నాభటు నెవఁడురా మోదియున్నవాఁడు. వాని ప్రాణములపై నంత నిరాశయా? శ్రాద్ధపుతిండ్లఁదిని కండ్లక్రొవ్వు హెచ్చినదా? అంగారపర్ణుఁడన్న నింత తెలియకపోయెనా?

(అనుబంధము 24)

అర్జు—నీవంగారపర్ణుఁడవైతివి. జలపర్ణుఁడవైతివి. అహంకారపుమాటల ప్రేలకుము. మాటల మిగిలిరానిచ్చితివేని నీకన్నులనున్నక్రొవ్వు దిగుననుకొనుము.

అంగా—దురాత్మా! నీవుబ్రాహ్మణుఁడవని నేఁబూజింతునని యెంచితివా? యీపోఁగరు కూతలకు కొనుమిదియే నీకుశిక్ష. (అనిచెంపకు వేయఁబోవ).

అర్జు—(తప్పించుకొని) అదిగాదు చూడవలయునది. ఇదిగోయిది (చంపకొట్టెను).

అంగా—దుర్మతీ! అయిన నిలువుము. (అని ధనవు చేబట్టి యుద్ధమునకు ప్రారంభించును).

(ఇరువురు ఘోరయుద్ధమాడెదరు).

అంగా—ఔరా! ఏమాశ్చర్యమిది? బ్రాహ్మణుఁడిట్టి విలుకాఁడుండునని యెఱుఁగ.

తే॥గీ॥ సురలలోశూరులౌ మహాసురులలోన।
నురుమహాసురవరులలోనున్నయట్టి।
కడిఁదివిలుకాండ్రపెక్కండ్రఁగాంచినాఁడ।
నిట్టియద్భుతకాండీరు నెందుఁగాన॥

వీఁడుసామాన్యుఁడుకాఁడు. యీఇంద్రాస్త్రము పూని వైచెద. (వేయును).

అర్జు—వీఁడింద్రాస్త్రమువైచె. ఈ ఐంద్రబాణము రుచి నింతచూపెద.

అంగా—భళిరే! ఇతఁడు పరశురాముఁడా, లేక ద్రోణుఁడా, లేక రాజఋషియగు భీష్ముఁడా, వయస్సంతలేదే. వీరుతప్ప నిట్టియస్త్రనైపుణి యితరులఁకుండునా? ఇఁక బ్రహ్మాస్త్రమునే యను సంధింపవలయు.

అర్జు—ఇతఁడసామాన్యాస్త్రలాఘవము గలవాఁడుగానున్నాఁడు. అదిగో! బ్రహ్మాస్త్రమో, యేదో యితరఁ దివ్యాస్త్రముఁ బూనునట్లున్నది. ఇంకఁదడయరాదు. ఈయాగ్నేయాస్త్రమున వానిదహించెద. (వేయును).

అంగా—(మూర్ఛిల్లును).

అర్జు—శ్రీకంతా! వీనినెత్తుకొనిరమ్ము. మనయన్న శతానందునొద్దకు గొనిపోదము.

శ్రీక—(యెత్తుకొనివచ్చి) అన్నా! ధర్మతనయా! ఆఁ—శతానందా! నీకీయంగారపర్ణుఁడొక కానుకగానుండ నీతమ్ముఁడర్పించుచున్నాఁడు.

అంగా—(స్వ) ఆహా! ఏమిది! "ధర్మతనయా" యనిరే. అట్లయినఁ నతఁడర్జునుఁడుగానే యుండవలయు. అయిన లక్కయింటవారు దహింపఁబడరో? ఎంతసుదినము నేఁడు!

శతా—అంగారపర్ణా! బ్రాహ్మణులను నీవవమానోక్తులాడఁజనునా? అయ్యా! దైవము సృజించి యందఱకును స్వత్వముగానిచ్చిన నదిని బ్రాహ్మణులఁ బ్రవేశపెట్టనీయక నీవుతప్పొనర్చితివి.

అంగా—రాజేంద్రా! మీరు బ్రాహ్మణులరని యేలదాఁచెదరు. నీతమ్ముఁడు భీమసేనుఁడు "ధర్మతనయా"! అని నినుసంబోధనమొనర్చి యింతలోననే త్రిప్పుకొనిరె. మీ వృత్తాంతమంతయు విదితమయ్యె. మీయశము మాగంధర్వలోకమునను నిండియున్నది. అట్టిమీరు లాక్షాగృహమున హతులైతిరని వినుటకు నపారదుఃఖము మాకెల్లఁగలిగి యుండె. మీయట్టివారి కట్టిదుర్మరణము కలుఁగనేరదని మమబోంట్లందఱు ననుకొంటిమి. అదియేనిక్కమయ్యె. ఇప్పుడు నను నిర్జించినవాఁడర్జునుఁడగుట యెఱుఁగనయ్యె. సమానుఁడగు వానితో యుద్ధములభించినందుకు సంతసించితి. జితుఁడనైతినని యించుకయుఁ జింతింపను.

సీ॥ సరిగానమన్ననాశక్తి నీయనుజుండుమాయుంచుటకుఁ
జింతసేయనయ్య!
యరిదివిలాకఁడైన యర్జునుతోఁబోరుటనాకుఁగీర్తి
యుంచెంతునయ్య!

కనుగానకున్న నాగర్వంబుమాన్పుటహితమంచుమదిని
నూహింతునయ్య।
తారతమ్యముమాని తలరిన నాకిట్టిశిక్షమేలంచు
యోచింతునయ్య।

చెలఁగినానామమింకఁద్యజంతునయ్య।
యెంచి చిత్రరథాఖ్య వహింతునయ్య।
యోపిసౌశీల్యమే మదినుంతునయ్య।
మీకు మిత్రుఁడనై యింకమింతునయ్య॥

నన్నీయర్జునుఁడు నిర్జించెనని యించుకయుఁ జింతింపనని మున్నేయంటిఁగదా? జనమునఁ గ్రీడించుచున్నందునఁ బ్రమత్తతతో మీయట్టివారి నన్నిమాటలాడి నాకాశిక్షతగినదే. అట్లాడి మఱియు నదే యంగారపర్ణ నామంబుధరించియే కోప. ఆగ్నేయబాణమున దగ్ధుడనైయున్నందునఁ జిత్రరథనామంబింక గ్రహించి న. అర్జునా! నీవునాకు సఖుడుగానుండవలయు.

ఆనతిమ్ము పోయివచ్చెద. (నిష్క్ర)

కంతా! ఎప్పటికైనను నీవలననే గుట్టుబయలుపడుట. ధర్మతనయాయని యంగారపర్ణుఁ డెఱుఁగునట్లు నర్చితివి.

కా! సంతోషమున జ్ఞాపకముమరచితి. ఇందునకేమివచ్చెను.

కా। ఇంకేలగుట్టు. సుయోధనునకు యువరాజ్యమగువఱకే కదా మీరు గూఢభంగి నెంచినది. ఇప్పుడింకేమి సంశయము. వానికి యౌవ్వరాజ్యమువచ్చి దాదాపున మాసములు కావచ్చె.

శరూపా! కానిమ్మేమియవసరము. ఈదివ్యదేశము లెన్నఁడు చూడవలయు. పవద్గిరి దర్శించి దివ్యక్షేత్రములఁబూజించినంతనే యీబ్రాహ్మణవేషముల మాను

నే నిట్లే యిప్పుడేపోయి మీవృత్తాంతమును, మీరుయుద్ధమునకు రానున్నవృత్తాం హస్తిపురిలోఁబ్రకటించి యల్లకల్లోలము చేయుదునా?

లదు. దివ్యదేశయాత్ర ముగియనిమ్ము. తర్వాతఁ జూచుకొందము. నీవును మావెంట

గ్యము. (అందరు నిష్క్ర).

—:0:—

తృతీయాంకము-ద్వితీయరంగము.

—:o:—

పాంచాలపురివీథి కుమ్మరియిల్లు.

[కుమ్మరి యిద్దరుభార్యలు పారె త్రిప్పుచుందురు.]

1వ భార్య—సూడి సూడి సారెసక్కగదిరగలేదు. సక్కబెట్టు.

2వ భార్య—నీవుసరిగ్గా తిప్పేగదా. సొట్టి సొట్టి తిప్పే సరిగ్గా యెట్లాతిరిగినీ.

1వ భార్య—వోశెబడవా. మన్నిక్కడెయ్యి. తగ్గిపాయ. మాటలుమాత్రం ఆడుతావు.

2వ భార్య—వోముండా! నీవెవరే నన్నసేకి. నేసేయను. నువ్వేసేసుకో. (అని కోపముతో దూరమునుండును).

ప్రః గుండప్ప.

గుండప్ప—(స్వ) యోహో యిద్దరు కొట్లాడినట్లుండాది. ఇద్దరుకలిసి నాపని పాడుసేస్తిరి. యెవరు సెయ్యాలె? మీ అబ్బ

2వ భార్య—వయ్యా! సూడె. ఇదినాకుపనిసెప్తాది. తాను సేయలేక.

1వ భార్య—ఇదిసూడు. పనిసేయక కూకోని పనిపాడు సేసింది. నువ్వుయేమి అనవు. దీనికి దిమాకు.

2వ భార్య—యింకోసారిఅంటె సెప్పెత్తికొడ్తా.

1వ భార్య—ఓయమ్మల్లాల యంతదిమాకురా దీనికి. మొగుడొచ్చాలకి మిడిసిపడ్తాది. సూతాము యవరడ్డమువస్తారో (అని పొరకతో గొట్టును).

2వ భార్య—ఓనాసయితే, నీకెంతపొగరే. వయ్యా! సూడే దీన్ని సావమొత్తు.

(గుండప్ప ఏమియుననలేక దిక్కులు చూచుచుండును).

నాబట్టా! నీవుదిమాకు నామీద పీతి—పీతియనేది ఇదేవా? సూడినాయేటు (అని 1వ భార్యను పొరక చేటతో పలుమారు కొట్టుచుండును).

గుండప్ప—తాలరె-తాలరె-సాలునులె-సాలునులె (అని విడపింపబోవ, వారిద్దరు వానిని మొత్తుదురు).

1వ భార్య—యేమి సాల్లేఅంటె. నాయం తీర్చమంటె శాతగాక సచ్చిండాడు. మేమే కరిసేసుకొంటాముపో (అని యిరువురును మన్ననలుఅడిగికొని సమాధానమగుదురు).

గుండప్ప—వవ్వా! (అనినవ్వి) ఇదిమంచితమాస. ఇంకనాపాణానికే వస్తాది.

(అనుబంధము 25.)

గుండప్ప—పోయిందిపోన్లే. ఏమె! మనవూర్లో రాజుబిడ్డ కిట్టమ్మ సాయమ్మరము సాగిండాది. యెక్కడముంటో రాజులు, గొప్పోళ్లు వచ్చిండారు. దిగేకి సోటు లేనేలేదు.

యిద్దరు—వయ్యా! మనముపోదామే సొగ్సు సేసుకొని. మాకుసీరలు సొమ్ములుయీవె.

కొమారుడు—నాయన్నా! నేవస్తానే; నాకు మోటారుబండి యిప్పించె.

గుండప్ప—యివన్ని యాడత్యావలె. కాసులె. బువ్వకులె.

(అబంధము 26.)

[ప్ర: పాండవులు, గుంతి, దశరూపుడు]

దశ—(స్వ) ఈపురిలో గృష్ణాస్వయంవరమఁట. ఎక్కడెక్కడిరాజులు వచ్చినిండి యున్నారు. కూర్చుండుటకైనఁజోటుచిక్కదు. అదే కుమ్మరియింటమాత్ర మున్నట్టిన్నది. పోవుదము (పోయి).

శతా—అయ్యా! మాకింత చోటునిత్తువా?

కుమ్మ—అయ్యో! యాడుందయ్యాసోటు? మహామహావాళ్లే అల్లాడిపోయినారు. అదిగాక మేముకుమ్మరోళ్లము. మీరు బ్యాహ్మలు. ఈలోగా బ్యాహ్మలు వక్కరితోనూ కలరే.

శతా—అయ్యా! నిజమే. బ్రాహ్మణులు కొంచ మితరవర్ణములవారి నీలోపల దూరపు చూపు చూడనుఁ బ్రారంభించినారని వింటిమి. అదియెక్కడనో యేరాజ్యముననో. అట్లుచేయుట దేశమునకే యక్షేమము. మేమట్టివారముకాము. ఇంత వండుకొనను బండుకొనను జోటుమాత్రమిచ్చిన నొకనాఁడుండి పోయెదము.

కుమ్మ—వసే! ఈ బాపినోల్లకు సోటిత్తాము. ఆదొడ్లో సిద్దంసేసీవే?

భార్య—యాడుండాది దొడ్లోసోటు. జంగమయ్య యీసందెకొచ్చెల్యా. వాల్లక్యాడ సోటుసూపాలె.

కుమ్మ—వున్నంతలోనే సూసుకొందాము, పో అక్కడుండే కుండలు తీపో.

భార్య—నువ్వేపో, నేనుయిక్కడ సూసుకుంటా.

కుమ్మ—సూస్తివే. నీకు దిమాకు తన్నులుపడుతావుండాలె. పోతావా లేదా?

భార్య—(గొణుగుకొనుచు లోపలికిబోవును).

(పాండవులు లోపలఁబ్రవేశించి కూరుచుందురు).

కుమ్మ—ఎక్కణ్ణించి వచ్చిండారయ్యా మీరు ?

శతా—అయ్యా ! మాది బహుదూరదేశము. పర్వతానకు బోవుచున్నాము. అయ్యా ! నీపేరేమి ?

కుమ్మ—అయ్యా ! నాపేరు గుండప్ప (నమస్కరించును).

శతా—గుండప్పా ! యీయూరిలో నింతసమ్మర్దమున్నదే. ఏమివిశేషము ?

గుండప్ప—అయ్యా ! మారాజోల్లపిల్ల కిట్టమ్మకు సాయమ్మరం సాగింది. ఎక్కడెక్కడ ముంటోజనాలు వచ్చిండారు. అయ్యయ్యో రాజోళ్ళంటా, యెయ్యింటికి వచ్చిండారు, యెక్కడసోటులేకుండావుంది.

శ్రీక—ఏయేరాజులు వచ్చియున్నారు. నీవేమయిన నెఱుంగుదువా ?

గుండప్ప—అయ్యో ! అయ్యో ! ఆబడ్డీకొడుకులపేళ్ళు యెవరికితెల్సు.

శ్రీక—హస్తినావతినుండి దుర్యోధనుఁడు మొదలైనవారు వచ్చియున్నారా ?

గుండప్ప—ఎవరోనయ్యా—వకరనిచెప్పేదా, ఎందరోవచ్చిండారు. వకవూరుముంటి నూరు మంది వచ్చిండారంట మరియొకవూరిముంటి నలబైమంది వచ్చిండారట. అయ్యా ! నాకుపొద్దౌతాది నేనుపోతాను, కొంచము వుశారుగామాత్రం వుండండి, మీకు యిల్లు పట్టేకితెలుసునా ?

శ్రీక—ఏమీ ! యిల్లుకట్టుటకా ?

గుండప్ప—కాదయ్యా యిల్లు. యిల్లు పట్టేది ?

శ్రీక—యిల్లెట్లుపట్టవలయు ?

ఉపేంద్ర—గుండప్పా నీవనుట విల్లా—ధనువు ? (సౌంజ్ఞ్యచేయును).

గుండప్ప—అదే. అదే.

ఉపేంద్ర—ఏలడిగెదవు ?

గుండప్ప—మఱియేణ్ణుంటో వచ్చిండేరాజు కయ్యాల్కి తయారై వచ్చిండాడంట, కిట్టమ్మ తన్ను శేస్కోకుంటే లడాయికే వుంకించి వూరంతా దోసుకోపోతాడంట. మాతలారి పెద్ద సాటించిండాడు. వూరంతా యిల్లు అమ్ములు సిద్ధంగావుండాయి కావల్సినోల్లకంతా రాజోడే యిండ్లు యిస్తాడు. మాయింటికి నాలుగైదు వచ్చిండావి.

ఉపేంద్ర—ఉండనిమ్ము. అంతకువచ్చినప్పుడు మాకును విండ్లిత్తువఁటలెమ్ము.

(లోపల వయ్యాయని ధ్వని).

గుండప్ప—ఇదిగో వస్తానే. అయ్యా పొయ్యొస్తా. బద్రంగావుండండి.

(నిష్క్రమి).

శతా—మిక్కిలి సంరంభమున్నట్లున్నది. ఎవరుందు రాయుద్ధకాంక్షులు ?

శ్రీక—మనదాయాదిరండాపుత్రులే యుండవలయు? ఇంకెవరు? అన్నా! మనమును ఆపు స్వయంవరగృహమునకుఁబోవుదము. ద్రుపదపుత్రి యెవరిని వరించునో చూతము. యుద్ధము తటస్థించెనా మనమును యుద్ధమాడి యాకన్నియ నంగ్రహించి నీకువివాహ మొనర్చెదము.

శతా—కుమారా! నాకువివాహ మొకటియే యిప్పుడుకొదువ.

శ్రీక—అదేల కారాదు?

శతా—తమ్ముఁడా! నీవౌచిత్య మెఱుఁగక మాటలాడెదవే. ఇపుడు మనమున్న స్థితిలో రాజ్యమా? ఇల్లా? వాకిలియా? భార్యనుగట్టుకొని యెందుండవలయు?

శ్రీక—ఏల? ద్రుపదునికేమి దారిద్ర్యమా? కొన్నాళ్లు వానియింటనేయుంటిమి.

శతా—స్త్రీవిత్తోపజీవులఁగమ్మంటివా? ఆమాటనుడుము. మనముద్దేశించినయాత్ర జరిపి హస్తిపురికిఁబోయి మనకురాఁదగిన స్వత్వము పుచ్చుకొని పిదప వివాహయోచన చేయుదము.

శ్రీక—(గొణుగును)

శతా—తమ్ములారా! మనమెల్లరము నలసియుండుటచేఁ దొలుతనే రెండుదినములిందే యుండవలయునని యెంచియుంటి. ఇపుడో ఎవరో యధర్మభంగి పౌరుల గజబిజి యొనర్పనున్నారని వినినందున మనమును దగినసాహాయ్య మొనర్పవలయునని యిప్పుడే యుద్దేశించి స్వయంవర మహోత్సవము నెఱవేఱువఱకు నిందేయుండఁ దలంపుగంటి. అయిన నొక్కమాట మీరు నాకొసంగవలయు. మీరెవ్వరుగాని నన్నడుగక స్వయంవర గృహమునకుఁబోరాదు. ఇందుకొప్పితిరా యిందుందము. కాకున్న నేఁడేభోజనము పిదప వెడలి పోవుదము.

ఉపేంద్ర—అన్నా! నీయిచ్ఛకు వ్యతిరేకమున్నదా? అవశ్యమట్లే పోకయుండెదము.

శతా—శ్రీకంఠా! నీవును వచమీవలయు.

శ్రీక—ఒకవేళ స్వయంవరగృహములోనే కలహముజరిగిన మనమేల పోరాదు?

శతా—అపుడందఱుమును బోవుదముగదా.

శ్రీక—అదిజఱుగునా లేదా తెలుసుకొనుటకై యందేపోయియుండి వినోదములైన నేల చూడరాదు?

శతా—అనుజా! అక్కడికి దుర్యోధనాదులు వచ్చియుందురనుట నిక్కము మనముపోయిన వారివలన గుఱుతింపఁబడుదుమనుట యింతకంటెనిక్కము. వారిఁజూచినంతనే మనకుఁ గ్రోధము పెఱుఁగుననుట మఱింతనిక్కము. అప్పుడు నిక్కముగా స్వయంవరగృహము కదనరంగము కాఁగలదు. అటులౌట మనముందుకార్యములకు విఘాతము.

సీ॥ అచ్చోటికి సుయోధనాదులు తప్పక చనుదెంచురనుట
నిశ్చయముగాదె।
మనమందుఁబోయిన మమువారుగుఱుతించు సరణిమఱింత
నిశ్చయముగాదె।
మఱి వారిగన్నంత మనకుఁగోపముగల్గుచందమింకింత
నిశ్చయముగాదె।
వారు మనము చూడ ఘోరయుద్ధమవుటభయమంతకంటె
నిశ్చయముగాదె।

తే॥గీ॥ అప్పుడేమానొతలఁప రేయసమయమున।
ఘనస్వయంవరగృహమెల్లఁగదనరంగ।
మౌచునల్లోలకల్లోలమగునుగాదె।
యదిహింతబొనెతలపోయుఁడనుజులార॥

శ్రీక—ముఖ్యము దుర్యోధను నాయువుదొడ్డది. వానికి బ్రహ్మయిచ్చిన యాయువుగాదు. నీవిచ్చినది. అయినను గానిమ్ము. నీయిష్టము.

ఉపే— (అనుబంధము 26)

శ్రీక—(కోపమున నిష్క్రమి).
శతా—వీఁడింతైనఁదెలిసినవాఁడుకాఁడు. వీనిఁగాపాడుకొనుట ప్రయాసముగానున్నది.
ఉపే—ఏమిచేయవచ్చునన్నా! అంతదౌరాత్మ్యమొనర్చినవారి శిక్షింపకూరకుండ వలయు నన్న మనస్సు తిరుగఁబడుచున్నది.

సీ॥ గరమున జలమున నురగంబులను జంప నుంకించుటకు
నోర్చియుండ లేదె।
యుండినవాడుమ మ్ముడికింప నాకర్ణనంగరాజుగఁజేసి పొంగలేదె।

పొంగనిమ్మనియోర్చి పోవనిచ్చిన మమ్ముఁబోరిఁబోరి
హింసింపఁబూనలేదె।
పూనుటకాక యాపురిమముఁ గాల్పఁ బేర్చినలక్క
యిల్లునిర్మింపలేదె।

తే॥గీ॥ అగ్రజా యానృశంసు నేమనఁగవచ్చు।
నూరకేవానిదుష్కృతికోర్చియోర్చి।
వేసరితిమిట్లెయే వేళగాసికోర్చి।
యుండవలెనన్న మనసెట్టులొప్పఁజెపుమ॥

శతా—నిక్కమయ్యా! దేశకాలములు విచారింపవలదా? ఒక్కరినొక్కరు శిక్షించువారా దైవము శిక్షింపవలయుఁగాక. (యవనికపడును).

—: తృతీయాఙ్కము సమాప్తము :—

శ్రీ

పాంచాలీస్వయంవరము.

—: o :—

చతుర్థాఙ్కము-ప్రథమరంగము.

(ద్రుపదు నంతఃపురము)

[ప్ర: ద్రుపదుఁడు, మంత్రి, సేవకుఁడు, గుడ్డలమూటలతో]

ద్రుప—మంత్రీ! ఇది యేమాశ్చర్యము? ఈపనికిరాని గుడ్డలుకాక యీయూరఁగాని యీ దేశమునఁగాని బహుమానార్హమయినగుడ్డలే లేవఁట. మాకోకిల వీనిఁజూచి యసహ్యించుకొనియె.

మంత్రి—దేవా! ఏమని చెప్పవచ్చును. చీనాయన పారశీక దేశములనుండి వచ్చుచున్న గుడ్డలు మనదేశపువారగ్గువయని కొనసాగిరి. మనదేశముననున్న తంతువాయులు పనుల మానుకొనిరి.

ద్రుప—అయిన దీనికేమి చేయవచ్చును?

మంత్రి—నే నానాఁడే మీతోఁ జెప్పితినే, పరదేశవస్త్రములకు సుంకము వేయుట మేలని. మీరది నాగరికలక్షణము కాదంటిరి.

ద్రుప—నిక్కమే! సుంకము వేయకున్న మానె మనదేశపువారు వానిఁ గొనకున్నఁ జాలదా.

మంత్రి—అదియుం జెప్పితిని. మనదేశమువారి నితరదేశ వస్త్రములఁ గొనకుండ నిర్బంధపెట్టవలయునని అందులకు "మనకేమి యక్కర? జనులయిష్టము. ఏదియగ్గువగానున్న దానింపేసికొందురని" యుపేక్షించితిరి.

ద్రుప—అదియు జ్ఞాపకమునకువచ్చె. ఈవిషయమై ముందుయోచింతము. స్వయంవరకాలమున కొదువకున్నమానె పది యాఱవనాగవలికైన మంచియుడుగరలీవచ్చు. విజ్ఞులను జక్కని పనివాండ్రును నయిన కువిందులను బిలిపించి యమూల్యములయిన పట్టు సరిగవస్త్రముల నొకయిరువదివేలు నేయింప నాజ్ఞయిడుము.

మంత్రి—దేవా! కువిందుకులు మాత్రావశిష్టులై యున్నారు. జ్ఞానాధికులెక్కడనున్నారు? పనివాండ్రెక్కడనున్నారు? వారిపనిముట్లెక్కడనున్నవి?

ద్రుప—అదేల?

మంత్రి—ఏమని చెప్పుదును? అగ్గువబట్టలెల్లెడలఁ బ్రబలి వారిగట్టివస్త్రముల నడుగువారే లేనందున నానాఁటికి వారు క్షీణగతిఁ జెంది మగ్గములుగట్టిపెట్టి, కొందఱు కృషీవలులైరి. మఱికొందఱది యవమానకరమని దేశాంతరములకుఁ బోయి కార్యాంతరప్రవిష్టులైరి. ఇంకఁ గొందఱు భైక్ష్యవృత్తితో జీవించుచున్నారు.

ద్రుప—ఆహా! ఇంతౌనని తెలియనైతి.

(అనుబంధము 27.)

పోనిమ్ము ఉన్నవారినే పిలిపించి వారివారి మగ్గములఁ బనులుచేయుట, కేర్పాటులం జేసియయినఁ బదార్థములనెల్ల మనమే కొనునట్లొనర్పుము.

మంత్రి—రాజేంద్రా! అట్లయిన నందఱికిని మగ్గములు సయితము మనమే యిప్పించవలయును.

ద్రుప—వారికున్న మగ్గము లేమాయె?

మంత్రి—కొన్ని యెలుకలు, కొఱుకులుకొట్టి పాడాయెను. కొన్ని వానకాలమున నన్నము పారియి క్రిందికాయె. మఱికొన్ని పిల్లవాండ్ర గుజ్జుమాటలకుఁ జిక్కి పాడయ్యె. ఇంకఁ గొన్ని—

ద్రుప—చాలింపుమింక వినఁజాల. మనయశ్రద్ధయే యీయనర్థములకు మూలము.

మ॥ పలుమార్గంబులఁబోక పౌరజనముల్వాంఛించు సద్వస్తువుల్ ।
బలునాణెంబుగఁజేసి యర్థతతి సంపాదించి జీవించుచున్ ।
గులవృత్తుల్ద లఁగింప కెల్లపనులందుంజాణులై యున్నవా ।
రలకుం గూడుఘటింపదన్న మఱియారాజ్యంబుతప్పేగదా ॥

ఇందుకుఁబ్రతిక్రియ యొనర్ప నేవలయు. ఉన్నట్టుండి విదేశవస్తువులకు సుంకమంటిమేని యిక్కట్టులకుఁ గారణమగు. ప్రకృతము మనదేశమువారినిమాత్రము నేనాజ్ఞయిడి యున్నానని ప్రకటింపుము. ఏమన్న మనదేశములో నుత్పత్తి కాఁగల వస్తువు లెంతప్రియ మనియెంచినను నట్టివస్తువుల నన్యదేశమునుండి యెంతగ్గువగాఁజిక్కినను మనవారందఱు మనదేశపువస్తువులనే కొనవలయు. పనివాండ్రకుఁ గావలసిన సాధనసంపదకు వలయు ద్రవ్యము మనబొక్కసమునుండి యిప్పింపుము. కొనువారొదవువఱకునయిన వస్తువులు మనమేకొని సేకరించి పిదప విక్రయించునట్లోర్పుము. (నిష్క్ర).

—:0:—

ద్వితీయరంగము—కుమ్మరియిల్లు.

—o—

[ప్ర: కుంతియు (భవాని) శతానందుఁడు, ఉపేంద్రుఁడు, కృశానుఁడు, చిత్రభానుఁడు].

ఉపే—అన్నా! అక్కడికిఁబోయి యుండఁడు నేనుబోవనని నీకుమాటయీఁడా?

శతా—పోవఁడనియే నాకునుదోఁచుచున్నది. అయిన మిక్కిలి యసమాధానముగా మాటలాడె. నీకుజ్ఞాపకములేదా? "నీయిష్టమని" యింతనేఁగాక నేనుబోవనని స్పష్టముగాఁజెప్పఁడయ్యె. తెలియుఁగదా?

[ప్ర: దశరూపుఁడు.]

దశ—దేవా! ఆసమ్మర్దమునఁబోవుటకు సాధ్యములేదు. వచ్చువారు, పోవువారు, సంఖ్యాతీతులు, నాకుఁజొఱవయబ్బుటయే ప్రయాసమయ్యె. అక్కడనెంతెంతో చూచితి.

శ్రీకంఠయ్య కానరాఁడయ్యె. అయిన నాదూరమునఁ గొందఱు బ్రాహ్మణుల సమూహముఁగంటిని. అందులో నతనిఁబోలినవాఁ డొక్కఁడున్నట్లుండె. అతఁడేయనఁజాల సమీపమునకుఁబోవుట యసాధ్యమయ్యె.

శతా—ఉపేంద్రా! ఇదిసమయముగాదు. శ్రీకంఠుడుఁ డాస్వయంవరముసకే పోయి యుండవలయునని తోఁచుచున్నది. వానినొంటివిడిచిన నల్లకల్లోలమగును. నీవీ దశరూపునితోఁబొమ్ము; మేమునొక్కింతనిలిచి యాభవనమున కెదురుగానున్న మంటపము నొద్దకువచ్చెదము. కలఁతలేమియులేక స్వయంవరము జరిగెనా మంచిదయ్యె. కలహమేమయిన జరుగునట్లున్న నీవు వానికి సాహాయ్యముగానిలిచి యీదశరూపుఁడీల వేయువాడు. మేమును వెంటనేరాఁగలము.

ఉపే—భాగ్యము. (అని దశరూపునితో ముందు రెండడుగులుపోయి వెనుకకువచ్చి) అమ్మా! నాకేమో శుభశకునములగుచున్నవి, ఇట్టిశకునములు మాయన్నకు యౌవ్వరాజ్య మబ్బిన నాఁడు నాకయియుండె. ఏదోగొప్ప ఫలములభింపవచ్చునని తోఁచుచున్నది.

తే॥గీ॥ అంబ నాకునుశుభశకునంబులయ్యెఁ ।
దనరెమదినెందులేని యుత్సాహగరిమ ।
యవనిజనులెల్లఁబొగడు మహాఫలంబు ।
గలుగనున్నది నేఁడు నిక్కమ్మసుమ్ము ॥

భవాని—(ఉపేంద్రుఁగౌఁగిలించి) కుమారా! మిక్కిలిసంతోషము. ఎట్టిఫలములభించినను మీరేవునుపభోగింపవలయు. ఇదినిక్కమేకదా?

ఉపే—అమ్మా! ఏలయిట్లడిగెదవు? మాయేవురిలో భేదమున్నదా? ఒకనిశుభమందఱి శుభమునగుఁగదా? నీయానతిజవదాటువారమా?

(అనుబంధము 28.)

భవాని—కుమారా! అందునకుఁగాదు. నీకుసత్ఫలము గలుగవలయునన్న నాకొకటి తోఁచుచున్నది. దుష్టరాజులెవ్వరో ద్రుపదుతో నేఁడు కలహించునట్లున్నది. ధర్మమునకై నీవు తోడ్పాటుచేయుదువు. వానికి జయములభించిన నీకత్యంతబహుమానము కలుగు. అప్పుడు నీబహుమాన మందఱునొందుటకు సాధ్యములేదుగదా? మొన్న నరణ్యమున మీరందఱు మిక్కిలి యాఁకలిఁగొనియున్నవేళ కృశానుఁడొక పండుతెచ్చి తానె తినఁదొడఁగినది వింటివికదా? మీకందఱికి నియ్యక యెంతాఁకలియున్నను,

దా భుజించినది యకృత్యము. అందుకు నేను దండించినదియు దానిపై వాఁడు "నాకుఁ జిక్కినది" యనియు నాకాఁకలి మెండుగానుండెననియుఁ దొల్తనాడి పిదప క్షమాపణము చెప్పుకొన్నదియు నెఱిఁగితివికదా? ఈకారణముగనీమాటంటిని.

ఉపే—ఏమో చిన్నవాఁడు. వినోదమున కట్లాడెఁగాక మాకు భేద బుద్ధిగలదా? మాలో నెవరికే ఫలము లభించినను నేవురు ననుభవించువారమె.

ఆ॥వె॥ ఇంతమాత్రమునకె చింతిల్లవలయునె।
భువినిమాకు భేదబుద్ధిగలదె।
యలకృశానుఁడప్పుడాఁకలిగొన్నాఁడు।
పిన్నవాఁడు తెలయకన్నవాఁడు॥

అన్నా! పోయివత్తును. (నిష్క్ర).

శతా—అమ్మా! ఈ యుపేంద్రుఁబోలినవాఁ డెందుఁగలఁడు. ఎంతమాతృభ్రాతృభక్తి.

[ప్ర: శ్రీకంఠుఁడు (ప్రవేశించుచు)]

శ్రీకంఠా! ఎక్కడికిఁబోయియుంటివి?

శ్రీక—ఏమన్నా! ఇంతాతురుఁడవై యడిగితివి?

శతా—ఏమియులేదూరకయే. ఇంత సేపులేకున్నఁ గొంత చింతగలిగియుండె.

శ్రీక—నిన్న సాయంతనమున మాటలాడుచుంటిఁగదా యొకబ్రాహ్మణునితో? అతనికొఱకుఁ బోయియుంటిని. ఇట్లే మాటలాడుచుండి యాబ్రాహ్మణుఁడు సమారాధనచోటికి భుజింపనుబోవుచు నన్నుందోడ్కొనిపోయె. ఇంటనాకంత తృప్తి వొడమియుండమిచేఁ దృప్తికరముగ భుజించివచ్చితి. వెయ్యిబ్రాహ్మణ్యమునకుఁ జేసియుండగా నేనూర్గురికే వచ్చియున్నారే యను వారిచింత దీర్చివచ్చితి. ఉపేంద్రుఁడేఁడీ?

శతా—నీకొఱకే వెదకఁబంపితి. మనము నట్లుపట్టణమునఁ దిరిగి వత్తమురమ్ము.

శ్రీక—స్వయంవర గృహమునకుఁబోవుదమా?

శతా—అంతవఱకుంబోదమురమ్ము. అమ్మా! మేముపోయివత్తుము. (నిష్క్ర).

—: చతుర్థాంకము సమాప్తము :—

శ్రీ

పాంచాలీస్వయంవరము

—:o:—

పంచమాఙ్కము ప్రథమరంగము.

—o—

(స్వయంవరగృహము.)

ద్రుపదుఁడు, మంత్రి, శిఖండి, దృష్టద్యుమ్నులొకచోట. దుర్యోధన, దుశ్శాసన, దుర్ముఖ, కర్ణశకునులొకచోట. కృష్ణబలరాము లొక్కచోట. శిశుపాల, జరాసంధు లొక్కచోట. మిగిలినరాజు లొకచోట. బ్రాహ్మణసమూహమును వారిలో నుపేంద్రుఁడాసీనుఁడై యొకచోటను. దశరూపుఁడు (ప్రక్కన) నుండు (బ్రాహ్మణు లొక్కరితో నొక్కరు విచారములును సరసములును నాడుచుందురు). ఒకచోట యంత్రమీనము తిరుగుచుండును. ప్రక్కన గొప్పధనువు విజ్యముగా నుండును—కృష్ణ దాసితో—దూరమున.

పురోహితుఁడు—రాజేంద్రా! రాజలోకమంతయు వచ్చినట్లయయ్యె. ఇంకెవరైన రాజులు వచ్చువారున్నారా ?

ద్రుప—బ్రాహ్మణోత్తమా ! మఱియెవ్వరైన రాకుమారులు రావలయునేమో యించుక విచారింపుము. పట్టికఁజూచిచెప్పుము.

పురో—(పట్టికఁజూచి) యాదవులు. చైద్యులు. మాగధులు. సౌరాష్ట్రికులు. కౌరవులు. ధార్తరాష్ట్రులు. సౌబలులు. అందఱువచ్చియున్నారు. ఈపట్టికప్రకార మొక్కశల్యరాజు మాత్రము రావలసియున్నది. అదిగోవచ్చె. (శల్యుఁడు ప్రవేశించి కూర్చుండును). అందఱు వచ్చియున్నారు.

ద్రుప—(ముందటికివచ్చి) ఇక్కడఁజేరియున్న రాజలోకమునకెల్ల నావిజ్ఞాపనము. నా కూఁతురు కృష్ణకు నేస్వయంవరము చాటించియున్నాఁడను. ఆకన్య తానై పరికించి

యేరాకుమారుఁగోరునో యాతఁడు పతిగావలయుఁగదా? ఇదివిధానము. అయిన నాపుత్రి యధికధనుర్విద్యాకౌశలముగలవానిఁ గాక వరింపనని పట్టుపట్టియున్నది. ధానుష్కుల కెల్లఁ దమసామర్థ్యము పరీక్షించుటకుఁదఱి యొదవినది. ఇదే యీగొప్పధనువు. దీనియల్లె త్రాఁడెక్కించి యీపైనాడుచున్న యంత్రమీన మీనీట నగపడుచున్నది. ఈనీటిం జూచుచు లక్ష్యముంచి యేనుబాణముల నామత్స్యముం దెగవేయవలయు. ఇట్టి ధనుః కౌశలముగలవాఁడు నాతనూజకుం బతికాఁగలఁడు. శూరులెల్ల సన్నద్ధులై యీకార్య మున కుద్యోగింపుఁడు.

సీ॥ చరయంత్రమున నిరంతరముగాఁదిరుగాడి మెఱయు
చున్నదిమింటమీన మొకటి।
జలపాత్రభూమిపై నెలకొల్పఁబడె దానిప్రతిబింబ
మునుగాంచువితము దెలుపఁ।
గడుశక్తిగలిగినఁగాక యెత్తఁగరానిసరణినుం
డెడుని దె చాప మొకటి।
మఱిదానిప్రక్కన మెఱుఁగారియలరెడువాఁడి
మీఱిన బాణపంచకంబు॥

తే॥గీ॥ ఆధనువుపట్టి బాణంబులై దువఱపి।
నీటిగుఱిచూచి మీనంబు మీటనేర్చు।
నతఁడెపో పతినాముద్దుసుతకు లెంకు।
శూరవరులార రాజకుమారులార॥

వ రాజు—(మఱియొక్కవితో యోచించి) రాజేంద్రులారా! ఇదియేమిసమయము! ఇట్టి పందెముగల స్వయంవరమెందైన వింటిమే? చక్కని విలువిద్యకాని భుజబలమో యింకేబలమో కలవానిఁగాని యీరాజుకూఁతురు వరింపనున్న పట్ల స్వయంవర ప్రకటన మునం దామాటేలవ్రాయలేదు? అప్పటికి దుంపకట్టెలెవరుండిరో వారేవచ్చియుండిరిం

అందఱురాజులకు నాహ్వానమేల యియ్యవలయు? ఊరకే స్వయంవరము జరుగుచున్నదని చెప్పిపంపి యిప్పుడిట్టి ప్రతిజ్ఞగలదని చెప్పుటపాడియగునా?

౩వ రాజు—ఇదియెన్నటికిని జక్కనిమార్గముకాదు. ఇప్పుడుమాడుఁడు. నామిత్రుఁడు తేజోత్తముఁడున్నాఁడు. బలశాలికాదు. మన్మథునిఁబోలు రూపముగలవాఁడు. ఏ రాకన్నియగాని మోహింపఁదగువాఁడు. ఈప్రతిజ్ఞవలనట్టివాని దూరీకరించునట్లాయెఁ గదా? మొదటినుండియిదె యుద్దేశమున్నఁబత్రికలలో నట్లువ్రాసియుండవలయు. అతఁడింటిలోనే నిలుచుచుండెను.

౪వ రాజు—అదియంతయునుండనిండు. ఈరాజీప్రతిజ్ఞ పట్టియున్నాఁడుగదా? ఇందున్న రాజులలో నొక్కఁడుగాని యీయంత్రమీనము గొడపఁజాలకున్న నప్పుడేమి చేయువాఁడు? లేదాపదుగురట్టి విలుకాండ్రు వెలువడి గొడపినప్పు డేమి చేయఁగలవాఁడు? మొదటివిధానమయిన బిడ్డనాజన్మకన్యఁగాఁ బెంచువాఁడా? రెండవవిధానమైనఁ బదుగురికి నింతింతగాఁగన్యనిచ్చువాఁడా?

ద్రుప—ఈమాటలకు నేఁ బ్రత్యుత్తరము చెప్పకున్నవిధిలేదు. ఇందుఁజేరియున్న వారిలో నెవ్వరుగాని యీమత్స్యయంత్రము తెగవేయఁజాలరేని పదిమారులయినను ముందు స్వయంవరము చాటించి ప్రతిజ్ఞప్రకారము గావించువాఁడ. ఎప్పటికిని నట్టివిలుకాఁడు కలుగకున్న నామరణము కన్నియగానే యుండఁగలదు నాపుత్రి. అందుకేమి సంకోచము? ఇక్కడనున్న వారిలోఁ బదుగురొక్కవేళ నట్టివారున్న నెట్లని యొకప్రశ్నగలిగె. నేనంత తెలియక యీసమయమొనర్చితినా? ఒక్కఁడైన నిందున్నవారి యందట్టివాఁ డౌదవునాయని శంకించుచుండ నొకరికంటె నెక్కువ చిక్క నేచిక్కరు. అట్లొకవేళ సంధ్భించెనా నాపుత్రి యాపదుగురిలోలనే తనపతిని వరింపఁగలదు. అందుకేమాలోచన.

ఉ॥ కన్నియకెందు నట్టివిలుకాఁడు లభింపకయున్నఁగన్యయే।
యున్నవలాచెలంగఁగల దామరణంబునుదీనదోష మే।
యున్నది మీనముగ్గొడపునుర్విపరుల్బహుసంఖ్యగల్గిన।
న్మిన్నకవారిలోననొకని న్వరించుట కేమికష్ట మో॥

దుర్యో—(శకునితో) మనమేమిచేయదము? ఇదివిపమపరితుగాఁ దోఁచుచున్నది. మొదట నీవిశైత్తుటకేసాధ్యములేదు.

శకు—(దుర్యోధనునితో) నాకుఁజూడ నిట్టిప్రతిజ్ఞయుండుటయే మేలు. ఎందుకన్న వినుము. ఈవచ్చినరాజలోకమంతయునంతంతయే. ఏమయిన నీవిల్లెక్కువెట్టి బాణము వేయవలయు నన్న మనకర్ణుఁడొక్కఁడే. వాఁడు యంత్రమీనముం దెగనేసెనా, నీకే యీద్రౌపది లభింపఁగలదు. ఒక్కవేళ కర్ణునకిది యసాధ్యమాయెనా, యితరులకు నసాధ్యమే. అప్పుడు బలవంతమున మనక్కార్యము సాధింపవచ్చు. (ప్ర) రాజవరులారా! మన మాహుతులమై యీరాజన్యునింటికి వచ్చియున్నారము. మనమీతని యిచ్చచొప్పుననే మెలంగవలయు. ఎట్టిప్రతిజ్ఞ గాని, సమయముగాని నియమించుట కాతనికిఁ బూర్ణస్వాతంత్ర్యముగలదు. మనచేతనాయెనా, దానిఁబూనుదము. కాకుండెనా, పండుగ భోజన మొనరించి గెలిచిన రాకుమారుని యానందముచూచి పోవుదము ఎప్పటికిఁగాని యీరాకుమారి కొక్కఁడేకదా పతికాఁగలవాఁడిందఱిలో? మిగిలిన యందఱికిఁబండుగ భోజనమేకదా ?

1వ రాజు—ఎవరేమైన నందురుగాక నాకేమో తొలుతనుడువని యీప్రతిజ్ఞ యసమంజసమని తోఁచుచున్నది. ఈరాజన్యునితో నిదిమానుమనవలయు. మానకున్న యుద్ధమునకు నిలువుమనవలయు.

శకు—ఇందున్న రాజలోకము నభిప్రాయము నడుగుదుము. అయ్యా! మీరెల్ల రేమందురు ?

1వ రాజు—ఎవరినేమడుగవలయు? ఇందుకుఁ బంచాయతి కావలయునా? ద్రుపదరాజేంద్రా! ఈధనువెత్తి పారవేయించి నీకూఁతురింబలిమివరింపఁగాఁ జేయుదువా లేక యుద్ధమునకు నిల్చెదవా ?

శకు—కురుకుమారులారా! మీరొక నూర్గురికంటె నెక్కువగానున్నారు. మనమందఱ మాయుద్ధమున ద్రుపదరాజునకు సహాయముగానుండవలయు.

2వ రాజు—(ఒకటవరాజుతో) రాజేంద్రా! ఇందఱికిఁగాఁబట్టనిపని మనకేల? ప్రతిజ్ఞప్రకారమే గైకొందము.

శకు—ఇది మెచ్చవచ్చు! రెండురాజవరులారా! ఏలయింకాలస్యము? మత్స్యయంత్రము తెగవేయుఁడు.

1వ రాజు—(మఱియొకరాజుతో) మిత్రమా! కాంపిల్యా! మాయందఱిలో నీవే బలవంతుఁడవు నీవుపోయి ప్రయత్నింపుము.

కాంపి—(పోయిధనువుంగదలింపలేక వెనుకకువచ్చును).

శిశు—(పోయిధనువెత్తి యల్లెయాడ్చును. కొంతతక్కువగాఁ గొనవఱకువచ్చి యెక్కిడలేక వెనుకకువచ్చును).

జరా—(అట్లే).

శల్య—(అట్లే)

కర్ణ—(పోయి యధికప్రయాసమునఁ బదిమాఱులు ప్రత్నించి ధను వెక్కుఁ బెట్టును).

అందఱు—(కరతాళధ్వనులు చేయుదురు).

కర్ణ—(బాణము సంధించుటకని యొంటిచే విల్లుబట్ట నదిపలుమాఱు తనపైఁబడును. భుజమ్ముపై వేసికొని పట్టి బాణము ననుసంధింప, లక్ష్యమునకు సరిగారాదు. నానావిధములఁ బ్రయత్నించి యంగవికారములొనరించి బాణములవిడువఁబోవ, నారివదలి విల్లుచక్కనగును. మఱలనారిపెట్టుటకెన్ని ప్రయత్నములుచేసినను దిలమాత్రము తక్కువగా నిట్టూర్పులు విడుచుచు విఫలప్రయత్నుఁడై వెనుకకువచ్చును).

శకు—ద్రుపదరాజేంద్రా! ఈయంగరాజు సామర్థ్యమెంతని వర్ణింపవచ్చును? వీరులగు వారు కదలింపనేరని ధనువు సజ్జగావించి బాణముసంధించె. ఇంతకంటె నెక్కువగాఁ జేయఁగలవారుండరున్న నీకూఁతునీతని యాధీనమునకు నీయవలసివచ్చెడు.

పురో—రండింకెవరైన రాజపుంగవులు. అయ్యా! కురుకుమారులారా? మీరు లెండు.

దుర్యో—మాకురుకుమారులెవ్వరికి నికార్యముపై నపేక్షలేదు. మాయంగరాజు సాధించిన మేమందఱము సాధించినట్లే.

పురో—అయ్యా! కోసలరాజా లెమ్ము.

కోసల—నాకు నిన్ననే రెక్కనొప్పి పట్టియున్నది. రెండుమూఁడు దినములుతాళిన నేనుం కించుచుంటి.

పురో—అయ్యా! మగధేంద్రా!

మగధ—విల్లెక్కు పెట్టవచ్చుఁగాని నాకుఁగంటినొప్పివలన నంతలక్ష్యమునకు సాధ్యము లేదు.

పురో—అయ్యా! కరూశపాలా!

కరూశ—ఏమయ్యా! నీయధికప్రసంగము! ఇచ్చవచ్చినవారు వచ్చెదరు నీవేలపిలువవలయు?

పురో—గౌళభూధవా!

గౌళ—బ్రాహ్మణా! నీకేమి కన్నులుకానరావా! ఈద్రౌపతి నాకు చెల్లెలువరుస కాదా?

కొంకణ—నిక్కము నాకును బినతల్లివరుసయగు.

ఘూర్జ—(లేచి ముందఱికివచ్చును).

పురో—ఇదె! ఘూర్జరవిభుఁడు వెడలె, రమ్మీయెడకు.

ఘూర్జ—నే వెలుపలికిఁబోయి వత్తును. కొంచముపనియున్నది.

పురో—ఇంకెవరు విల్లుమోపెట్టి యత్నించువారీరాజలోకమునలేరా?

సాత్యకి—(కృష్ణునితో) నేఁబ్రయత్నింతునా లేక నీవుప్రయత్నింతువా?

కృష్ణ—(సాత్యకితో) సాత్యకీ! మనకువలదు. చూతమేమి జఱుగఁగలదో?

పురో—లేరా? రాజులెవ్వరులేరా? రాజులెవ్వరులేరా? రాజులెవ్వరు?—ఈనిండియున్న సభలోనున్న ధానుష్కులలో నెవరుగాని యీధనువున మత్స్యయంత్రముం దెగవేయువారులేరా?

ఉపేంద్ర—(బ్రాహ్మణులలోనుండి లేచును).

పురో—అయ్యా! ధనువుపట్టవచ్చెదవా!

ఉపేంద్ర—ఏమో ప్రయత్నించిచూచెద.

పురో—నీనామధేయమేమి?

ఉపేంద్ర—ఉపేంద్రుఁడని నన్నందురు.

1వ బ్రాహ్మ—ఏమయ్యా! మత్స్యయంత్రమనఁగా నేమనుకొంటివి?

ఉపేంద్ర—మత్స్యయంత్రమనియే యనుకొంటిని.

శకు—(దుర్యోధనునితో) సుయోధనా! వాఁడర్జునుపోలికగలవాఁడు.

దుర్యో—అవును పోలికంతయు నట్లేకాని యర్జునుఁడెక్కడరావలయు?

శకు—మనుష్యునిపోలిక మనుష్యుడంతియె.

2వ బ్రాహ్మ—బ్రాహ్మణా! ఏలయీసాహసమునీకు? ఇందరు హేమాహేమీలు రాజులచేతఁగానిపనికి నీవుద్యమింపవచ్చునా?

3వ బ్రాహ్మ—ఇది దర్భపవిత్రమనుకొనినాఁడు.

4వ బ్రాహ్మ—ఊరకుండురా! ఏపుట్టలో నెంతపామున్నదో మనమెఱుఁగుదుమా?

3వ బ్రాహ్మ—ఊఁ! ఈపుట్టలోనింతపామున్నదిలే.

5వ బ్రాహ్మ—ఈబ్రాహ్మణుఁడూరకైన నుండక యీకార్యమునకుఁ బోవుచున్నాఁడే. అందఱునవ్వినప్పుడు మనకంతయు నవమానమగునే.

4వ బ్రాహ్మ—చాలులేరా! మీతాతగంటతయుఁ బోవునేమోకదా?

ఉపేంద్ర—(ధనువునొద్దకు రాఁగా)

పురో—(ద్రుపదునితో నేకాంతమాడి) బ్రాహ్మణోత్తమా! బ్రాహ్మణులయినను సరియె. యంత్రమత్స్యమునఁద్రెంచిన కన్నియనొసఁగుటకుఁ బాంచాలరాజొప్పుకొనుచున్నాఁడు. ఏమిచేయువలయుటయు నెఱుఁగుదువా?

ఉపేంద్ర—అన్నియు నెఱుఁగుదును. రెండుగంటలనుండి చూచుచుండలేదా?

శకు—(స్వ) ధ్వనియు నర్జునునిదె. ఇదేమాశ్చర్యము? లక్కయింటినుండి తప్పించుకొన్నవాఁడర్జునుఁడేయుండునా? అట్లయిన దశరూపుఁడు రచించిన యుధిష్ఠిరమరణనాటకమున కర్థమేమి. కాదు. కాదూరకభ్రాంతి.

సుయో—కర్ణునుద్యోధింతమా!

శకు—వలదు యోచింపకుము. వీఁడీమత్స్యయంత్రము గొడ పెనా యర్జునుఁడేయగు. కష్ణునకు వీఁడర్జునుఁడనుమాట దెలుపకయే వానిఁచే రేపింతము అర్జునుఁడొక్కఁడున్న మాత్ర మున నేమిభయము?

ఉపేంద్ర—(ధనువుపట్టివంచి యల్లెబిగించి టంకృతిగావించి యొకబాణముననే మత్స్యము ద్రెంచి) రాజేంద్రా! మిగిలిననాల్గుబాణము లేమి చేయవలయు?

శా॥ పాంచాలక్షితనాథ! యీమహితచాపంబెత్తుశూరాళికిన్।
బ్రాంచద్రీతిగయంత్రమీనమునురూపంబార్పఁగానిచ్చితే।
పంచాస్త్రంబులనందునొక్క శరమే భంజించిమత్స్యంబుమా।
యించెన్ జికిన్ నవేమొనర్తుఁజెపుమాయీనాల్గుబాణంబులన్॥

(అని దుర్యోధనునితట్టు గుఱినిడును).

(బ్రాహ్మణు లస్యాధముగా నఱచి కేకలు వేసి గుడ్డలువిసరుచుఁ గూయుదురు.)

1వ బ్రాహ్మ—బ్రాహ్మణుఁడు—బ్రాహ్మణుఁడు—ఎట్లు—దెబ్బ!

2వ బ్రాహ్మ—మనవాఁడొకఁడు పనిచేసియున్నాఁడు చాలును. ఇట్లుకావున్న మేమొక్కొక్కరముపోయి యీకార్యమొనర్చుచుంటిమి. బ్రాహ్మణులకపకీర్తి తెత్తుమా?

(ఉపేంద్రునిపైఁ బుష్పవృష్టికురియును).

కృష్ణ—(ఉపేంద్రుకంఠమునఁ బుష్పమాలిక వేయనెత్తును).

బలరా—కృష్ణా! ఎందో! ఈబ్రాహ్మణునిఁ జూచినట్లున్నది.

కృష్ణ—ఊరకుండు మిందేమో సంరంభము జఱుగఁబోవునట్లున్నది. అతఁడర్జునుఁడుగానున్నాఁడు?

బల—అర్జునుఁడు! అయిన లక్కయింటఁబాండవులు దగ్ధులుకాలేదా?

కృష్ణ—నేను నాఁడే చెప్పలేదా పాండవులెందో యుండవలయుఁగాక కాలియుండరని? బకునిజంపినది భీముఁడేయైయుండునని?

బల—కాలిన శవములగపడినట్టు వింటిమే.

శకు—(ఇంతవఱకుఁ గర్ణునితో నేకాంతమున మాటలాడుచుండును).

కర్ణ—(ఉపేంద్రునధిక్షేపించి) బ్రాహ్మణా నీవేమో మత్స్యయంత్రము తెగవేసితివి. ఒప్పుకొంటిని. అయిన నింతమాత్రముననే యీపాంచాలి నీకుదక్కునని యెంచకుము నేనును విలువంచి బాణము నెక్కుపెట్టినదియు నాయుద్యమమున నారివదలిపోయి నదియుఁజూచితివి, ఆటువదలినకాలమున నాబిగువునఁజేతికెంచుక ధనువుదెబ్బకడిగాని

యెగుటచే మరల నాకోదండము సజ్యగానించుట కనువుపడదయ్యె. ఈపాంచాలి పాణిగ్రహణమునకు నేనును నించుక స్వాతంత్ర్యము గలవాఁడ నేయగుదు. మనబాహుబలమ్ముల పరిమిత మీరాజులోకమెల్ల నెఱుఁగవలయు. యుద్ధమునకు నిలువుము. ఈవైపున మంచిచోటున్నది రమ్ము. (కర్ణుఁడును ఉపేంద్రుఁడును బ్రక్కకుఁబోవుదురు.)

1వ రాజు—ఆహా! ఏమి యీశూరులయుద్ధము! ఏమి యస్త్రపాండిత్యము! ఎందును జూడలేదుగదా?

2వ రాజు—అదిగో! బాణసమితి యుభయులు విడుచుటచే నందు గాఢాంధకారమయ్యె. యీబ్రాహ్మణుని.

1వ రాజు—కాదిది పర్జన్యాస్త్రముల మాహాత్మ్యము. మేఘములుద్భవించి చీఁకటిచేసినవి.

2వ రాజు—అదే! కర్ణువాయవ్యాస్త్రమున నామేఘాస్త్రము పటాపంచలయ్యె.

1వ రాజు—అదే! యామహాశూరుని యాగ్నేయాస్త్రము.

2వ రాజు—భళిరా! కర్ణుని వారుణాస్త్రప్రభావము.

1వ రాజు—భళీ, భళీ, ఏమియీనేర్పు! ఎన్నిబాణములువేయుచున్నను, నొకరిబాణము లింకొకరికిఁదగులక నడుమనే యొకటిచేనొకటి కొట్టువడుచున్నవి.

2వ రాజు—అదిగో! కర్ణునిబాణ మీమహాశూరుని యెడమచేతికిఁదాఁకె.

1వ రాజు—ఆబ్రాహ్మణుఁడెట్లు కోపోద్దీపితుడగుచున్నాఁడు. వేసె—వేసె.

2వ రాజు—అయ్యో! బాణపంచకము కర్ణుని వక్షస్థలకవచము చించుకొని తాఁకె. ఆహా! అంగరాజు మూర్ఛిల్లె.

దుర్యో
శకు } (కౌరవులతో సంరంభముచేయుదురు).

2వ రాజు—అదిగో! కర్ణుఁడు తెప్పరిల్లిలేచె. ఏమోచెప్పుచున్నాఁడు విందము.

కర్ణు—(వెనుకనుండియే జనులు వినునట్లుగా) భూసురోత్తమా! నీధనుర్విద్య మెచ్చితి. సంతసించితి. మీబ్రహ్మతేజము మోఘము. స్వల్పకార్యమునకై యీకలహమూరక పెంచవలయునని నాకభిలాష లేదు. పోయి సంతోషముగ వివాహకార్యము నెఱవేర్చుకొనుము.

2వ రాజు—ఆహా! కర్ణుఁడిక్కడికిరాక యట్లేవెడలె. ఈభూసురుఁడెవ్వరో దివ్యాస్త్రవేదిగానున్నాఁడు.

(అర్జునుఁడు ఎడమభుజమున నెత్తురుతో ధనుర్ధరుఁడై రంగమునఁ బ్రవేశించును).

శకు—(సుయోధనునితో) వీఁడర్జునుఁడే యయి యుండఁబోలు. ఎవఁడైననేమి? మనమిందఱమున్నారము. వాఁడొక్కఁడు. పోవనీరాదు. (ఇతరరాజులతో) రాజవర్యులారా! ఈ బ్రాహ్మణుఁడు మత్స్యయంత్రము దెగవేసిన యాకస్మికకృత్యమునకే మనమందఱు మన

మానమును ద్రుంగుకొని, యీ రాకన్నియ నితనికి విడువవచ్చునా? ఈయవమానకంతయు మూలకారణమగు నీద్రుపదునితోఁగూడ నీబాపని గట్టివేయుఁడు.

అందఱు—(లేచి బాహాస్ఫాలనమొనర్చి విజృంభితురు).

బ్రాహ్మణులు—సోదరులారా! మనముమాత్ర మూరకుండఁజనునా? ఈరాజాధములు చూడుఁ డెంత యవమానోక్తులాడుచున్నారు. (అని పంచెలుత్రిప్పుచు విజృంభింతురు అల్లోల కల్లోలమగును.)

దళే—(ఒక యీల వేయును).

కృష్ణుడు—బ్రాహ్మణోత్తములారా! నిక్షమింపుఁడు. రాజవర్యులారా! ఆలకింపుఁడు. మీకీ బ్రాహ్మణోత్తము నధిక్షేపించుచు నతనిపైఁ గవియుటధర్మమా? అతఁడేమపరాధ మొనర్చెను. మీరొక్కరైన నెత్తఁజాలనిధను వెత్తి సజ్యఁగావించి మత్స్యయంత్ర మధిక కౌశల్యమునఁదెగవేసినది యతనితప్పా? ఇందుకై మీరందఱు నతనిపైఁబోయెదరా? యాదవోత్తములారా? మీరును లెండు. మనము నీబ్రాహ్మణునకు సాహాయ్యమొన ర్తము.

(ఇంతలో శీఘ్రగమనమున శతానందుఁడు శ్రీకంఠుఁడు మొదలైనవారు వెలుపలనుండి ప్రవేశించి యుపేంద్రునకు సహాయులై నిలిచెదరు).

(అంత సమ్మర్దమునుంచి యొకరినొకరు కొట్టుకొన నుంకించుకాలమున).

దళే—తాళుఁడు-తాళుఁడు. నామాట యించుకవినుఁడు.

శకు—(స్వ) ఇదేమాశ్చర్యము. పాండవులెల్ల నిక్కడనే పునరుద్భవమొందినట్లున్నదే వీఁడు దళేరూపుఁడు. అయ్యో! గ్రహచారమా? ఇదియెవ్వరి మృతసంజీవనీప్రభావము? భస్మముగాఁగాలినశవములు మరలబ్రతికింపఁగల మందుండునా?

దళే—శకునిరాజేంద్రా! సుయోధనరాజేంద్రా! మీరు యుద్ధప్రక్రియకుఁ గడఁగఁజనునా? మీ కార్యములన్నియు లక్కయింటితోనే పరిసమాప్తములు కావలయుఁగదా?

సుయో కౌరవులు } ఎవఁడవురానీవు బాహ్మణదురాత్ముఁడవు! (అని పైకిఁబోవుదు).

శకు—(వారించుచు) సుయోధనా! ఇదివేళకాదూరకుండుము.

దళే—వేళయెన్నటికైన నగునా? పురోచనుఁడు సహితములేదుగదా?

సుయో—(దళేరూపుని కొట్టును).

శ్రీక—(సుయోధనుని గ్రుద్ది) దురాత్మా!

సుయో—(క్రిందఁబడి మూర్ఛిల్లును) (అల్లోల కల్లోలమగును).

[లోపల బ్రాహ్మణులు.]

శ్రీమద్వేదమార్గప్రతిష్ఠాపనాధురీణార్యసార్వభౌమాచార్యః దుర్గమవేదారణ్యఋజుమార్గధర్మకాచార్యః అమోఘనీతిదాయకప్రతిష్ఠాపనాచార్యః నిగమాగమపరాకాష్ఠాపరిశీలనాచార్యః బ్రహ్మాండాంతర్గతశాస్త్రసర్వస్వపారంగతాచార్యః శ్రీమత్పరాశరయోగీంద్రసుకృతపరిపాకసంభూతాచార్యః శ్రీవేదవ్యాసాచార్యః— పరాకు (అని యేకకంఠముగాఁ జెప్పుదురు).

(అందఱు నాలకించి లేచెదరు, చేతులుజోడించుకొందురు).

బ్రాహ్మణులు—(మరల పైపరాకుచదువుకొనుచు రంగమున వేదవ్యాసులతోఁ బ్రవేశింతురు) (అందఱు సాష్టాంగ నమస్కృతులొనర్తురు).

శకు—(సుయోధనునితో) మనకిందుండ సమయముకాదు. గ్రహచారముచాలదు. పాండవుల భూతములేవచ్చియున్నవి. ఆవిచారమంతయు రహస్యమున మాటలాడుకొందము. ఈ వేదవ్యాసుల యాగమనపు గజిబిజిలోననే తప్పించుకొందమురమ్ము.

సుయో—ఆదుబ్బబ్రాహ్మణుఁడు నన్నెంతగా గ్రుద్దెను. వానిమార్గ మొనర్పక రమ్మంటివా?

శకు—అయ్యో! ఎక్కడి దుబ్బబ్రాహ్మణుఁడు? వాఁడేభీముఁడు.

సుయో—భీముఁడు! భీముఁడు! ఎట్లు బ్రతికివచ్చె?

దశ—(వీరిమాటలు వినుచుండి) మీకొంపలార్పను జావకుండ బూదియై బ్రతికి వచ్చియున్నాఁడు. అంతయే కాక, ధర్మసుతుఁడు నకులుఁడు, సదిగోవారే. వారును లక్కయింటి బూదినుంచి యీరెండు వత్సరములును జచ్చియుండినారు. నిలుండు. వారు పునర్జీవితులైన వృత్తాంతమంతయు, నీసభనున్న రాజలోకము నెదుటనే, యుగ్గడింప నుద్యమించితి. (సభలోనికిఁ బోవును).

శకు—(సుయోధనునీడ్చుకొని మిగిలిన కౌరవులతో నిష్క్రమింతురు).

(రాజలోకమును, బ్రాహ్మణులును సద్దడఁగి కూరుచుందురు).

వ్యాస—ద్రుపదరాజేంద్రా! నీపుత్రి స్వయంవరమున కెందఱో రాజులు వచ్చినట్లున్నదే?

ద్రుప—ఋషిచంద్రమా! నీయాగమనము మమ్ము పునీతులఁజేసె. నిక్కము. ఎక్కడెక్కడి రాజులో వచ్చియున్నారు. అయినను నేరాజులచేతఁగాని మత్స్యయంత్రోత్పాటన మహాకార్య మీబ్రాహ్మణోత్తముఁ డొనరించి, మాతనయపాణింగడించి మాకెల్ల నానందమునించె.

(అనుబంధము 30)

ఇంతలో క్షుద్రరాజులు కొందఱు దుడుకుతనమునఁ బోరనెంచిరి. అల్లకల్లోలమై మాకృష్ణ యీమహాత్ము మెడ నునుపుటకెత్తిన మణిహారమల్లే యెత్తికొనియుండవలసె. భవదాగమనమున గజిబిజియంతయు నడఁగి సమ్మదమ్మునించె. కృష్ణా! ఇంకేటి సంశయము? ఈమహాత్ముల యెట్టయెదుట నే, నీవు పతింవరవై యాశీర్వాదముల వడయుము.

కృష్ణ—(పూలహారమెత్తి యుపేంద్రుని కంఠసీమ వేయఁబోవ).

ఉపే—(వారించి) ద్రుపదరాజన్యా! నాకీకన్నియఁ జెట్టవట్టుట కర్హతలేదు. మాయన్న యీతఁడు (అని శతానందునింజూపి) అవివాహితుఁడు. అతనివెనుక నితఁడు (శ్రీకంఠునిజూపి) మాయింకొకయన్న. వీరిరువురు నవివాహితులైయున్నారు.

(అనుబంధము 31.)

మాయగ్రజుఁడగు నీశతానందుఁడే యీకన్నియం బరిగ్రహింపఁగలవాఁడు.

శతా—(కృష్ణంజూచి) (స్వ) ఆహా! ఏమి యీవింత విలాసవైభవము (ప్ర) నాతమ్ముఁడార్జించిన పదార్థము నేఁగాంక్షింపవచ్చునా? మాయుపేంద్రుఁడే యీకన్నియకర్హుఁడు.

శ్రీక—(స్వ) ఈతరుణీమణి మనోహరరూపమెవ్వరినైన భ్రమింపఁ జేయఁజాలుఁగదా? (ప్ర) అయ్యలారా! ఈయుపేంద్రునికంటె నేఁబెద్దవాఁడనైన నేమాయె. ఈకన్నియ వానిస్వత్వమయగు.

కృశానుఁడు—(స్వ) ఆహా! మాయుపేంద్రుని యదృష్టము! ఇట్టిలావణ్యవతి లభించె. ఈరామం గాంచిన నెవఁడు మైమఱవనివాఁడు? తప్పాయె. తప్పాయె. నేనీరమణిని నిట్టి మోహబుద్ధి న్వీక్షింపరాదు.

చిత్రభానుఁడు—(స్వ) ఎంతో తపమొనర్చియుండఁగదా మాయుపేంద్రున కీశృంగారవతి లభించె. పాపము శాంతించుఁగాక, తల్లివోలెఁ జూడఁగల వదినియనిట్టు నేబలుకఁ జెల్లునే?

ద్రుప—ఉపేంద్రాభిభట్టా! మీయన్నలే మహోదారగుణమున నీకానతిచ్చియుండ నింక శంకనేల? ఈకాంత ననుగ్రహించి పాణివట్టుము.

(అబంధము 32.)

ఉపే—తాళుఁడు. మఱియొకగొప్ప సంశయమిందుఁగలిగె. (అని శతానందునితో నేకాంత మాడును).

కృష్ణ—(స్వ) బ్రాహ్మణులై యిట్టి మనోహరాకారముగలవారి నెందు నెఱుఁగ. ఆయెడ నెవరో యిరువురు కొంచెము వీరిపోలికగలవారే యున్నారు. వారును గడురూపవంతులు. వెయ్యేల రాజన్యు లిందుఁజేరియుండిరిగదా? ఈబ్రాహ్మణుల సౌందర్యమున దశాంశమైన వారికిలేదు.

శతా—రాజచంద్రమా! ఇందొక్క దీర్ఘధర్మసంశయముగలిగె. మాయమ్మ యానతిలేకయే యెవ్వరము నీతరుణీశిరోమణిం బరిగ్రహింపఁజాలము. ఆమెయొసంగియున్న యాజ్ఞప్రకారము మేముజరిపితిమా, యనర్థముగా ధర్మభంగము గలుగు. కావున మేము పోయి యాయమ్మ యానతిఁగైకొని యేతెంచెదము.

ద్రుప—అంతయేల? ఆయమ్మయెందున్నదో యెఱిఁగించిన నాయమనే యిక్కడికిఁ బిలువనంపెద.

దశ—గుండప్పయను పేరుగల కుంభకారునియింట మావిడిది.

ద్రుప—(స్వ) ఔరా! ఆకుమ్మరిభాగ్యము! (ప్ర), సేవకా! పల్లకి సిద్ధముచేయించి గుండప్పయను కుమ్మరియింటికిఁబోయి—ఆయమ నామధేయము?

దశ—కుంతిదేవి—కాదు—భవానిదేవి.

ద్రుప—భవానిదేవిగారిని వారికొమారులు పిల్చెదరనిచెప్పి పిలుచుకొనిరమ్ము. ఆకుమ్మరి వానినిగూడ నిటురమ్మనుము.

సేవక—భాగ్యము. (నిష్క్ర).

కృష్ణుడు—(బలరామునితో) అన్నా! ఇఁకనేల మనము యోచింపవలయును? ఆబ్రాహ్మణుఁడొనర్చిన పొరపాటువలన వీరితల్లి కుంతియని తెలిసెఁగదా. (ముందఱికివచ్చి శతానందు నాలింగనముచేసికొని) బావా! ఎన్నిదినములకు మిమ్ముఁజూడగంటిమి. లక్కయింట దగ్ధులైతిరని యెంతదృఢముగా నొరులుచెప్పినను, నేనమ్మకయుంటి. (తరువాత భీముని, యర్జునుని, గవల నాలింగనము చేసికొనును).

బల—(ఆశ్లేషమొనర్చును).

పాండవులు—(కన్నీరు నింతురు).

ద్రుప—కృష్ణా! ఏమిది? మీబావ యెవరు. లక్కయిల్లేమి? చిత్రముగానున్నదే.

కృష్ణ—(ద్రుపదరాజేంద్రా)! వీరెల్లఁ బాండవులు. నామేనమఱఁదులు. ఇఁక విశేషమేమి చెప్పవలయును?

సీ॥ మిత్రుఁడై ధర్మచరిత్రుఁడై పాండురాట్పుత్త్రుఁడైన
యజాతశత్రుఁడితఁడు।
భీముఁడై దనుజవిరాముఁడై యతిబలోద్ధాముఁడైన
జితారిభీముఁడితఁడు।
భానుఁడై రుచినసమానుఁడై ధన్విప్రధానుఁడైన
మహేంద్రసూనుఁడితఁడు।
సుకలుఁడై ధీవిధావికలుఁడై విదితధర్మకలుఁడై
వెలయునా నకులుఁడితఁడు।

తే॥గీ॥ జీవుఁడై మేధనమిత్రప్రభావుఁడైను।
భావుఁడై తనరిన సహదేవుఁడితఁడు।
అవనినాయక పంచపాండవులువీరె।
కేవలకృపాదరులు లసత్కీర్తిపరులు॥

బ్రాహ్మణులు—ఓరీ! ఇంక మనప్రభావముపోయె. దక్షిణనే చూడవలదు.

ద్రుప—ఆహా! ఏమినాపుణ్యము! వీరు లక్కయింటఁగాలిరని యత్యంతము దుఃఖించితినే ఇప్పుడు రూపములు స్మరణకు వచ్చుచున్నవి. ఈ యుపేంద్రభట్టారకుఁ డర్జునుఁడేయగుఁగా?

వ్యాస—ఈకారణమువలనే రాజేంద్రా! నీయొద్దకే నేతెంచితి.

సేవక—దేవా! పల్లకి వచ్చియున్నదా వైపుననున్నది.

శతా—అయిన మేముపోయి మాటలాడివత్తుము.

(పాండవులు నిష్క్ర).

ద్రుప—(దశరూపునితో) అయ్యా! నీవెవరవు?

దశ—రాజేంద్రా! నేగాంధార దేశముననున్న శిల్పశాస్త్రజ్ఞుఁడ. ఈశకుని సుయోధన రాజేంద్రులవలన—(దిక్కులుచూచి) ఆహా! వారుపోయినారులే. ఉన్నారా?—వారి వలన, నియమింపఁబడి పాండవుల దహించుటకై యద్భుతభంగి లక్కయిల్లు నిర్మించి విధాతృవశంబునఁ దనపతితభగినియగు తుంబరతోడను దత్పుత్త్రి దుర్నాత్మ చతుష్టయముతోడను, దానే యాలక్కయింట దహింపఁబడిన పురోచనుఁడను శిల్పికిఁ బిత్రృవ్యపుత్రుఁడ. దశరూపుఁడనువాఁడ. లాక్షాగృహదహనము మొదలీపాండవులనే యాశ్రయించి యుంటి.

ద్రుప—ఆహా! అట్లనా? అందుకేకాఁబోలు వీరితల్లిపేరు చెప్పుటలో దొలుతఁ గుంతీదేవి యని, త్రిప్పిరి.

కృశానుఁడు—(ప్రవేశించి) ద్రుపదరాజన్యా! ఒక్కింతయయ్యెడకు విచ్చేయవలయునని మ్మాయన్న ధర్మసుతుఁడు ప్రార్థించుచున్నాఁడు.

ద్రుపద— (కృశానునితో, నిష్క్ర-)

బల—దశరూపా! నీచరిత్రము పరమానందాయకము. పోనీ! పాండవులేల యిన్నాళ్లు డాఁగియుండిరి?

దశ—అయ్యా! అదియొక పెద్దకథ. తనకుఁగల యౌవరాజ్యకారణమునఁ దనపై సుయోధనాదులీదుష్కృతికిఁ గడఁగిరని నమ్మి సుయోధనునకే యౌవరాజ్యమిచ్చు తాత్పర్యమున—

[ప్ర: కృశానుఁడు.]

(వ్యాసులకు నమస్కరించి) ఋషివతంసమా! అంతవఱకు విచ్చేయుదురా? (కృష్ణ బలరాములతో) బావగారూ! తాము నవేంచేయవలయు.

(కృష్ణ, బలరామ, వ్యాస, చిత్రభానులు నిష్క్రమింతురు.)

(ముందఱి యవనికపడును.)

[ప్ర: గుండప్ప (పక్కకు).]

(అనుబంధము 33.)

గుండప్ప—అయ్యలారా! నాగతియేమి. మారాజెందుకు నన్ను పట్టుకరమ్మన్నాడు. నే నేమి చేసినాను. ఎంతసేపునిలవాలె నన్నేమిచేస్తారు మాయింట్లో దిగినోళ్ళకు, నే నేమిచేయలేదే. వాళ్లు నామీద రాజుతో యేమేమో కొండ్యాలుచప్పినట్టుంది. నన్నేమి సేస్తారో. బాపనోళ్లకు చోటియ్యరాదనేది నిజమే. అయ్యో! అయ్యో! (అని దుఃఖించుచు నిష్క్ర-).

(వెనుక యవనికనెత్తగా స్వయంవర గృహము. గుండప్పయునుండును).

1వ రాజు—ఔరా! ఏమి సుదినము నేఁడు!

2వ రాజు—ఇట్టి మహిమోపేతులగు పాండవులు లక్కయింటఁ గాలుటయన్న నమ్మ వచ్చునా?

1వ రాజు—అగ్నిసుఁడు కాకున్న బ్రాహ్మణమాత్రునకు మత్స్యయంత్రము దెగవేయనను వగునా?

[library stamp]

1వ బ్రాహ్మ—అయ్యా! ఇంకూరకుండుము బ్రాహ్మణ ప్రభావము నీవేమెఱుఁగుదువు? అర్జునుఁడు సహితము బ్రాహ్మణరూపముపూని యున్నందునఁ దత్తేజమునిండి యీకార్యమొనర్చెఁగాని యూరకరాజై వచ్చియుండవలసియుండె ఎట్లగుచుండెనో?-

(అనుబంధము 34.)

1వ రాజు—లేదయ్యా! మేమూరకుందుము. మీప్రభావమే ప్రభావము. లెండింకేల? మీభోజనమునఁ బ్రభావముచూపుటకు వేళయాయె.

1వ బ్రాహ్మ—మాభోజన ప్రభావముండనీ. అయ్యా! నీవు శూరాగ్రేసరుఁడవగు క్షత్రియుఁడవు. ఆవిల్లింత యెక్కుపెట్టుము.

2వ రాజు—అయ్యా! మాక్షత్రియతయేమి ప్రభావము? మీయదిగదా బ్రాహ్మణప్రభావము? మీవేషము వేసికొనినందునకే యర్జునునకంత సామర్థ్యము కలిగెనంటిరి నిక్కమే. ఏదీ! మీరింత యెత్తి చూడుఁడు.

1వ బ్రాహ్మ—ఎత్తిచూడ నేల? దానినింత యెక్కువెట్టి యిక్కడికిఁదెచ్చియిందు. ఇక్కడ నిల్లేపండుకొని బాణము వైచెద.

1వ బ్రాహ్మ—ఇదియేరా చిదంబరరహస్యము! ఒక్కరొక్కరే పోయి యింతసేపయ్యు రాకున్నారు.

[ప్ర: ద్రుపదుఁడు, పాండవులు, కృష్ణబలరాములు, వ్యాసులు]

కృష్ణ—సదస్యులారా! ఇందొకనూతన విధానమేర్పడినది. తల్లిమాట నెన్నఁడుగాని యీపాండవులు మీఱినవారుకారు. ఏవృత్తాంతమును దెలియకమునుపు వీరికెట్టిఫలము గలిగినను—

వ్యాస—మొదట కృష్ణనడుగుఁడు.

ద్రుప—అవును. కృష్ణా! నీవు మనసు గోప్యము చేయక వచింపుము. ఈ యేవురును బాండవులు. వీరిలో నెవ్వరు నీకిష్టులు.

కృష్ణ—(సిగ్గుతో) ఆయేవురు నాకిష్టులే.

వ్యాస—చూచితివా! రాజేంద్రా! విధి విధానమేల తప్పును?

కృష్ణ—ఋషిచంద్రమా! సత్యము. ఈకుంతీదేవి వీరికెట్టిఫలము లభించినను నేవురు నుపయోగింపుఁడనియెనఁట. అర్జునునకుఁ గలిగినఫలమీకన్య. ఈఫలము నేవురెట్లుపయోగింపవలయు ననుమథన యీావఱకుఁగలిగె. ఈవ్యాసర్షు లీధర్మమువీల్చిరి ఈయింతి పూర్వజన్మమునఁ "బతిందేహి" యని యేనుమాఱులు వరముగోరినందున నీకరణి

తటస్థించినది. అందులకు నిదర్శనముగా నేపురుందన కిష్టులేయని యియ్యెడ నామె నుడివె. కావున నేపురుపాండవులకుఁ బత్నిగా నీవలయునని వ్యాసులవారు తీర్చి యున్నారు. ప్రతిసంవత్సరమును నొక్కొకఁడీయమకుఁబతిగానుండువాఁడు. ఆకాలమున గర్భముధరించెనా, ప్రసవమువఱకు నతఁడే యీమెకుఁబతి. అట్టికాలమున నితరులీ మెనుమాత్రభావమునఁ జూడవలయు. ఈవర్తన యపూర్వమనితోఁచినను, విధివిధాన మును బెద్దలనియమనమును నున్నందున నిట్లే జరుగఁదగియున్నది. ఈమేపుర కీస్వయంవర రంగమున నేకకాలమునఁ గన్యాదానమహోత్సవము నెఱవేర్చినను, బిదప నీయూరున మొదట యుధిష్ఠిరరాజునకే వివాహకార్య మొనర్పఁదగియున్నది. తరువాత గడువులు తీఱినట్లంతయుఁ గ్రమముగా భీమునియు, నర్జునునియుఁ గవలయు, వివాహములు, జరుగఁగలవు.

ద్రుప—సేవకా! ఈకుమ్మరగుండప్పను గొనిపోయి—

గుండప్ప—అయ్యో! అయ్యో! నేనేంచేస్తినయ్యా! బాపనయ్యలారా! ఏమిపుండు పెట్టితిరప్పా?

ద్రుప—గుండప్పా! భయపడకుము. నీవుపుణ్యాధికుఁడవు. మావియ్యమువారికి నీయిల్లు విడిదిచేసితివి. సేవకా! కొనిపోయి మాభాండాగారమున నితఁడెంత ద్రవ్య మపేక్షించునో, యంతయిప్పింపుము. అంతయేకాక యాతని యిల్లొక దివ్యభవనముగాఁజేసి యదియే మావియ్యమువారికి విడిదియిల్లుగా నొనర్చి, చేర్చినపదార్థములన్నియు, నీతనికే యొసంగుఁడు.

(ముందటి యవనికపడును).

[ప్ర: గుండమ్మ (దుఃఖముతో).]

(అనుబంధము 35.)

గుండమ్మ—అయ్యో! ఎంతమంచోళ్లున్నట్టుంద్రి బాపన్నాబట్టలు. ఏమిచేసిరమ్మా. నా మొగుణ్ణి పట్టించిడారంట. ఏమిశేశిండారినిన్ను. ఎట్లాటి బాపనకుంకలే.

[ప్ర శీఘ్రగముగ గుండప్ప.]

గుండప్ప—ఇదిగోవస్తి. నూసుకో, మనయిల్లంతా కొత్తగా నిర్మాలం చేస్తారట మేర్చు తూగుమంచాలు నిండిపోతాయి. దిమాకు ఇట్లాటి బాపనోళ్ళేరాని (అని సంతోష ముతో నెగురులాడును).

(అనుబంధము 36)

(వెనుకటి యవనిక నెత్తుదురు).

(గుండప్ప, గుండమ్మ, పెండ్లియుడుపులతో నుందురు. సేవకులు కుమ్మరివారలను నూరకుండుమని చెప్పి సద్దుమణంగింతురు.)

ద్రుప—కుమారీ! కృష్ణా. చిత్రచరిత్రము, నీవు వరప్రభావమున జన్మించినదానవు. ఎంతేయుం గీర్తి దెచ్చుదానవు. ఇదే యీసదస్యుల యెదుట నగ్రజాదిగా నీపాండవుల వరింపుము.

కృష్ణ—(ఒకరొక్కరి మెడఁ బూలహారము వేయును. వారునుమాలలు ద్రౌపది మెడలో వేయుదురు, అందఱు కరతాళధ్వనులు చేయుదురు. మంగళముపాడుదురు).

మంగళం.

—: పాంచాలీ స్వయంవర నాటకము సంపూర్ణము :—

—:0:—

ఉత్తరరంగము (Epilogue.)

[ఒక్కానొక నటుఁడు ప్రవేశించి]

ద్విపద:—సురుచిరవిజ్ఞానశుభరీతి వెలయు
నసుధారియున్న మహాజనులార
యలర పాంచాలీస్వయంవర నామ
విలసితంబీకథవింటిరిగాదె
తనరు నీచరితకథానాయకుండు
అనిలజుండేయానోయర్జునుండగునో
వలలుఁ జరాయువ్రో పాంచాలవిభుఁడో
మఱియటుగాక కుమ్మరిగుండఁడగునో
స్థిరరీతి మదిలోనఁ జింతించిమీరె
పరగంగనిర్ధారపరుషంగవలయు
నదియుండుఁగాక యే పారంగదీన
నెదివియుండెడుఁగాదె యొకరహస్యంబు
భూసుర వేషముల్బూనిపారఁదాల్చి
భాసిల్లియున్న యా పాండవులెల్లఁ
బాంచాలపురిలోనభావంబులందుఁ
గొంచక నిల్వ రే కుమ్మరియింట
దేవాలయములై నడిగుటకు లేవె
తావ్వైనరింప సత్రంబులు లేవె
దీనియర్థంబింత తెలియఁగావలదె
మీ నెమ్మనంబుల మిగుల యోచించి

యిప్పటిమనవారలెన్ని యోగతుల
నొప్పనిభేదంబులుం చిరిగాక
బావలకునుమఱిబ్రాహ్మణేతరుల
కాపూర్వకాలంబునందుండ లేదు 24
ఈమార్గమునభేదమెంచియే వేళ
మే మె యెక్కువయంచు మే మెక్కువం చుఁ
దొల్లిటిమనవారుదొడరి రే యెంచు
విల్లసిల్లెడుమైత్రి వెలసిరిగాక 28
ముఖ్యమీదుర్భేదబుద్ధియుండంగ
సౌఖ్యంబుగల్గు నేజనులకు నెందు
నైకమత్యముమానియఖిలరీతులను
బోకారినశియించిపోవు టేనిజము 32
వింతయామనభంగి వివరించిచూడ
నెంతదుఃఖమునించు నెల్లవారలకు
దేశాభిమానంబుదిగ జారిపోయె
లేశమైననుగూర్మి లేకుండనాయెఁ 36
గులములో నేమియెక్కువ పుట్టినంతఁ
గులముగల్గు నెజ్ఞానగుణమునఁగాక
వివిధవృత్తుల చేత వెలసె నేకాక
భువనిలోఁ బొలికులంబదియేది చెపుడ 40
నాలుగుజాతులు నాల్గు వేలయ్యె
నీలాగయిననింక నెక్కడికవధి
కలుషంబునించిదుఃఖమువెంచుఁగాని
కులదోషములనెంచ గోరకుఁడయ్య 44
ఒగిభోజనముసేయనొప్పరోవలదు
వగ పేలపోనిందు వైరమేమిటికి

తనయలఁగొననివ్వఁదగఁబరోపలదు
చననిందమేలాయెశత్రుత్వమేల
హితమెంచువాఁడసుండీఘనులార
స్తుతమతులార యోసోదరులార
అపకీర్తిమించు నెయ్యముపోనడంచు
కృపమానిపించుమిక్కిలికార్మ్యఁజెంచు
ఖ్యాతినడంచుదుఃఖము లెల్లనించు
జాతికేవైరంబుచన దెందు సుండి
చెలులార సతులార చెల్లియలార
యలజరాయువుకథ నాలకించితిరె
బాలావివాహంబుపట్టునాధీరు
లాలిగోపన్యాసలక్షణంబింత
పరికించితిరెమీరువనజాక్షులార
వెరవారనదిధర్మవిధియగుఁగాదె
తనబిడ్డప్రౌఢయౌతఁజివచ్చెననుచు
మనమునభీతిల్లమార్గంబుగనక
యెట్టివానికినైననీతనిభార్య
కట్టుమంచడరినికరచ్చి యొనర్చె
ఈజరాయువుశాస్త్రవృత్తంబులెల్ల
నోజమైనెఱిఁగినయోగ్యుఁడై యుంట
నీడుమీఱకయున్న యెలనాగపెండ్లి
పాడిగాదనిశాస్త్రపద్ధతిఁబూనె
సరియీడువడయనిసతులకు నెందుఁ
బరిణయంబదియేమిపరిణయంబకట
ఆచారమాచారమనియంగలార్తు
రీచిత్రవిధిమదినెంచియున్నారె

అంధపరంపరయనురీతినిట్టి
సంధానమేలాగుచవినించెమనకు
యువతీవివాహమేయుర్విమున్నెందు
సవిధసమంచితాచారంబుసుంకీ
ఈదురాచారమదేటికివెలసె
మేదినిపైననిమీరందు రేని
నాకుఁదోఁచినకారణముచెప్పవాఁడ
ప్రాకటకరుణపెంపారవినుండు
ఏకాలముననెయేమోవివాహంబు
కాకున్నయువతులఁగాంక్షించిబలిమి
నందిరాఁదీసెదునధికారులుండి
నంమననేమొయ్యాయవరోధమడపు
వెరవుగానకతమవెలఁదులకెల్ల
నరసియొక్కటిసమర్త్తాడకమున్నె
నిరసింపనెట్టివానికినెనఁగట్టి
పరిణయంబొనరించుభంగివ్యాపించె
నలువారనిప్పుడన్నసుక్షేమరాజ్య
మలవడియుండనయ్యాచారమేల
మలగింపరాదునెమ్మదిచెందరాదు
కలవాణులారనిక్కమునెంచికనరె
అనయంబుమనకెల్లనలవడియుండి
తనరునాచారమెంతటిదుఃఖమొసఁగె
కొడుకుపుట్టఁగనిండుకుతుకంబునిండు
పడిబిడ్డయన్ననెవ్వగనివ్వటిల్లు
సుతయేమితక్కువసుతుఁడేమిహెచ్చు
సుతుసకలరనేలసుతకేడ్వనేల

తనయకల్గినయంతధరనెల్లవెదకి
యనయంబుమనముఱియాడఁగన్నియను 100
నెలయంగఁబదియేండ్లువెడలకమున్నె
కలిగిమెవ్వరికైనఁగట్టంగవలయు
నా కూఁతునకిఁదానసధికదుఃఖములు
చేకూరమదిఁబొక్కి చేడ్వడవలయు 104
నారయనాచారమటులుండఁగాదె
ఘోరదుఃఖముగల్గుఁగూఁతుడుగలుగ
నతివపెండ్లికిమున్నమూర్తవమైన
నతిపాపమనుమాటయదికల్లకల్ల 108
యీపాపమన్నదియింతికేకాని
యేపాపమగవానికేటికిలేదొ
మిపులయోచింపనోమీనాతులార
యువతీవివాహమేయొప్పుగనుండి 112
మానినులారమీమగలనీమార్గ
మూనంగఁగలిగింపుడుత్సాహగరిమ
అపుడుమానసశుద్ధియడరెడునుండి
అపుడుసంతోషంబులలరారునుండి 116
అపుడుకూఁతురుపుట్టనడలరునుండి
అపుడునిక్కపువివాహంబులౌనుండి
అపుడుపునర్వివాహముకాదునుండి
అపుడుమీసుతులుబలాఢ్యులునుండి 120
అపుడుజనాళిధీరాత్ములునుండి
అపుడుదేశమువృద్ధినలరెడునుండి

—:0:—

అనుబంధములు.

అనుబంధములు.

1 రాగం-హిందూస్తానికమాజు. ఆదితాళం.

అందరు—అకాలమరణమున-కేమిచేతుము
దైవమా దైవమా-దైవమా-హా-హా-హా హా ॥ ॥పల్లవి॥
తాపమమీతె-తలపుదీతె-పాపమునిండె
పంతమమండె-రూపముమాసె-పాపలెనె-పాపలారా ॥
పాండవులెంత-పాటునకోర్చియుండిరో హాహా
యోర్వగజాల-మండిరటన్న-మాటకిన్ననుండజాల ॥

రాగం-బిలహరి. ఆదితాళం.

కోకిల—ఘనమగుజూడ-మనమునకొనియాడ
వనరమయెంతో-తనరెడినయ్యారె ॥
మేనక—ఖాలరసాలము-లోలరంజిల్లెడు
తాలతమలహిం-తాలములెల్ల ॥
కృష్ణ—మల్లెలుజాజులు-మొల్లలుసంపెంగులు
చల్లనితావులు-విల్లసిల్లెడునాహా ॥
భార్గ—కోకిలల్గూయగ-గోరవంకలేపారగ
కేకులుతూగాడగా-కీరముల్మాటడగా ॥

3 రాగం-మోహనకల్యాణి. ఏకతాళం.

కృష్ణ—కన్నావెజననీ-యున్నావుగ
కన్నావె-మన్నించి-యున్నావె-మేనక ॥

అనుబంధములు.

ఎన్నంగసీనాతి-యన్నట్టులుండవలె
నన్న చెవులునోరు-కన్నులుమూయవలె ॥

4 రాగం-అఠాణ. ఆదితాళం.

శ్లోక—తగువరుఁ-జేలేఁడుగా
తనయుకు-నెందైనను॥ ॥పల్లవి॥
పొగులఁజెయుఁగా దెతలఁపఁగ
వగలునించియెల్లెడ, పాయ-రాక-సఖ ॥
అందుమిగిలియున్న-పొండవేయు-నెందు
గాకున్న-గుందఁజేయునెంచుతాపము
చందమయ్యె-డెందమందు-సుందరాంగియకట ॥ ॥౧॥

5 రాగం-జంఝూటి. ఏకతాళం.

ఏలుక—గద్దె-వినరెయీ-పురి-వారలు
సుద్ది-వినరుగా-బుద్ధి-గనరుగా ॥ ॥పల్లవి॥
బూములసుద్దుల పొందుగాఁజెప్పెదర
నామాటనిక్కంబుగా-మేల్-మేల్-నామాటనిక్కంబుగా
భామాలారా ॥ ॥౧॥
ఎల్లరునాసోదె-నింపుగగొందురు
కల్లన్నమాటొక్కటి-లెదుగా-కలన్న
మాటొక్కటి-కొల్లపురమ్మతోడు ॥ ॥౨॥

6 రాగం-సావేరి. ఆటతాళం.

ద్రుపద కోకిల } మమ్ముఁజూడవె-మానవతీమణి
నెమ్మదిఁగ-గరుణించి-వేగమె ॥ ॥పల్లవి॥
ద్రుప—తరళాక్షికన్నువచ్చిచూచి
సరంసబునిందునింపవె-భరింపగాదరమానోకో
పరితాపమమ్మరో-గానవె ॥

అనుబంధములు.

శ్లోకి—అమ్మరోనినుజూచి మెగతి
నెమ్మదిక్ భరింపయింపుడుక్-సొమ్మసిల్లితి
దల్లడిల్లితి-సమ్మదమ్మున-గావవె ॥

7 రాగం-మోహన. ఆటతాళం.

ద్రౌప—నేనెట్లుజీవింతు_నేతల్లిరోనాదు-ప్రాణకాంతునిజూడక ॥
శ్లోకి—కాననివాడెట్టి-ప్రాణకాంతుడెనీకు-మానినీమణిచూడవె ॥
ద్రౌప—నానోపాయములను-బూనినాకివ్వవే-మానకనాప్రాణ-దానమే ॥
దృప—నీకేటియజ్ఞానమే
ద్రౌప—దూరుటయభి-మానమే
శ్లోకి—ఈకరణిమిక్కిలి-న్యూనమే
ద్రౌప—ఘనవేణియాహిమభానుసుందరు నేను-బొందుదునే
దృప—స్వప్నమునఁజూచిన-ధ్యానమానుషుఁడెట్టిసుందరుఁడె
ద్రౌప—ఆరమణుఁజూడక-ప్రాణధారణమేనుజేయుదునే
శ్లోకి—ఈభంగిఁజేసిన-మానినిరో నే-నేమిచేయుదునే
ద్రౌప—నావిధియిటుండఁగ-నేనుసేయుటయేమిగలదిక
ప్రాణములనా-శింపకుండెద ॥
దృప—ధీ-నెలతయాహీనమతిబహుమానరహితముమానుమింక
ద్రౌప—సుందరాంగునినా-నందముందగనింక-నెందైనగాంచెదనే ॥
శ్లోకి—సుందరికలలో జె-న్నెందుపదార్థము-లెందైననిజమా నే ॥
ద్రౌప—నందనబహుళని-ర్బంధముబాపక-ముందెమాటుటయానందమే ॥
దృప—నీకెట్టిని-ర్బంధమే
ద్రౌప—ఈరీతిచెప్పుట-యంధమే
శ్లోకి—ఈభ్రాంతియిదియె-చందమే
ద్రౌప—ప్రియవరునిఁబొందని-మందభాగ్యుఁచందమింకేమొ

అనుబంధములు.

దృప—నేవేడికొనియెద-మందబుద్ధినీబొంద కేతనయా

ద్రౌప—హామదనసుమశర-బృందములనింకెందుతాళుదునే

కోకి—ఈవర్ధచింతా-కందమునకేమందువెదుకుదునే

ద్రౌప—ప్రియవనితరోహా-యిందునను బాధించుదుఃఖము డెందమంతయు
గలగజేసెడు

దృప—సుందరీనీతండ్రియిందుకు-ముందుయోచనచేయగలడు.

8 రాగం-బేగడ. రూపకతాళం.

కోకి—తడయనేటికి-బరిణయమునకు-గడగుము
వెగ-బ్రాణ-నాయక-సుతకును ॥ ॥పల్లవి॥

దృప—తరళలోచన-నిజముపలికితి-వరయగ
నెందు-జూచి-కానమెవరునిక ॥ ॥పల్లవి॥

కోకి—క్షితిపాలా-వెతకంగా-ధృతరాష్ట్ర-సుతుడుండున్
మతిదలపగ-సుతకింకొక-పతియెవ్వఁడు ॥ ॥౧॥

దృప—కలవాణీ-బహురీతిన్-బలుకంగ-జెలువౌనె
వలదుమానము-తులువన్‌గడు-పలువన్‌విడు ॥ ॥౧॥

కోకి—చెన్నుగాజూడుమా-యున్నతిన్-రాజ్యసంపన్ను
డికెవ్వఁడు-వరుడెకనరాడాయెను ॥ ॥౨॥

దృప—ఇంతైనన్-గనుగనవె-యింతీయం-తటితులువన్
జింతింపన్-మనకగునె-వింతయ్యెన్-గాంతామానుము ॥

9 రాగం-బిలహరి. రూపకతాళం.

కోకి—సారసాక్షి-యూరడిల్లవె-యోకీరవాణీ
నాకీమణిరో-కోరిచూడవు ॥ ॥పల్లవి॥

అనుబంధములు.

తనయయింతటి-తాపమేటికి
మనసులోనదలంపవే-వినుమువూనము
యోచన-తనరుగావివాహము ॥

10 రాగం-కాంభోజి. రూపకతాళం.

జర—చాలసంతసమాయెనాకును-మేలునిండెగా-మదిదలపగ॥
మేలివిద్యల-లీలనిట్టిడుభూలోకములెడని
వాలాయములాలింతురు॥ ॥అనుపల్లవి॥
ఘనరీతిగ-మనశాస్త్రము-లనునేర్చుచు
వినిపించుచు-జనుపొండితినార్జించిన
ఘనుడంచుచు-గణియించుచు
మనసారగగొనియాడరె ॥

11 రాగం-కేదారగౌళ. ఆదితాళం.

హేమ—ప్రాణనాయకా-కానందగునీవెలదిని
ఈనళినాక్షి-యీడుమీఱనున్నది ॥ ॥పల్లవి॥
ప్రీతితోడమనము-పెంచుచుండగా
నాతియౌవనంబు-బాగుమీఱగా
నీతనూజాబిడ్డ-తల్లియన్నయా
రీతిగారహించు-వెలయుచున్నదె॥

12 రాగం-మోహన. ఆదితాళం.

హేమ—యోచనమేటికి-యూరకప్రాణకాంత
తోచదువేరెయొక-త్రోవయునిందులకు॥ ॥పల్లవి॥
ఊరకయసురిని-యొద్దకునేఁబోయెద
సారెసుమంగలి-సలలితమరణము
గలిగెడు-ముదమలర ॥

అనుబంధములు.

13 రాగం-ధన్యాసి. రూపకతాళం.

జరా—కలవాణి-యిదివలదె-పలుకంగదగునె-పరితాపమగునె॥
కలకిరో-నను బ్రోవ-జెలువార-బనుపవె॥ ॥అనుపల్లవి॥
సుందరాంగి-డెందమునఁ-గుందుమాని-యుండురింక
నందరు-మీ-రెందుకింక-సందేహము-మంధయాన॥

14 రాగం-వసంత. రూపకతాళం.

జరా—మానినీమణినీమతంబుమానవుకాదే
నేనుచనుచే మేలుసుమ్మీ కానగలేదె॥
పడతిబిడ్డలనీవెమేలుగబాలించెదవు
కొడకెయెదిగెనింకనెక్కడకొదువయుగలదె॥ ॥౧॥

15 రాగం-తోడి. రూపకతాళం.

దీపక—ఇంతతీఱని-చింతయేటికి-
వంతఁజెందఁగ నేలా-స్వాంతఁబునజింతింపరె॥
పూనిచూడ-దానవుడెంత-నేనెపోయెద-నేటికిఁ
దీనికైయను-మానమేటికి-మానుడింకను-మదిలోననుబరితాపము॥

16 రాగం-నాథనాయక్రియ. రూపకతాళం.

కుశల—తలపగ-మఱియొకచందము-కలెదెకనవలదె
తిలకింపుడుమోచింపక-విల్లసిల్లగననుబంపుడు॥ ॥పల్లవి॥
పితరులుమరి-సుఖముండిన-సుతకెకరవగునె
వెతజెందగనేటికి నే-నతిముదమునస్మృతిజెందెద॥

17 రాగం-ముఖారి. త్రిపుటతాళం.

అందరు—పాపిదైత్యుఁడేమితెచ్చె-బాపమనువారెలేరె॥ ॥పల్లవి॥

అనుబంధములు.

జరా—దానవుని బాధతీర్చి-ధర్మరీతినీపురంబు

పూనిపోషించువారెలేరె-భూమినింతయన్యాయమే॥

హేమ—ఎంతపాపకృత్యమయ్యె-యెవ్వరిని వేడుదము

వంతచెందిస్వాంతంబున-జింతచేసిఫలమేమి॥

కుశ—రక్కసునియొద్దకేగి-యక్కజంపుభక్తిమీఱ

మిక్కుటంబుగాను వేడి-మ్రొక్కుకొన్నమేలౌనెకొ॥

దీప—దనుజుడెందునైనగాని-కనికరంబుచూపువాడె

మనసురాయిచెసియెట్లో-మనముపోవవలెగాదే॥

18 రాగం-బేహాగ్. ఏకతాళం.

అందరు—సంతసింపజేసెనెడుగాదేసుదినము-కాదెసుదినము-

నెడుగాదెసుదినము॥

జరా—ఘనమగనెడె-మనసునదీఱె-ననుమానమెల్ల-

నెడుగాదెసుదినము॥

హేమ—వెరవునదీఱె-గురుతరమైన పరితాపమెల్లనెడు॥కాదెసుదినము॥

దీప—మెండుగసమ్మోదము-నిండగనలరె-బెండిలిమరణము ॥కాదె॥

కుశ—కొడుకొనియందఱు-మడసిన-శోకముబడువారెలెరునెడు ॥కాదె॥

19 రాగం-కల్యాణి. రూపకతాళం.

దీపక—ఎంతసంతసంబయ్యె-నెటుచెప్పుదు॥నాకెంతసంత॥

నింతైనను-దలిదండ్రులు-ఎఱుఁగరైరెనాశక్తి॥

బకదానవునెదరించెద-పాదాహతిమడియించెద

నికసీపురివారికెల్ల-నింపునించువాఁడనేను॥

20 రాగం-ఇంగ్లీషునోట్. ఏకతాళం.

శ్రీక—నిలుమునిలుమా-బకదానవుఁడా

వెలయంజూడము-యెవఁడోనె॥

అనుబంధములు.

కన్నుగెనుమిదెనిను-యమునిపురంబుననిల్వంగా
గలరా-దనుజా-లేరా-రారా-ననుదొడరంగనులేలేరా ‖ ‖౧‖
పురమునగలజను-లరుదుగసంతసమొందంగా-పొట్టన్
బగులన్-చీల్తున్-లేరా-జరజరనీడ్చెదనేఁడరా ‖ ‖౨‖

21 రాగం-కమాజు. ఆదితాళం.

అఁదరు—అరికులదమనా-మంగళం-బరికులదమనా ‖మంగ‖
కరుణించి-మమ్మెల్ల-నరుదగురీ-తినినరసి
పాలించితి-గురుభుజసారా ‖మంగళం ‖
ఘన-తరాద్భుతసుక్రమా-దిన-
కరాంచితవిక్రమా-(నెమ్మది) గనికరమే
లలిమనిపితిసన్మనోవిచార ‖మంగళం‖

22 రాగం మాండు. ఆటతాళం.

స్త్రీలందరు—రావెచెలీ-కృష్ణఁజూడ-బోదము
ఏ-లావివాదము-కదలవేలా-యేలావివాదము ‖ ‖పల్లవి‖
మనోజరూపుఁడే-మహానుభావుఁడె
దినేశతేజుఁడే-దేవదేవుడే
వినీలకాయుఁడే-వేదాంతవెద్యుఁడే
ఘనాబ్జనేత్రుఁడే-కంజనాభుఁడే ‖
- వల పెల్లనాతని-కమ్మితిమి
చెలియా-వల్లభుండనినమ్మితిమి
కలికీ-యెల్లసమయములందున్ ‖
విలాసయుక్తునిన్-బలారిసక్తునిన్
ఖలారిమర్దనున్-బలాజనార్దనున్ ‖

ESTD 9.01

అనుబంధములు.

చూతుమె నె-డీప్సితంబు-దీరగా
చూపులకింపరగా ॥ పదవె చెలీ
చూపులకింపరగా ॥ రావె చెలీ ॥.

23 (నాట్యముపాట) రాగం-కాపి. అటతాళం.

అందరు—బలిప్రాణ-కాంతమనసున-నంతకనలున-
నింతగనాడితివే-బలిప్రాణ ॥ ॥పల్లవి॥
చింతచె-నన్నునిద్రయునే-నింతయును
జెన్నారఁగాగానవె ॥ బలిప్రాణ ॥ ॥అనుపల్లవి॥
వింతవంత-మేకొని-యాకొని-వెతువ
దాకనేనీకయి-వేకరితివే ॥ బలిప్రాణ
వేచివేచి-కందొవలవి-చెందొవలయి-డెంద
మునను-సందెఱుఁగక-కుందికందితివే ॥ బలిప్రాణ ॥
మాననాయకా-మానదాయకా-ప్రాణనాయకా
దీననైతినే-పూనిభీతినే-మాననైతినే ॥ బలి॥
చెన్నలరారగ-నన్నిటుచేరగా
చిన్నెలతీపుల-తిన్ననిచూపుల
యున్నతిసొంపగ-సన్నుతినింపగ
మొన్నటినుండియు-నెన్నకవెండియు
గన్నులజూడక-మన్ననలాడక-యున్నవుగా ॥ బలి ॥

24 రాగం-కనదకుతూహల. ఆదితాళం.

అంగా—ననుజేరినవాఁ-డెవ్వాఁడురా
నాశక్తియిం-తరయుఁడుగా ॥ ॥పల్లవి॥
తనప్రాణములనాశింపక-చెనకఁగనెంచినవాఁడానురా ॥ ॥అను॥

అనుబంధములు.

ఉ పే—నిలునిలు రారా-కయ్యమునకు
సీగర్వము నే-నణంచేదరా ॥ ॥పల్లవి॥
వెలసితినిందెకదనకుతూ-హలమున్న నాతో బోరడరార॥ ॥అను॥

అం గా—దొంగ బావడవెంతటిబల్ - వెంగలివిరా
మెఱుగవన-న్నంగారపర్ణుడను పేరునింత
యూరయుగలెవె-యూరగర్వము ॥ ॥౧॥

ఉ పే—సంగరంబున-జెండాడినీ-శక్తినంతయు
నణగింతునె-నంగారపర్ణ-నకువారిపర్ణ
డయ్యెదనింక-జక్కగానిల్వరా ॥ ॥౧॥

25 రాగం మాలకోస. ఆదితాళం.[1]

గుండప్ప—సొగకన్నాలదానా-యిన్నాల్లుసూసిందెకాదె ॥ ॥పల్లవి॥
నీయన్నాలవ్వూరకుండలేవె ॥సొగ॥

2 భార్యలు—బలుతమాసగాడా-దిమాకుసేస్తావుగాదా ॥ ॥పల్లవి॥
మాకుమాకుజగడమెలేదె ॥బలు॥

గుండప్ప—మీకాల్లకుమొక్కేలేరె

భార్యలు—మేముసల్లగాబతికుండారాదే

గుండప్ప—మంచిపిల్లాలుసిక్కితిరినాకు

భార్యలు—మంచికుల్లాయియేస్తివిమాకు

గుండప్ప—నే-నొల్లాను-పూరొక్కండి-తాల్లానె-మీతో ॥సొగ॥

భార్యలు—మా-కొల్లాము-పానాలుపోతాయిగాదె ॥బలుతమ॥

భార్యలు—బలునిండాభయముపడుకొని-

గుండప్ప—ఔరగుండెలుపగిలించుకోని-

అనుబంధములు.

భార్యలు—మంచికుండాలు సేస్తుండామె-

గుండప్ప—తుంటముండాలుకూస్తుంటారె ॥

భార్యలు—బా-గుండామే-నీవేల-యిట్లాంటావు-

గుండప్ప—మీా-రుండారె-యింకేల-నా-జోలి-హా-హా ॥సాగ॥

భార్యలు—బలుతమా॥

26 రాగం—మాండు. ఏకతాళం.

భార్యలు—సూసేకిబాగుండాలె-సూడేవయ్యా-
మాకుమోసెన్ని సొమ్ములింకయిప్పించే ॥ ॥పల్లవి॥

కొమారుడు—బూటాల అంగీలు-పేటాలు సల్లడాలు
మోటారుబండి-నాకిప్పించె ॥

గుండప్ప—కూకోర్రిసాలుసాలు-కోరెక్లుకోరితిరి-
మాకేడసిక్కుతాయి-యివియల్ల ॥ ॥పల్లవి॥

భార్యలు—ప్రొయ్యమేము-సూడబోవలె-

కొమారుడు—నాన్ననాకు-నేడెయీవ్వలె-

గుండప్ప—యన్నిమీకు-యేడతేవలె ॥కూకోర్రి॥

1వ భార్య—బంగారుకడియాలు

2వ భార్య—రంగారుజాజుబందుల్-

కొమారుడు—వుంగరము నాకు కావాలె-

గుండప్ప—సంగటికిసిక్కనరిక-సడుగులునిల్పినంక-
యింగేమియెన్నైనయిస్తానె ॥కూకోర్రె॥

భార్యలు—సొయమ్మరం-నేడే-సాగిండాదిగా-
ప్రొయ్యమేము-సూణ్ణెకేపోతాం ॥

అనుబంధములు.

మంచి-రేసాలుయేస్కొని-సొగసూగ
కులుక్కుంట-కుశాల్తోపోతాం-సూణ్ణీకి ॥

గుండప్ప—మీరుకుల్కి తెళ్లలేకరు-కొంపంతపడాతాది
పల్కేకినేమొస్నెవ్వూరోరి ॥

కుమారుడు—ఓ-నాయనా-యట్లా సంబరం-యెన్నదూరావాలె
నేనుపోతా పెండ్లింట్లోకి-
నేడుమాకంతాను-జేసుగను-సంతోసముకలుగ ॥

గుండప్ప—వూరకుండు-కురోడా-బీదలముయెరోడవునీవుగ ॥

భార్యలు—మీసముల్యా-రోసముల్యా

గుండ—కాసుకుల్యా-బువ్వకుల్యా-నాక్యాడసిక్కుతాయి-యివియుల్లు॥కూకో॥

27 రాగం-శంకరాభరణం. ఆదితాళం.

ఉపే—యోచింపరాదెమారుతీ-ఇదితోచదెమదిలో ॥ ॥పల్లవి॥

ఇన్నాళ్లునగ్రజు-మన్ననగాంచిన
యున్నతిమానెదె-ఖిన్నకయన్నా ॥ ॥౧॥

అవసీశునానతి-జవదాటువారమే
చివరకునీగతి-జేయగదగునే ॥ ॥౨॥

28 రాగం-హిందుస్తాని కమాజు. ఆటతాళం.

ద్రుప—నే-వినజాలనింక-నాభావముననెంతో-సంతాపమూ ॥
నేయువారలెల్లమహా-పాయరీతి జెందియయో-
పోయియున్నవారె-సచివపోమెనాకీర్తి ॥

29 రాగం-యదికులకాంబోజి. ఆదితాళం.

ఉపే—పరిపాలింపుమోజననీ-యిలాగనగమది
జాలానరుదా-లాలింపుసందేహమేలాకలిగె ॥ ॥పల్లవి॥

అనుబంధములు.

ఏదారినెంచైన-భేదముకలుగునె
సైదోడులకుమాకు-నీదయయుండఁగ ॥

30 రాగం-పూర్వికల్యాణి. ఏకతాళం.

ద్రుప—ఘనకార్యము-కడిగిచేసెను
కనుగొనువారి-మనసురంజిల్ల ॥ ॥పల్లవి॥
చరయంత్రమున-దిరుగుమీనము
నరరెయొకటే-శరమునవేసి ॥ ॥౧॥
అగణితమహా-శుగవిద్యనెంతో
పొగడంబడెనీ-జగతీసురుండు ॥ ॥౨॥

31 రాగం-కాంబోజి. అదితాళం.

ఉపే—కోరజాలుదనే-రాజచంద్రా
తీరునెనాకీ-నారినిగొనఁగ ॥ ॥పల్లవి॥
అన్నలు పెండిలి-యాడకమున్నే
కన్నియగోరఁగ-జన్నెధరేశా॥ ॥౧॥

32 రాగం-దేవగాంధారి. ఆదితాళం.

ద్రుప—కొనుమింకనీ-రమణి। ననుమానము-వదలి ॥ ॥పల్లవి॥
వెన్నలేనిరీ-తినినీయన్నలె। ఘనదయతోడ-ననుమతించిరి ॥అ॥
ఉపే—ఎన్నఁజాలనే-తరుణి-నన్నలుండనీ-కరణీ ॥ ॥పల్లవి॥
మన్ననంబుతో-నన్నలెంతనిన-పన్నుగాదు
నాకు-నన్నుమన్నింపుము ॥ ॥అనుపల్లవి॥
ద్రుప—ఘనసేంద్రయిది-పొందుగాదుచూడ
భాసురాంగిపాణి-పట్టకుండుట
నీసతీమణి-నిటువిడనాడ
వాసిగల్గదెందు-వలదనరాదు ॥ ॥౧॥

1.9.01

అనుబంధములు.

ఉపే—ధారుణీశమది-దలపోయమింత
వారుదయమీఱ-బలికిరిగాని
కోరిచూడబంధు-కోటిలోననున్న
వారునన్ను మెచ్చు-వారెకూడదిది ॥౧॥

33 రాగం-నారోజు. రూపకతాళం.

గుండప్ప—పాపమేమిచేసినాను-పట్టి తెచ్చిండారునన్ను
మాపట్యాలమీరెయిందె-చూపికూకోపెట్టిండారు ॥
బాపనోళ్లునిన్నయింటి-వద్దవేడిరింతచోటు
చూపినందుకెంతశేసి-సుద్దిచెప్పిండారోసామీ ॥

34 రాగం-నారోజు. ఏకతాళం.

1వ బ్రాహ్మణ—మా_బాపలతోసరిరారూ
ధర-ణీపతులుమరియెవ్వారు ॥ ॥పల్లవి॥
ఎంతటిప్రభావ-మెంతటితేజ
మంతటిరాజులున్నారె-యెంతంతవెదకిననీభూమి ॥
ఇక్కడవేదవిద్య-యిక్కడధనుర్విద్య
దిక్కులనించితిమేలా-మరిపెకుమాటలనాడంగా ॥

35 రాగం-హిందూస్తాని-జంఝూటి. ఏకతాళం.

గుండమ్మ 1వ భార్య — నాకొంపకూలించిరే-ఈబాపినోళ్లు ॥
సామితోవళ్లి-యేమేమోశెప్పి-
నామొగొనిపట్టించిరే-యీబాపినోళ్లనయ్యల్ ॥
బాపనబట్టలు-నాపెద్దలనుకొంటి
పాపాత్ములైపోయిరే ॥ ఈబాపన్నబట్టాలు ॥ ॥నాకొంప॥

అనుబంధములు.

36 రాగం-నౌరోజు. ఏకతాళం.

గుండప్ప—నాకెంత సంతసము-నీకెంత సంతసము

కూకోండిబోం చెతా మేవయ్యా ॥

గుండమ్మ—అట్లనా॥ కూకుండిబోం చెత మేవయ్యా ॥నాకెంత॥ ॥పల్లవి॥

గుండప్ప—మేడాలు బంగారు-గోడలుకట్టేము-

గుండమ్మ—నూడెవయాం మనకీడెవ్వరు

గుండప్ప—మనకీడెవ్వరె॥ లేరు లేరెవ్వరు॥ లేరెవ్వరు-లేరెవ్వరే ॥నాకెంత॥

గుండప్ప—బాపినోళ్ళె- (గుండమ్మ)- ఇదిచూపినోళ్లు

గుండప్ప—బళి-నా పేరుగా-వాడి-చూ పేరుగా

గుండమ్మ—చింత బాపిరిగా- బొగ్యమేపారెగా

గుండప్ప—భాగ్యమేపారెఁగా ॥ మెపారెగా-మేపారెగా ॥భళినాకెంత॥

—: మ ం గ ళ ం :—

37 రాగం-నౌరోజు. ఆదితాళం.

శ్రీనాయకా-జ్ఞానాదికా-దీనవనా-మంగళం

నానావిధా-నూనావతా-రానందానా-మంగళం ॥

మంగళకోట్యంగజశు-భాంగేందిరా-

సంగాంచితా-రంగదపాంగాఘనకరుణా-

సంగతసజ్జనభవతరుణా-సా-రంగావన

జలజాయతనయన-శృంగారా-రామకృష్ణపూజితా ॥శ్రీనా॥

—:o:—

బళ్ళారి రమావిలాస ముద్రాక్షరశాలయందు ముద్రింపబడియె.